Vol. IX
No. 2.

19th July, 1976.
(Monday)
28 Ashadh 1898 S. E.,

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Oral answers to Questions :	.. 37
2.	Written answers to questions (starred)	.. 59
3.	Written answers to questions (un-starred)	.. 61
4.	Condolence Motion : Re : Demise of Shri Pulupula Venkata Sivaiah former M. L. A.,	.. 68
5.	Calling Attention to Matters of Urgent Public Importance : re :	
	1. Huge stocks of un-sold high yielding varieties of paddy with the Agriculturists in Nellore District.	.. 72
	2. Insufficient number of admissions of Junior Colleges in the State.	.. 73
6.	Announcement by the Speaker regarding panel of Chairman:	
7.	Papers laid on the table :	
	1. Annual Administration report of the A. P. Khadi and Village Industries Board for the year 1974-75.	.. 75
	2. G. O. Ms No ; 524 LE&TE dated : 27-5-76.	.. 75
8.	Paper placed on the table :	
	1. Report on the decisions of the Business Advisory Committee.	.. 75

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1976

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Principal Officers

Speaker:	Sri R. Dasaratharama Reddy
Deputy Speaker:	Sri Syed Rahmat Ali
Panel of Chairman:	1. Smt. T. E. S. Ananda Bai 2. Sri Gamago 3. Sri Y. Venkata Rao 4. Sri N. Venkata Ratnam 5. Sri M. Nagi Reddy 6. Dr. B. Kalavati
Secretary:	Sri G. Ramachandra Naidu
Deputy Secretaries:	1. Sri E. Sadasiva Reddy 2. Sri D. L. Narasimham
Assistant Secretaries:	1. Sri M. Ramanadha Sastry 2. Sri S. Purnananda Sastry 3. Sri K. Satyanarayana Rao 4. Sri R. N. Sarma 5. Sri K. Kutumba Rao 6. Sri Md. Ghouse Khan 7. Sri T.L. Balaram 8. Sri M. Viswanatham
Chief Reporter:	Sri Habeeb Abdur Rahman

CONTENTS—(Contd.)

PAGES

9. Government Bills :

1. The A. P. Slum Improvement (Acquisition of Land) Amendment Bill, 1976. (Introduced) .. 76

2. The A.P. Agricultural University (Second Amendment) Bill, 1976. (Introduced) .. 77

3. The A.P. Gram Panchayats (Second Amendment) Bill, 1976. (Introduced) .. 77

4. A. P. University Acts (Supplementary) Amendment Bill, 1976. .. 77

5. The A.P. Gram Panchayats (Amendment) Bill, 1975 (as reported by the Joint Select Committee) .. 77

6. The A. P., Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bills, 1975, (as reported by the Joint Select Committee). .. 77

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Second day of the Seventh Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 19th July, 1976.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

SANCTION OF INDIVIDUAL LOANS TO THE N.G.Os. TO LIBERATE THEM FROM THE HANDS OF PRIVATE MONEY LENDERS

16—

*8073 Q.-Sri Nallapareddi Sreenivasul Reddi(Gudur);-Will the Minister for Finance be pleased to state :

(a) whether the Government are aware of the fact that 98 per-cent of N.G.Os. in Andhra Pradesh are in debts ;

(b) whether the Government propose to sanction them individual loans to liberate them from the hands of private money lenders ;

(c) if so, the date from which the said programme will be implemented ; and

(d) if not, the reasons therefor ?

The Minister for Finance (Sri P. Ranga Reddy) : —(a) There is no information on this, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

(d) The Government have been giving loans to Government servants for their special requirements by way of motor car advances, marriage advances, festival advances, funeral advances etc. They do not consider it necessary to give any further individual loans for discharging their debts to private money lenders.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :-అధ్యక్షా, ప్రభుత్వ ఉద్యోగులు 2, 3 రూపాయల వడ్డీకి తెచ్చుకొనకుండా మహారాష్ట్ర ప్రభుత్వము కొన్ని

*An astisk before the name indicates conformation by the Members.

J.No.36

పథకాలను వేసి వారికి సహాయము చేస్తున్నది. మంత్రిగారు చెప్పినట్లు ప్రత్యేక లోన్సు పెళ్ళిళ్ళ లోన్స్, సైకిల్ లోన్సు ఇండ్ల లోన్సు అన్ని డిపార్టుమెంట్సు లోను అందడములేదు కనుక ఋణగ్రస్తులుగా ఉన్న ప్రభుత్వోద్యోగులకు ఋణవిమోచనకు ఏమైనా సదుపాయము గూర్చి ప్రయత్నము చేస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి :— ఉద్యోగులు ఋణగ్రస్తులు కాకూడదని మా ఆశయము అట్లా ఎవరైనా ఋణగ్రస్తులు వుంటే అటువంటి బాధకు పాల్పడ వద్దని యీ ప్రశ్నను పురస్కరించుకొని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరైగా ఉద్యోగి అప్పు తీసుకొంటే ప్రభుత్వానికి చెప్పాలని వుంది మాకు వున్న సమాచారము ప్రకారము 98 శాతము మంది ఋణాలకు పాల్పడలేదని తెలుస్తున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఎవ్వరూ కావాలని 2, 3 రూ.ల వడ్డీకి అప్పు తెచ్చుకొనరు. కుటుంబ పోషణకో, ఇంట్లో ఎవరైన జబ్బు పడితేనో ఋణము తెచ్చుకొంటారు, అందువల్ల సానుభూతితో పరిశీలించి ఏ విధంగా వారికి సహాయము చేస్తారు?

శ్రీ పి. రంగారెడ్డి :— వారి జీవితము సుఖమయము చేసుకొనడానికి డి.ఏ. ఇవ్వడం జరుగుతున్నది. వస్తువుల ధరలు బాగా పెరిగినపుడు డి.ఏ. ని రివైజ్ చేయడం జరుగుతూ వుంటుంది. గవర్నమెంటు ఉద్యోగుల బాగోగులను ప్రభుత్వము నిరంతరం చూస్తూనే వుంటుంది. ఏమైనా అవాంతర పరిస్థితులు వచ్చి వారు కావాలంటే ప్రత్యేకంగా ఋణము యిచ్చే పరిస్థితి వుంది. దానికి మించి వుంటే ప్రత్యేకముగా ప్రభుత్వాన్ని అడగవచ్చును. అప్పుడు ప్రభుత్వము పరిశీలిస్తుంది.

శ్రీ యన్. వెంకటరత్నం (గుంటూరు II) :— అసలు వడ్డీలకు అప్పులు యిచ్చేవారిని అదుపులో పెట్టడం చాల అవసరం. ప్రైవేటు వారు 3, 4 రూ.ల వడ్డీకి యిచ్చే పరిస్థితి వుంది. యన్. జి.ఓ లతో వడ్డీ వ్యాపారం చేసేవారున్నారు. ఆర్. టి.సి వర్కర్స్‌లో వున్నారు అందువల్ల దీనిని ఒక కట్టుబాటుతో వుంచే దానికి, ఇంతకంటె ఎక్కువ వడ్డీకి యివ్వకూడదని ఏదైనా ఒక శాసనమును తీసుకువస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి :— అది ప్రత్యేకమైన సమస్య. ప్రభుత్వోద్యోగులే కాకుండా సామాన్య ప్రజలు కూడ హెచ్చు వడ్డీకి పాల్పడకుండా చేసేదానికి ఒక శాసనము ప్రభుత్వ ఆలోచనలో వుంది. ఆ శాసనమును తెచ్చేముందు ప్రత్యామ్నాయపు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. అది ప్రత్యేక సమస్య అని అందుకు మనవిచేశాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (యల్లారెడ్డి) :— ప్రభుత్వము యిచ్చే జీతాలు సరిపోక వారు అప్పులు తెచ్చుకొంటారు. వారి అవసరానికి తెచ్చుకొనవలసి వుంటుంది. వడ్డీవ్యాపారులు చెప్పే వడ్డీకి అంగీకరించకపోతే అప్పు దొరకదు. అందువల్ల వడ్డీవ్యాపారులు లైసెన్స్ హోల్డర్ కావాలని పెట్టి, ఇంత వడ్డీకన్న ఎక్కువకు యిచ్చేదానికి వీలులేదనే ఏర్పాటు చేస్తారా? ఈ విషయాలన్ని

మా కంటె ప్రభుత్వానికి బాగానే తెలుసు. అందువల్ల ఏమి గట్టి చర్యలు తీసుకొంటారు ?

శ్రీ పి. రంగారెడ్డి :—అమ్మగారికి తెలిసిన విషయాలు నాకు పూర్తిగా తెలియవు. మామూలుగా ప్రభుత్వోద్యోగులు తమ వేతనాలకు మించి ఖర్చు పెట్టకుండా పరిమితి పెట్టుకొని సుఖమయంగా వుండాలని మా కోరిక. ధరలు పెరిగినప్పుడు డి.ఏ. ని యివ్వడం జరుగుతూవుంది.

శ్రీ జె. వెంగళరావు :—జీతాలు పెరిగినట్లుగా ధరలు పెరగలేదు.

శ్రీ యమ్. నాగిరెడ్డి (గురజాల) :—అమ్మగారూ అంటున్నారు. అమ్మగారు, అయ్యగారు యిక్కడ ఎవరు వున్నారు సర్.

శ్రీ జె. వెంగళరావు:—సర్ . మేడమ్ అంటే అమ్మగారూ, అయ్యగారూ అని.

శ్రీ పి. రంగారెడ్డి :—ఉద్యోగుల ప్రత్యేక అవసరాలు అనేది అమ్మగారు చెప్పిన విషయము. ఆ ప్రత్యేక అవసరాలు సాధ్యమైనంతవరకు లేకుండా చేసుకొని వుండాలనేది మా కోరిక. అటువంటి వారికి సహాయము చేస్తే ఋణగ్రస్తులను ప్రోత్సహించిన వారమవుతాము అటువంటి సహాయము చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—ఫైనాన్స్ కార్పొరేషన్సువల్ల కూడ ఎక్కువమంది ఋణగ్రస్తులై పాడైపోతున్నారు. ప్రైవేటు ఫైనాన్స్ కార్పొరేషన్సును బ్యాన్ చేసే ఆలోచన వుందా ?

శ్రీ జె. వెంగళరావు :—ప్రైవేటు ఫైనాన్స్ కార్పొరేషన్స్ రాయలసీమలో వున్నాయి. వాటిని రిజర్వ్ బ్యాంక్ వారు చూస్తున్నారు. మన పరిధి కాదు.

శ్రీ డి. వెంకటేశం :—దీనికి సంబంధించి యమ్. నారాయణరెడ్డిగారు ఒక బిల్లును తెచ్చారు. ప్రైవేటు ఫైనాన్స్ కార్పొరేషన్సును బ్యాన్ చేయాలనే ప్రొపోజల్స్‌ని ఏమైనా ఫైనలైజ్ చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—ఈ ఫైనాన్స్ కార్పొరేషన్సు రాయలసీమలో 500 వరకు వున్నాయి. వారు రిజర్వ్ బ్యాంక్ నుంచి లైసెన్సు తీసుకొంటారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ డిపార్టుమెంటు చూడాలి తప్ప మనకు సంబంధము లేదు.

Sri A. Sriramulu (Eluru) :— Sir, platitudes cannot solve 8-40 a. m.
problems. The Minister says that he has no information about the indebtedness of the Government employees because there is a rule which says that the Government employees should not incurr debts. We have conducted a socio-economic survey in Hyderabad City. More than 33% of the employees in Hyderabad City are heavily indebted and according to our rules, they can be removed from service also. Because they are heavily indebted to Kabuliwalas and others, whether

the Government will consider creating some credit facilities for Government Employees also Because we are trying to provide credit facilities to the rural masses and various other sections through the Scheduled Banks, short-term credit facility equal to three month's pay, whether the Government will contemplate a step of that type so that these people are not driven to money lenders at huge rate.

Sri P. Rang Reddy : – The Government need not creat such facilities. The facilities are there for the people as such. Outside the Government service they can as well approach the Banks and get the loans.

శ్రీ యం. నాగిరెడ్డి:— అప్పులకు గురి అయ్యేవారు ఫ్యాక్టరీలలో పని చేసే కార్మికులు 5, 10 రూపాయల వడ్డీ అని నోటు వ్రాస్తే అది చెల్లదు అని ప్రభుత్వం నిబంధన విధించిన తరువాత అప్పులు ఇచ్చేవారు 200రూపాయలు ఇచ్చి 500 రూపాయలు ఇచ్చినట్లుగా వ్రాసుకుంటున్నారు. అందువల్ల వడ్డీ వ్యాపారం చేసేవారు లైసెన్సు తీసుకోవాలని, ఎంత డబ్బు వారికి వున్నదో, ఎంత వడ్డీకి, ఎంతమందికి, ఎంత డబ్బు అప్పు ఇస్తున్నారో లెక్కలు వ్రాయాలని చెబితే కొంత కంట్రోలు చేయడానికి అవకాశం వుంటుంది. వడ్డీ వ్యాపారుల వద్ద ఎంత డబ్బు వున్నదో కూడా తెలుస్తుంది కనుక అటువంటి చట్టం ఏదైనా తీసుకు వస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి :— మంచి సలహా, ఆలోచిస్తాము.

శ్రీ సి వి. కె. రావు (కాకినాడ) :—ఆస్తిలేనివారు గవర్నమెంటు ఉద్యోగస్థులు. వారి కష్టార్జితంమీద బ్రతకటానికి ప్రయత్నిస్తూ వుంటారు. ఒక్కొక్క సారి అవసరాలకు అప్పు చేయవలసి వుంటుంది. సరదాగా అప్పులు చేయరు. ఇబ్బంది వచ్చినప్పుడే అప్పులు చేస్తూ వుంటారు. అటువంటివారికి గవర్నమెంటు సహాయపడకపోతే ఎలా? వారి ఆర్థిక సౌభాగ్యాన్ని కాపాడే బాధ్యతప్రభుత్వం మీద వుంది కనుక వారి ఇబ్బందులను పరిశీలించడానికి ఒక హౌస్ కమిటి వేసి ఎందుకు విచారణ చేయించకూడదు ?

శ్రీ పి. రంగారెడ్డి :—హౌస్ కమిటి కాని, మరొకటి కాని దీనికి అనవసరం.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :— డెట్ రిలీఫ్ యాక్టు క్లాసు నాలుగు ఉద్యోగులవరకైనా వర్తింపచేయించటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ పి. రంగారెడ్డి :—అది ఇప్పుడు లేదు. ఆ యాక్టు వచ్చినప్పుడు ఆలోచిద్దాము

శ్రీ వి శ్రీకృష్ణ :—యాక్టు రాకముందే వారిని కవర్ చేయటానికి ఆలోచించవచ్చు కదా.

శ్రీ జె. వెంగళరావు :— డెట్ రిలీఫ్ యాక్టు రూరల్ ఏరియా వర్గాలకే పరిమితం చేస్తాము అందుల్లో క్లాసు నాలుగు, క్లాసుఅయిదు ఉద్యోగులు కూడా రారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ఆ యాక్టు ఎగ్రికల్చర్ లేబర్ కు సంబంధించిఅయినా ఇక్కడ పనిచేసే క్లాసు నాలుగు ఉద్యోగులను......

శ్రీ జె. వెంగళరావు :—వీరికి దురలవాట్లు లేకపోతే వచ్చే డబ్బు సరిపోతుంది. దురలవాట్లు వద్దని వీరికి చెప్పండి.

Extention of Liberalised Pension Rules to the Municipal Employees 17—

*7735 (H)-Q-Sri A. Sreeramulu.—Will the Minister for Finance be pleased to state.

(a) whether the Liberalised Pension Rules and other retirement benefits sanctioned to Government Employees in G.O.Ms. No. 58 Finance dated 27-2-74 have been extended to the employees of municipalities and other Local Bodies, and

(b) if not, the reasons for the delay.

The Minister for Finance (Sri P. Ranga Reddy):—

A.P. Liberalised Pension Rules have been extended to all employees of municipalities and Local Bodies, Liberalised Rules sanctioned in G.O.Ms. No. 58 Fiance dated 27-2-74 have extended to non-teaching employees of Panchayat Samithis and Zilla Parishads.

The extension of benefit sanctioned in G. O. Ms. No. 58 Finance dated 27-2-1974 to the other categories of staff to whom A.P Liberalised pension Rules have been extended is under consideration of the respective departments.

Sri A. Sriramulu :— We are told that the matter is being considered by the respective departments. What are those departments which are considering this matter ? Since what date are they considering this question ?

Sri P. Ranga Reddy :— Sir, with regard to the teaching staff of Municipalities of Andhra, it is under consideration of the Education Department and the teaching staff of the Panchayat Samithis and Zilla Parishads in Andhra and Telangana also is under the consideration of the Enucation Department. With regard to non-teaching staff of municipalities of Andhra, it is under the consideration of the Municipal Administration Department. This consideration naturally should be since the issue of this G. O. itself.

Sri Kudipudi Prabhakara Rao (Amalapuram) :— Instead of dealing them departmental-wise, why not the Government consider the issue in toto taking all departments which are within the purview of the Government ?

శ్రీ పి. రంగారెడ్డి :— అన్ని డిపార్టుమెంటులకు అప్లయి అవుతుంది. ఆయా డిపార్టుమెంటులు ప్రత్యేకమైన జి. వో. ఇష్యూ చేయవలసి వుంటుంది. దాని కొరకు లెక్కలు పరిశీలన చేసి ఇవ్వటానికి కొంత టైం పడుతుంది. దాని వల్ల ఆలస్యం జరుగుతున్నది.

Sri A. Sriramulu :—This G. O. was issued in February, 1974. Two and half years time has gone and I want to know how many more months or how many more years the Department would like to take? I also want to know whether the intentions of the Government are not getting defeated on account of the compartmentalisation and delay of more than 2 years in the respective departments.

Sri P. Ranga Reddy :—I agree with the Hon'ble Member that there has been a considerable delay for which I express my regret. I shall certainly draw the attention of the Departments which have not taken action so far.

శ్రీ సి.వి.కె. రావు :—మునిసిపాలిటీలలోనూ, ఇతర చోట్ల స్కావెంజర్సు స్వీపర్సు మొదలయిన నాల్గవ తరగతి ఉద్యోగులు వున్నారు. వారికి కూడా లిబరలైజ్డు పెన్షన్ ఇవ్వడం చాలా అవసరం. వారి విషయం కూడా ఆలోచిస్తారా ?

శ్రీ పి. రంగారెడ్డి :...వారు గవర్నమెంటు ఉద్యోగులుగా ట్రీట్ అయినప్పుడు ఇది ఎప్లయి అవుతుంది. అది ప్రత్యేకమైన విషయం. గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని గౌరవంతో ఆలోచిస్తాము.

ALLOTMENT OF GOVT. QUARTER AT PATIGADDA TO PRIVATE INDIVIDUAL

18—

*6209 (Y) Q—Sarvasri D. Venkatesam, and C. V. K. Rao :—Will the Minister for Finance be pleased to state :

(a) whether it is a fact that a Government quarter in Patigadda Colony was allotted to private individual for running a school;

(b) if so, the reasons for such allotment and the terms and conditions on which it was allotted;

(c) the number of Government and Private Schools functioning in that area;

(d) whether any protest letter has recently been sent by the residents of the Colony to the General Administration Department and if so, the action taken thereon;

(e) whether it is also a fact that there is acute shortage of residential accommodation for the Government servants in the twin cities; and

(f) if so, the reasons for not allotting the same to a Government servant instead of to a private individual for running a School?

Sri P. Rangareddy :—

(a) Yes, Sir.

(b) The allotment of Quarter No. B 4 was made as there was dearth of English Medium Primary Schools in the colony and the Colony Resident's Association also supported the request for allotment of a quarter for Primary School. A statement showing the terms and conditions of allotment is placed on the table of the House.

(c) At present, the following three Government Primary Schools are functioning as one school in Government Quarter No. A 11 at Patigadda :—

(1) Government Boys Primary School, Bandimet.	All Telugu Medium.
(2) Government Boys Primary School, Maredpally North.	
(3) Boys Primary School, New Marathi.	

There is no Government recognised Private School in Patigadda. However, one unrecognised Private School by name "LOTUS PRIMARY SCHOOL" with English Medium, is functioning in a Private building at Patigadda.

(b) One letter from Sri K. V. Subba Rao, occupant of the ground floor Government Quarter No. B-3 at Patigadda colony was received in which he protested against the allotment of the upstair quarter No. B-4 for a school in the ground that it would cause hardship, inconvenience and trouble to the residents of down-stair quarter and he suggested the location of the proposed school in any down-stair quarter. When asked whether he would accept the up-stairs quarter No. B-4 on exchange basis so that his existing ground-floor quarter could be allotted to the proposed school, he declined to do so.

(e) Yes, Sir.

(f) No Government servant is coming forward to occupy the Quarter No. B-4 because of a rumour, that this quarter is haunted by Ghosts. Two allottees who occupied the quarter during 1973 vacated after a short stay. Thereafter two other allottees refused to occupy the quarter. The quarter has been lying vacant since 20-6-1974.

Statement

Terms and conditions of allotment of Quarter No B-4 at patigadda Colony.

(1) The allottee will pay rent at Rs 70/- per month for the quarter as per para 263 of the PWD Code. If and when the strength of the school exceeds 70, rent should be charged under para 275 of PWD Code,

(2) The light and water charges will have to be borne by the allottee

(3) The allottee will execute a lease deed for two years with the concerned P W D authorities and credit the rent every month to the concerned Head of Account and send a rental statement to the Estate Officer, Hyderabad every month.

(4) The quarter should be vacated on a month's notice when it is required by the Government.

Sri D. Venkatesam:— When the Government has got certain rules and regulations and clear-cut policies, why should the Government give this Quarter for running a school, which is an un-recognised one.

శ్రీ పి. రంగారెడ్డి:— అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమిటంటే అక్కడ ఇంగ్లీషు మీడియం స్కూలు అవసరము ఉన్నదని అక్కడ రెసిడెంట్స్ విజ్ఞప్తి చేశారు. దానిపైన శ్రీమతి హెచ్. ఎస్. సుకుమార్, రిటైర్డు జిల్లా పరిషత్తు స్కూలు టీచరు అక్కడ ఇంగ్లీషు మీడియం స్కూలును రన్ చేయడానికి ముందుకు వచ్చింది. ఇపుడు స్కూలుకు యిచ్చిన ఇంటిలో దెయ్యాలు, భూతములు ఉన్నాయనే అపోహలు ఉన్నాయి

శ్రీ డి. వెంకటేశమ్:— దెయ్యాలకు, భూతములకు తేడా ఏమిటి. ఆ
8-50 a. m. యింటిలో ఎన్ని దెయ్యాలు, ఎన్ని భూతాలు ఉన్నాయని తెలిసింది ?

శ్రీ పి. రంగారెడ్డి:—దెయ్యాలు అంటే చేతులపైన నడిచేవి, భూతములు అంటే తలకాయపైన నడిచేవి. (నవ్వు) అందువల్ల ఎవరూ ఆ క్వార్టరులోనికి రాకుండా ఖాళీగా ఉంటున్నది. ఆ కాలనీ రెసిడెంట్సు అక్కడ కాలనీలో ఇంగ్లీషు మీడియం స్కూలు కావాలని అడుగుతూ ఉండడంవల్ల ఆ యింటిని ఇంగ్లీషు మీడియం స్కూలుకు అద్దెకు యివ్వడం జరిగింది

Sri D. Venkatesam:— What are the conditions laid down while alloting a quarter ?

Mr. Speaker:—That is not relevant to the question.

Sri D Venkatesam:— The quarter should not be given for commerial purpose. How the Government allowed allotment of that quarter for commercial purpose ?

శ్రీ పి. రంగారెడ్డి:— కమ్మర్షియల్ పర్పస్ అనేది ఏమీలేదు. School is to serve the residents of the Colony. There have been precedents also in other Colonies in this regard.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— మినిస్టరుగారు యిక్కడ దెయ్యాలు భూతములు ఉన్నాయని, అందువల్ల ఎవరూ రావడములేదని అంటున్నారు, అసలు ఆ యింటిని యిదివరకు ఎవరికయినా ఎలాటుమెంటు చేయడము జరిగిందా? ఎలాటుమెంటు జరిగిన తరువాత ఎవరయినా రాకుండా ఉన్నారా? లేకపోతే మీరు ప్రిజ్యూమ్ చేసి యిట్లా చేస్తున్నారా ?

Mr Speaker: - He has already given all the reason.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—అసలు ఇవి ఎవరి దెయ్యమో ఎవరి భూతమో ఏమయినా ఎంక్వయిరీ చేసారా ?

whether there is any written evidence in regard to these devils and whether the Government has enquired into the matter or not?

శ్రీ పి. రంగారెడ్డి :—ఇదివరకు ఎలాట్ చేయడము జరిగింది. కాని ఆ ఎలాట్‌మెంటు జరిగినవారికి దయ్యాలంటే భయముగా ఉన్నట్లు కనబడుతున్నది. మొదట్లో శ్రీమతి ఎం. సుగుణాదేవి, సీనియర్ ఇన్‌వెస్టిగేటర్, బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అనే ఆమెకు యిస్తే ఆమె ది. 15-9-1973 నుంచి 31-10-1973 47 రోజులు ఉండి యిక నేను ఆ క్వార్టర్సులో ఉండలేను అని ఆ క్వార్టర్సు ఖాళీ చేసి వెళ్ళిపోయినది

శ్రీ డి. వెంకటేశం :— అందుకు రీజన్ ఏమిటో ఎంక్వయిరీచేయించారా?

శ్రీ పి. రంగారెడ్డి :—దానికి కారణము దెయ్యములని చెప్పానుగదా !

(Some Members rose)

Mr. Speaker:—I am not allowing any other supplementaries. Let him say.

శ్రీ పి. రంగారెడ్డి :—తరువాత శ్రీ హనుమంతరావు, యు.డి.సి. బోర్డు ఆఫ్ రెవిన్యూకు ఎలాట్ చేయగా వారు 20-11-1973 నుంచి 20-6-1974వరకు అందులో ఉండి తరువాత వారుకూడా దానిని ఖాళీచేసి వెళ్లిపోవటము జరిగింది. తరువాత శ్రీ ఎస్. పి. గంగాధర పిళ్లై, సూపరింటెండెంట్, ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను వారికి యిస్తే వారు మాకు అక్కరలేదు అన్నారు. తరువాత శ్రీ రహమాన్ ఖాన్ సూపర్‌వైజర్, పబ్లిక్ హెల్తు వారికిస్తే అతనుకూడా ఆ క్వార్టర్సు మాకు వద్దే వద్దు అన్నారు. ఇదీ ఆ క్వార్టర్సు చరిత్ర.

శ్రీ సి. వి.కె. రావు :—ఇపుడు సి.కి సమాధానము చెబుతూ మంత్రిగారు క్వార్టర్స్ చాలా పార్టిజీలో ఉన్నవని చెబుతూ కూడా ఈ క్వార్టర్సును యీ స్కూలుకు యివ్వడానికి సదరు మనిషికి యివ్వాలని చెప్పి ఇన్‌ఫ్లుయన్సుకు లొంగి యీ దెయ్యాలను వారే సృష్టించి వుంటారని అనుకుంటాను. అక్కడ స్కూలు అవసరము లేకపోయినా యివ్వడము జరిగింది. అట్లా మంత్రిగారు యివ్వాలనుకొంటే వేరేచోట యివ్వవచ్చుకదా ? జనులు నివసించేచోట ఎందుకు యివ్వడము జరిగింది తరువాత డి కి సమాధానము చెబుతూ దిగువ ఉన్న క్వార్టరులో అందులో నివసిస్తూన్న ప్రభుత్వోద్యోగికి చాలా గందరగోళముగా ఉన్నట్లు కాబట్టి క్రిందనుంచి పైకి నేను పోతాను అని అన్న విషయము మంత్రిగారికి తెలుసునా ? ఎందుకంటే యీ విషయంలో ఆ ఉద్యోగికి చాలా యిబ్బంది కలుగుతోంది. మంత్రిగారికి ఆ స్కూలుమీద నడిపే వారిమీద అభిమానము ఉంటే వారికి వేరే చోట స్థలము చూపించి యిస్తే బాగుంటుంది కదా అని అడుగుతున్నాను తరువాత అక్కడ స్కూలులో ఉన్న విద్యార్థులు 10, 15 మంది కంటే ఎక్కువ లేరని తెలిసింది. అటువంటప్పుడు వ్యాపారసరళిలో ఏమయినా ప్రారంభించి నపుడు వేరేచోట వారికి స్థలముకాని ఇల్లుకాని చూపించి క్రింద ఉన్నవానికి పైన క్వార్టర్సు ఎలాట్ చేయడము విషయము ఆలోచన చేస్తారా ?

శ్రీ పి. రంగారెడ్డి ;—అక్కడ క్వార్టర్సులో ఉన్నవానిని పైకి వెళ్ళమని అడిగితే అయన వెళ్ళనని అన్నాడు.

Sri A. Sreeramulu :—When it is such a haunted place, is it desirable or is it advisable that the Government should allow the children of that school to become victims of Ghosts ?

Mr. Speaker :—The Devils will come only in the nights.

Location of Calcium Carbide Plant in Rayalaseema Region

19—

*8075 Q—Sri M. Seshanna:—Will the Minister for Industries be pleased to state:

(a) whether there is any proposal to locate a Calcium Carbide plant in Rayalaseema region! and

if so, the place where it will be located and the estimated cost of the same?

The Minister for Industries (Sri P. Basi Reddy):—(a) Yes Sir,

(b) At Kallur Village near Kurnool town. The estimated capital eost of the project is of the order of Rs. 620.00 lakhs.

శ్రీ ఎం. శేషన్న :—అధ్యక్షా మంత్రిగారు సమాధానము చెబుతూ కాల్షియం కార్బొనేట్ ఫ్యాక్టరీ కల్లూరు దగ్గర పెడతామని అన్నారు. ఈ ఫ్యాక్టరీ ద్రోణాచలంలో పెడితే చాలా బాగుంటుంది. ఎందుకంటే ద్రోణాచలములో యీ ఫ్యాక్టరీకి కావలసిన రా మెటీరియల్ దొరుకుతుంది పైగా అది రైల్వే జంక్షన్. అక్కడ వాటర్ ఫెసిలిటిస్ కూడా బాగుగా యున్నాయి. అందువల్ల కల్లూరులో యీ ఫ్యాక్టరీ పెట్టె బదులు ద్రోణాచలములో యీ ఫ్యాక్టరీని పెట్టడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ పి బసిరెడ్డి :—కల్లూరులో యీ ఫ్యాక్టరీకి కావలసిన లైమ్ స్టోన్ ఉన్నది. 70 వేల టన్నులవరకు యీ ఫ్యాక్టరీకి లైమ్ స్టొన్ అవసరముఉన్నది. అందువల్లనే యీ ఫ్యాక్టరీని అక్కడ ఏర్పాటు చేయవలసిన అవసరము వచ్చినది.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, యిది మంచి ఇండస్ట్రీ. ఈ ఇండస్ట్రీవల్ల ఇతర ఇండస్ట్రీస్ కూడా చాలా అభివృద్ధి చెందడానికి అవకాశము ఉన్నది. అసలు దానిని ప్రారంభించి ఎంతో కాలము అయినది. వాటికి కావలసిన మోటార్సు మొదలగునవి వచ్చి ఉన్నవి. ఈ లోగా యేమేమి పనులు పూర్తి చేసారు. ప్రధానముగా దీనికి కావలసినది లైమ్ స్టోన్ కనుక లైమ్ స్టోన్ డిపాజిట్స్ ప్రయివేటు ఫ్యాక్టరీల చేతుల్లో ఉన్నాయి కాబట్టి, క్రొత్తగా యీ ప్రయివేటు పార్టీల చేతుల్లో ఉన్నవి రెండు మూడు మాసములలో లీజు అయి పోతుంది కనుక యీ ఫ్యాక్టరీకి యిచ్చే స్లయిల విషయంలో పరిశీలించేటపుడు ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీ పి. బసిరెడ్డి :—ఈ ఫ్యాక్టరీకి 20 సంవత్సరములకు సరిపోయే సరుకు సప్లయి చేస్తామని మైనింగ్ కార్పొరేషన్ వారు ఒప్పుకున్నారు కాబట్టి రా మెటీరియల్ సప్లయి విషయంలో ఏ యిబ్బంది లేదు. పాణ్యం సిమెంటు వారి యూనిట్‌కు కూడా అదోనినుంచే ముడి సరుకు సప్లయి అయే అవకాశము ఉంది. కాబట్టి యిక్కడ ఎటువంటి యిబ్బంది లేదు. ఇపుడు లాంఛు ఎక్విజిషన్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేపిటల్ గూడ్స్ క్లియరెన్సుకూడా వచ్చేసింది మనము రష్యావారి ఆ ద్వారా ఒక ఆర్వ్ ఫర్ నేస్ తీసుకుంటున్నాం. అందువల్ల 1 కోటి 80 లక్షలు అవుతుందనుకున్న యూనిట్ యొక్క కాస్ట్ యిపుడు 6 కోట్ల 20 లక్షలకు పెరుగుతోంది.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—అధ్యక్షా, యిపుడు దీనికి కావలిసిన ఫర్ నేస్ విషయములలో ఇంపోర్టు క్లియరెన్స్ యివ్వడము డి.డి.టి. లైసెన్సులు యివ్వడం అన్నీ జరిగినవి. ఇది చాలా ప్రధానమైన ప్రాజెక్టు అని ప్రభుత్వానికి కూడా తెలుసు. ఈ ప్రాజెక్టుకు లైమ్ స్టోన్ సప్లయి చేయడానికి ప్రయివేటు పార్టీలకు లీజులు ఎక్స్‌టెండు చేయకూడదు అని అన్నా యీ ప్రాజెక్టుకు క్వారీస్ నుంచి సప్లయి చేస్తామని 20 సంస్థలకు లీజు యిచ్చినారు. మరల కొన్ని లీజు ఎక్స్‌టెండ్ చేయడము కూడా జరిగింది. వీటిలో మూడు సంస్థలకు లీజులు ఎక్స్‌పైర్ అవుతున్నాయి. ఈ ప్రయివేటు సంస్థలకు యిచ్చేటవుడు జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను. ఇపుడు జాయింట్ వెంచర్‌లో టాంకుల వద్దకు వచ్చినపుడు 9-00 a.m. వాటికి కెపాసిటీ హామీలు మొదలగునవి కావాలని బ్యాంకులవారు అడుగుతున్నారు. వచ్చే నెలలోనో పై నెలలోనో ఆ మూడు క్వారీల లీజు పీరియడ్ ఎక్స్‌పైర్ అవుతుంది గాబట్టి ఆ మూడు క్వారీలను జాయింటు వెంచరులో పబ్లిక్ అండర్ టేకింగుకు లీజుకు యిచ్చినట్లయితే బ్యాంకులకు గ్యారంటీ వుంటుంది. ప్రభుత్వము అది ఎందుకు చేయకూడదు ?

శ్రీ పి. బసిరెడ్డి:— కొత్తగా ఖాన్ అనే అతను లెటర్ ఆఫ్ యింటెంటు తెచ్చుకున్నాడు. ఆయన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అయన మైన్ ఓనరు మైన్ ఓనర్ అనే వుద్దేశ్యముతో లెటర్ అఫ్ యింటెంటు తగాదా వుంటే తెచ్చుకోగలిగాడు. యూనిట్లు, 12 వస్తుంది అనే నమ్మకంలేదు. ఎంతోకష్టంగా వుంది. ఏలాగయినా సాధించాలనే ఆశ వుంది. కాబట్టి గౌరవ సభ్యులు ముడి సరుకుల గురించి భయపడవద్దు.

శ్రీ యం. నాగిరెడ్డి:— వచ్చే నెలలో ఆ మూడు క్వారీస్‌కు లీజుపీరియడ్ ఎక్స్‌పైర్ అవుతుంది. Why not these leases be given to the Joint Sector Industries, instead of giving to Private Sector? కార్పొరేషను తీసుకున్నా ఎప్పుడయినా ప్రభుత్వం తీసుకునేదేగదా. అది తీసుకుంటే వేరే విషయం.

శ్రీ పి. బసిరెడ్డి:—కార్పొరేషను తీసుకునే సంకల్పం ప్రభుత్వానికి వుంది. యీ మూడు మాసాలలో మీరు వారికే లైసెన్సు యివ్వబోతున్నారా అనే అనుమానం వుంది. మైనింగు మినిస్టరుగారితో మాట్లాడి ఎటువంటి యిబ్బంది యీ యూనిటుకు కలగకుండా చూస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఇది మన యిండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను యినిషియేటివ్‌తో జరిగింది, కో-స్పాన్సర్ వచ్చి సంవత్సరము అయింది. మంత్రిగారు చెప్పినట్లు రెండుకోట్లు పైగలిగినటువంటిదానికి సుమారు 80 లక్షల మిషనరీ. అప్‌టుడేట్‌ది. రావడం జరిగింది. సోవియట్ యూనియన్ సప్లయి చేసింది. యిది వెంటనే ప్రొడక్షన్‌లోకి వస్తే బాగుంటుంది. వ్యాల్యుబుల్ ప్రొడ్యూస్ వస్తున్నవి.అన్నీ పూర్తి అయినవి. అయితే దీనిలో రెండువున్నది. చార్‌కోల్ ఫారెస్టు కావాలి. మైనింగుకు వెంటనే రా-మెటీరియల్ కావడానికి మైనింగు లీజు కావాలి. చిన్నవి వదిలిపెడితే పెద్దవి అన్నీ మైనింగు కార్పొరేషన్ వారు టేకోవరు చేసుకోవడం మంచిదే. వ్యాల్యూబుల్ మెటీరియల్ కాబట్టి ప్రయివేటు మైనింగువారు తీసుకొని స్టేటు బయట ఫ్యాక్టరీలు పెట్టి రా-మెటీరియల్ బయట ఎక్స్‌పోర్టు చేస్తున్నారు. వెంటనే కావాలంటే మైనింగు కార్పొరేషను తీసుకోడానికి అభ్యంతరం ఏమిటి? అయితే మైనింగు కార్పొరేషను తీసుకోడానికి కొన్ని లీగల్ డిఫికల్టీస్ వున్నవి. నోటీసులు యిచ్చి చేయడానికి నెలలు పడుతుంది. వెంటనే ప్రొడక్షన్ కావాలంటే యీ రోజు జాయింట్ వెంచరులో యిచ్చి ఫారెస్టు డిపార్టుమెంట్‌నుకూడా చార్‌కోల్ విషయములో వెంటనే చేయించి ప్రొడక్షన్‌లోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ పి. బసిరెడ్డి:—ముడి సరుకు బయట పోతుంది అన్నారు. రాజమండ్రి పేపరు మిల్లులో ప్రొడక్షను కొరకు కట్టె యివ్వబడుతుంది. కాబట్టి ఆ భయం లేదు.........

శ్రీ వి. శ్రీకృష్ణ:—నేను అడిగేది అదికాదు. లీజు అయిపోతుంది, వెంటనే మైనింగు కార్పొరేషన్ తీసుకోవచ్చుగదా.

శ్రీ పి. బసిరెడ్డి:—అది ఆలోచన చేద్దాము.

శ్రీ డి. వెంకటేశం:—మినరల్స్‌కు సంబంధించి ఎవరు సర్వే చేస్తున్నారు, స్టేట్ గవర్నమెంట్ చేస్తున్నదా? సెంట్రల్ గవర్నమెంట్ చేస్తున్నదా? ఏదైనా, మళ్ళీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ పి. బసిరెడ్డి:—ఐ డి బి ఐ వారు చేశారు, మన రాష్ట్రంలో లైమ్‌స్టోన్ దేశములో వుండే దానిలో 40 శాతం ఉంది.

శ్రీ డి. వెంకటేశం:—ఐ డి బి ఐ వారు అన్నారు. సర్వే జరగకుండా ఉన్నటువంటి మినరల్సు మనకు చాలా ఉన్నవి, రాష్ట్ర ప్రభుత్వం యోచన చేస్తున్నదా? ఎవరు సర్వే చేస్తున్నారు?

శ్రీ పి. బసిరెడ్డి :— సక్రమంగా మినరలు సర్వే యింతవరకు జరగ లేదు. దాని గురించి శ్రద్ధ తీసుకోవడం జరుగుతోంది యింతవరకు ముందు కన్సల్టేటివ్ కమిటీ మీటింగులో సభ్యులు మాట్లాడారు. దాని గురించి విపులంగా మైనింగు డిపార్టుమెంటు చూడడం జరుగుతున్నది.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :— అధ్యక్షా, లీజు అయిపోయిన దానిని తీసుకోడానికి ఆలోచన చేస్తామని అన్నారు, సంతోషం. త్వరగా ప్రొడక్షన్ లోకి రావాలంటే — కేపిటలు యిన్వెస్ట్ మెంట్ 56 లక్షలు అయితే, ఎలక్ట్రిసిటీ బోర్డు 56 లక్షలు పెట్టుబడి పెడితేగాని సబ్ స్టేషన్ ఇవ్వమన్నారు. ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ విషయములో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుంటున్నారు. యీ ప్రాజక్టు విషయములో ఇండస్ట్రియల్ మినిస్టరుగారు శ్రద్ధ తీసుకుంటున్నారు. అంత కేపిటల్ ఇన్వెస్టు మెంట్ వారు పెట్టలేరు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం, బోర్డు ముందుకు వచ్చి ఆ ఇండస్ట్రీని త్వరగా నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. వెంగళ రావు :— ఎలక్ట్రిసిటీ బోర్డు కమర్షియల్ కన్సరన్. వారి కండిషన్సు ప్రకారం డబ్బు ఇవ్వవలసి ఉంటుంది. దానిలో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ ఫియర్ కాదు.

శ్రీ వంకా సత్యనారాయణ :— ముఖ్యమంత్రిగారు ఎలక్ట్రిసిటీ బోర్డు కమర్షియలు కనసరన్ అంటున్నారు. మన ప్రభుత్వానికి సంబంధం లేదన్నట్లుగా అంటున్నారు. ఇండస్ట్రియలైజేషను ముందుకు పోవాలంటే ముఖ్యంగా కావలసింది కరంటు. దాని విషయంలో ఫిజిబులిటి కొరకు ముఖ్యమంత్రిగారు కలుగ జేసుకొని ప్రయత్నిస్తే అడ్వాన్సు అవుతుంది.

శ్రీ జె. వెంగళ రావు :— అన్ని డిపార్టుమెంట్సుకు ఏ కండిషన్సు వర్తిస్తాయో దీనికి కూడా అవే వర్తిస్తాయి.

శ్రీ పి. బసిరెడ్డి :— తాతారావుగారు ఏదో సూచన చేశారు. దానిని ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది.

Setting up of Medical Office At Paderu

20—

* 7917 Q.—Sri T. Chitti Naidu:—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that there is no suitable Medical Office in Paderu Village which is the headquarters of Paderu taluk, Visakhapatnam district:

(b) whether there is any proposal to set up a medical office at Paderu;

(c) if so, the time by which it will be set up;

(d) the value of medicines being supplied every year to the dispensary running at present in Paderu; and

(e) the number of medical offices existing in the agency area o Paderu taluk and whether doctors are working in those Medical Offices at present?

The Minister for Health (Sri K. Rajamallu):—

(a) There is already a Government Dispensary in Paderu village which is the headquarters of Paderu Taluk, Visakhapatnam district.

b) No Sir.

c) Does not arise.

d) The value of Medicines supplied to Government Dispensary, Paderu is as follows:—

Year		Amount
1973—74	......	Rs. 5,500-00
1974—75	......	Rs. 6,500-00
1975—76	......	Rs. 7,000-00

e) There are 4 Medical Dispensaries including Primary Health Centres in Paderu Taluk as follows:—

1. Paderu
2. Hukumpet
3. Araku
4. Jalapet.

శ్రీ టి. చిట్టినాయుడు :—అధ్యక్షా, పాడేరు తాలూకా హెడ్ క్వార్టర్సు గిరిజనప్రాంతం పాడేరు తాలూకాలో వున్నటువంటి ఆసుపత్రులలో డాక్టర్సు లేరని పోస్టింగ్స్ వేయాలని వ్రాసినా సక్రమంగా డాక్టర్సును వేయడం లేదు, డాక్టర్సు వుండడం లేదు ఎందుకంటే హాస్పిటల్ బిల్డింగ్సు, డాక్టర్సు క్వార్టర్సు లేవు. ఉన్న ఆసుపత్రులలో తగినంత స్టాఫ్ లేదు. మందులు సరిపోయేంతగా లేవు, సరైనటువంటి మందులు, స్టాఫ్‌ను, బిల్డింగును ఏర్పాటు చేయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

*శ్రీ కె. రాజమల్లు :—డిస్పెన్సరీలో సరిపోయే స్టాఫ్ వుంది. మందుల గురించి డబ్బు ఎక్కువ చేయడం జరిగింది. 5 వేలనుండి యిప్పుడు 7 వేల వరకు పెంచడం జరిగింది. 30 పడకల ఆసుపత్రి చేయాలన్నప్పుడు, ప్రతి సంవత్సరం కొన్ని చేయడం జరుగుతున్నది. ఈ సంవత్సరము సమాచారం తెప్పించడానికి వ్రాయడం జరిగింది. ప్రతి జిల్లాలో అటువంటి ఒక డిస్పెన్సరీవి చేయడం జరుగుతుంది. ప్రతి జిల్లాలో ఒక కేంద్రాన్ని అప్‌గ్రేడు చేయడం జరుగుతుంది.

9-10 a. m. Sri M. Narayana Reddy (Bodhan) :—Sir, Paderu is a tribal area in Visakhapatnam. Therefore, whether the Government have any special plan for providing medical aid in all the tribal areas taking advantage of additional outlays that are given by the Central Government for the development of trible areas ? Whether the medical department has formulated any special plans for providing medical care in the interior areas so that all the tribals in these regions can be reached by the medical authorities?

*Sri K. Rajamallu :—Yes Sir. We have taken a decision. A plan also has been drawn to see that the dispensaries, particularly, in

such areas are upgraded to 30 bedded hospital. By upgrading 30 bedded hospital, naturally the staff will be increased and the budget for the mediciencs will be increased. In a phased manner we are upgrading all these hospitals.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (ఖమ్మం) :—అధ్యక్షా, ఏజన్సీ ప్రాంతములో ముఖ్యంగా భద్రాచలం, చింతూరు, చెర్లలో యింగ్లీషువారు ఎప్పుడో కట్టించినటువంటి డిస్పెన్సరీలు వున్నవి. రోజుకు 100, 150 మంది పేషంట్స్ వస్తూవుంటారు. అవి శిథిలావస్థలో వున్నవి. వాటి మరమ్మత్తులకొరకు ప్రపోజల్సు వున్నవా? వాటిగురించి చర్య తీసుకుంటారా? వెల్ఫేరు కమిటీవారు వచ్చినప్పుడు అక్కడి ప్రజల ఆందోళనలు చెప్పడానికి లేదు. వాటిని నెగ్లెక్టు చేయడములోగల ఉద్దేశ్యము ఏమిటి?

శ్రీ కె. రాజమల్లు :—ఈ సమాచారం నా వద్ద లేదు, ట్రైబల్ వెల్ఫేరు డిపార్టుమెంటును అడగడం జరిగింది. ఏ ఏ ప్రాంతాలలో ఎటువంటి యిబ్బందులు వున్నవో తెలుపుమని బిల్డింగులు ఏ విధంగా వున్నవో తెలుపుమని, మరి ఆ సమాచారం వచ్చిన తరువాత యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ టి. చిట్టినాయుడు :—పాడేరు ఆసుపత్రికి సంబంధించి యిబ్బందులు వున్నవి, ఉన్నటువంటి బిల్డింగుకు రిపేర్సు లేవు, స్టాఫ్‌ను వేసి బిల్డింగును రిపేరు చేసి అది సక్రమంగా నడిచేట్లు చేస్తారా?

*శ్రీ కె. రాజమల్లు :—డిస్పెన్సరీస్ అప్‌గ్రేడు చేసేప్పుడు అటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతోంది.

Setting up of Power Generator For Meeting The Requirments of K. G. Hospital, Vizag.

21—

*7722 Q.—Dr. M. R. Deen (Visakhapatnam-1) :— Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether the Government propose to set up a Power Generator exclusively for meeting the requirements of the K. G. Hospital, Vizag; and

(b) if so, what arethe details ?

Sri K. Rajamallu :—(a) No, Sir.

(b) Does not arise.

Dr. M. R. Deen;—Generator is a most important plant in the hospitals and often there is a breakdown of electricity at Visakhapatnam. While doctors are at operation there is electricity failure. When electricity fails at that time, the life of the patient itself will be in danger. Will you attend and get the generator?

Sri K. Rajamallu:-Here, I don't disagree with the Hon. Member. Immediately there is no provision and as a policy, we have taken a decision to supply the generators to almost all the teaching hospitals in the State. For want of finances, immediately we are not going ahead with the work. That point is in our view and we will make that provision in all the hospitals.

Dr .M. R. Deen:— The life is precious than the finances.

*Sri Syed Hassan (Charminar):—Time and again this fact was brought to the notice of the Minister. There is frequent failure of of electricity, especially in metropolitan city, generator is a must and so keeping all the other expenditure aside this has to be provided.

*Sri K. Rajamallu:—I have not disagreed with the Hon. Member. We are are at it.

Fire Accident in Ibrahimpet Forest Range

22—

*8317 Q.—Sri M. Narayana Reddy:-Will the Minister for Forests be pleased to state ;

(a) whether there was any fire incident in Ibrahimpet Forest Range or Beat in Banswada Taluk in Nizamad Dist, in the month of March, 1976;

(b) if so, the reasons for such Fire and estimated loss thereof;

(c) whether any complaints were received from the local people complaining about the involvement of the concerned Forest Officials in the Fire incident;

(d) if so, the action taken by the Department;

(e) whether any enquiry was held by the Additional Chief Conservator of Forests to ascertain the causes for Fire and the persons responsible for the theft of timber etc;

(f) if so, the outcome of the enquiry; and

(g) the action taken by the Department for the prosecution of offenders as well as recovery of the value of timber lost and stolen ?

The Minister for Forests ; (Sri Md. Ibrahim Ali Ansari):—

(a) No, Sir, However, during March 1976, a fire accident took place in Hajipur beat in Banswada forest Range.

(b) The loss of fuel is estimeted at Rs. 840/—. The reasons for the accident are being enquired into.

(c) No Sir.

(d) Does not arise.

(e) No, Sir.

(f) Does not arise.

(g) Since the accident is reported to be the result of seasonal fires, the Forest Ranger and Deputy Ranger in charge of the extraction work in the Beat were asked by the Divisional Forest Officer, Nizamabad to show cause against the recovery of loss involved. Final report of the Divisional Forest Officer is awaited.

Sri M. Narayana Reddy :—There appears to be some confusion with regard to the area. I hope the Minister would do full justice to the complaint given by the people without standing on the technicalities. If it is not in Ibrahimpet forest range it may be in beat in Banswada Taluk in Nizamabad district. The Forest Department authorities have their own boundaries and jurisdictions. Sometimes it confuses. The other thing, Nizamabad district as a whole has been selected for departmental operation for forest coups. There would be no forest contractors in Nizamabad, as the department is managing the entire forest. Therefore, under guise of a fire, a man-made fire, somebody has done it deliberately to cover up the illegal fellings to the extent of 6 to 7 lakhs. More than thousand tonnes were noticed by Mr. Subba Rao, Additional Chief Conservator when he visited the place in March this year. Photographs were taken by the local people and when we all went in a House Committee to Nizamabad district we have seen. Soon after that the question was submitted. Therefore, without standing on the technicalities of boundaries and all that and thereby confusing the matter, may I request the Hon. Minister to discuss the matter with Mr. Subbarao who visited that place and send another officer. The report is pending. It must also arouse your concern. We have discussing about such destructions here, in this House and you yourself expressed grave concern. May I request the Minister to have a fresh probe from other officers who have not done in the past so that they may have a fresh look over the entire matter of the Banswada taluk forest after examining the complaints.

Sri Md. Ibrahimali Ansari :—The flying squad party has already inspected in different places in Banswada range. They have conducted the cases and their final report is still awaited. Immediately after getting the report, if necessary we will depute another party also to go in detail.

Sri A. Sreeramulu :—The Minister has not given the full information. He is confusing. You should enable us to clear our confusion by asking a supplementary. As a member of the House Committee I also visited. Is it a fact that Mr. Subba Rao, Additional Chief Conservator of Forests had inspected this area and did he submit his report?

Sri Md. Ibrahim Ali Ansari :—The report is still awaited from the Additional Chief Conservator.

Mr. Speaker :—He has not received the report.

Sri A. Sreeramulu :—Previously he never referred it. When did he inspect and when does the Government expect the report?

Sri Md. Ibrah m Ali Ansari .—A flying squad party has already visited. They have enumerated and they are just calculating the valuation. Immediately I will ask them to submit the report and appropriate action will be taken

Sri A. Sreeramulu :—We did not get the dates. When did he inspect. The whole matter is very fishy and the Minister should not try to shield the officers.

S i Md. Ibrahim Ali Ansari :—He inspected on 2"th March.

Formation of Joint Farming Society by the Harijans and Girijans of Madapalli Village, Atmakur Taluk.

23–

*7907 Q.—Sri N. Venkataratnam Naidu (Rapur) :— Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that fifty four persons belonging to Harijan and Girijan communities of Madapalli village in Atmakur taluk of Nellore Dist. have applied for the formation of Joint farming society by taking penna poramboke land on lease;

(b) if so, whether it is also a fact that they sent a petition to the Registrar of Co-operative Societies, Andhra Pradesh Hyderabad against the delay in registering the society

(c) whether it is also a fact that the society has been registered with 174 other persons who have nothing to do with this proposal neglecting the petition sent by the said 54 persons, and

(d) if so, the reasons therefor?

The Minister for Co-operation (Sri B. Subbarao):—

(a) Yes Sir.

(b) No Sir. But a petition addressed to Minister (Co-operation) for early registration of the above society has been forwarded to Registrar of Co-operative Societies with an advice to consider the regisitration of the society.

(c) Chejerla Co-operative Joint Farming Society has been registered by the Divisional Co-operative Officer, Nellore with 105 applicants who have signed Masoda.

(d) Due publicity has been given for four days in the village inviting persons to join in the application for registration of Joint Farming Society at Chejerla But the persons who have requested for registration of a separate society at Madapalli have not joined.

శ్రీ ఎస్. వెంకటరత్నం నాయుడు :—జరిగిన విషయం వేరు మడపల్లి సొసైటీ రిజిస్ట్రేషన్ కోసంగా వారి ఆర్గనైజ్ చేయడానికి 120 మంది వారు యినిషియల్ కేపిటల్ కూడా వేసి ఆ వున్న ప్రాంజెక్టుకు సంబంధించి పి.డబ్ల్యు.డి. వారికి ఏజ్ అమౌంట్ 16 రూపాయలు కూడా కట్టి రిజిస్ట్రేషన్ కోసంగా పెట్టిన తర్వాత వాళ్లది ప్రత్యేకంగా అట్లా అట్టిపెట్టి తరువాత చేజర్ల వాళ్లను కూడా అందులో కలపాలని యేర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా రాజకీయ కారణంగా ఆ సొసైటి రన్ కాకుండా చేసే పద్ధతిలో చేయడమే కాని దీనికి యిచ్చిన 80 యకరాలు, ఆ 80 యకరాలకు 54 మంది మొదట రిజిస్ట్రేషన్ కొరకు పెట్టారు. అది కాకుండా 120 మందిని చేర్చారు అది ఎకనమిక్ అవుతుందా? అట్లా చేయడానికి కారణం ఏమిటి? ఈ 120 మందిలో తొలగించి వేసి 54 మందిని ఉంచి పూర్వం మాదిరిగానే ఆ సొసైటీని రిజిష్టరు చేస్తారా? 9-20 a. m.

శ్రీ బి. సుబ్బారావు :—మొట్టమొదట మాడపల్లి, చేజర్ల అనేవి ఒకటే గ్రామము ఈ మాడపల్లి వారు మాకు సొసైటీ రిజిస్ట్రేషన్ కావాలని దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. చేజర్ల వాళ్లది సేమ్ విలేజ్, వారు రెండు పేటలకు కలిపి ఒకే సొసైటీ పెట్టమని దరఖాస్తు పెట్టడంకూడ జరిగింది తర్వాత రెంటిని కలిపి రిజిష్టరు చేయమని ఆర్డరు వేయడం జరిగింది. తర్వాత వారు మాకు రెండు పేటలకు విడదు సెపరేట్ సొసైటీ కావాలని మాడపల్లివారు అడగడం, దాని మీద రిపోర్టు యిమ్మనమని అడగడం జరిగింది వచ్చిన తర్వాత ప్రభుత్వం దాని మీద చర్య తీసుకుంటుంది.

శ్రీ సి. పీటర్ పాల్ (పత్తిపాడు) :—అధ్యక్షా, రెవెన్యూ డిపార్టుమెంటు వారు యిండివిడ్యువల్ పట్టాలు యిస్తామని నేను ప్రాక్టికల్‌గా అన్నరు కాని, తహశీల్దారు కాని, డి.ఆర్.ఓ లు కాని అనడం వింటున్నాను అటువంటప్పుడు సొసైటీస్ చేసుకోవడం యెందుకు? హరిజనులకు పొలాలు యివ్వకుండా సొసైటీయొక్క ప్రాముఖ్యం యేమి ఉంటుంది? దాని గురించి రెవెన్యూ డిపార్టుమెంటువారితో సంప్రదించి సొసైటీస్‌కు మాత్రమే యిస్తాము, సొసైటీస్ పెట్టుకొన్న చోటనే యిస్తామని చెబుతారా?

శ్రీ బి. సుబ్బారావు :—అది ప్రత్యేకమైన ప్రశ్న.

శ్రీ యమ్. నానాదాస్ (సర్వేపల్లి) :—అధ్యక్షా. యీ చేజర్ల, మాడపల్లి అనేవి రెండు గ్రామాలు చేజర్ల చాలా పెద్దగ్రామము అయినా, మాడపల్లి కూడా పెద్ద గ్రామమే. ఈ మాడపల్లిలో వున్నటువంటి హరిజనులు, గిరిజనులు దాదాపు 8 సంవత్సరాలు క్రిందట ఈ అప్లికేషన్సు పెట్టకోవడం జరిగింది. రెండు సంవత్సరాలు క్రిందట వారికి భూములు యివ్వడం జరిగింది. అప్పుడు గవర్నమెంటు మాడపల్లి వారిని రిజిష్టరు చేయమని ఆర్డర్ ఇచ్చినారు. కోఆపరేటివ్ వారు రిజిష్టరుకు కూడ ఆర్డర్స్ యిచ్చినారు. అయినప్పటికి కూడా ఒక సంవత్సరం డిలే చేసి ఆఫీసర్స్ వేరే వాళ్ళను తీసుకు వచ్చి ఎంకరేజ్ చేసి యీ రకంగా సొసైటీ సక్రమంగా జరగకుండా - యీ ఆఫీసర్స్ అప్పుడు వున్నటువంటి డి. ఆర్. ఓ. చేసారు అందుకు అది గవర్నమెంట్ నోటీసుకు వచ్చిందా? వారిమీద గవర్నమెంట్ యేమి చర్య తీసుకుంటున్నారు?

శ్రీ బి. సుబ్బారావు:—కొంత కాలయాపన జరిగిన మాట వాస్తవమే. అయితే దానిమీద తగిన యాక్షన్ తీసుకుంటున్నాము.

Constitution of Advisory Bodies to the Panchayat Samithis and Zilla Parishads.

24—

*8385Q.—Sri M. Nagi Reddy:—Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether the Government propose to constitute Advisory Bodies or Consultative Bodies to the Panchayat Samithis and Zilla Parishads;

(b) if so, when:

(c) whether due representation be given to Scheduled Castes and Scheduled Tribes and other Weaker Sections in those Bodies; and

(d) whether the Government propose to reduce the number of Samithis (not exceeding 2 Samithis) under the control of the Special Officers?

The Minister for Panchayat Raj (Sri L. Lakshmandas):

(a) No Sir.

(b) Does not arise.

(c) Does not arise.

(d) The number of Samithis under the control of the Special Officers are being reduced wherever such recommendations are received from Collectors, by appointing Additional Officers as Special Officers.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—అధ్యక్షా, యిప్పుడు ఎ.బి.సి అన్నింటికి నో అంటున్నారు. ఎన్నికలు యెప్పుడు జరుగుతాయో తెలియని పరిస్థితిలో వున్నాము ఒక డిప్యూటీ కలెక్టరు క్రింద యిప్పుడు 7, 8 పంచాయితీ సమితులు ఉన్నటువంటివి కూడా వున్నాయి మా జిల్లాలో వినుకొండలో రెండు. పల్నాడులో 3, నర్సరావుపేటలో రెండు మొత్తం 7, 8 పంచాయితీ సమితులు వరకు వున్నాయి. వారికి వున్నటువంటి అదనపు కార్యక్రమాలకు తోడు వీటి కార్యక్రమాలకు హాజరయ్యే పరిస్థితి కూడా లేదు. ఈ మధ్య ప్రభుత్వం జారీ చేసిన దానిలో నెలకు ఒకసారి సర్పంచ్‌లతో మీటింగు వేయాలని ఒకటి యిచ్చినారు ఇంతకంటే యేదైనా నలుగురు, ఐదుగురుతో ఒక బాడీని వేయడం కాని వీలైనంత త్వరలో యెన్నికలు జరపడానికి యేర్పాట్లు చేస్తారా ఈ జిల్లా ఆఫీసర్లు అనేకమంది వున్నారు కాబట్టి ఆర్.డి.ఓ. క్రిందనే 7 సమితులు పెట్టి పని జరగకుండా ఉండే బదులు, 1, 2 సమితులు పెట్టి యింకా మిగతా జిల్లా ఆఫీసర్స్‌కు అలాట్ చేసే పరిస్థితి చూస్తారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్:—అధ్యక్షా, ఆ విషయంలో కలక్టర్లకు తెలియ జేయడం జరిగింది. ఎక్కడయినా సమితులు హెచ్చు అయిపోయి కష్టంగావుంటే కలక్టరు రికమెండ్ చేస్తే స్పెషల్ ఆఫీసర్స్‌ను అప్పాయింట్ చేయడానికి కలక్టర్లకు మేము అధికారాలు యివ్వడం జరిగింది తర్వాత 3 మాసాలకు ఒకసారి మీటింగుకు సర్పంచ్‌లు అందరిని సమావేశపరచి దానిలో సర్పంచ్‌లే కాకుండా ఎం. ఎల్. ఏ లను కూడా పిలవాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. అందువల్ల ప్రస్తుతానికి కమిటీలు వేయాలనే ఆలోచన లేదు.

శ్రీమతి డి. భానుతిలకం (కొత్తపేట):—అధ్యక్షా, ఈ స్పెషల్ ఆఫీసర్స్ క్రింద ఆర్.డి.ఓ లను పెట్టి ఒక్కొక్క ఆర్.డి.ఓ. కు 5, 6 సమితులు ఎలాట్ చేసి పని చేయడం జరుగుతోంది. వారికి రెవెన్యూ పనులే కాకుండా ఇది కూడా అదనంగా భారం పడింది. ఈ రెండు పనులు మూలంగా వారు అంత సక్రమంగా నిర్వహించలేకపోతున్నారు. కనుక బి డి ఓ కు ప్రతి సమతికి పవర్ యిచ్చి నడిపించే యేర్పాట్లు చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు:—వారు చెప్పిన విధంగా కొంత ఇబ్బంది వున్నమాట వాస్తవం. జిల్లా అధికారులు అందరిని ఒక్కొక్కరినీ వేసి యీ బరువు తగ్గించాలని చూస్తున్నాము. పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తు యాక్టు యీ వేళో, రేపో చర్చలో అవి పాస్ అయిన తర్వాత అవి యెంత తొందరగా పాస్ అయితే అంత తొందరగా ఎలక్షన్స్ పెట్టడానికి కూడా గవర్నమెంటు ఆలోచిస్తోంది.

Auditing of Accounts of Panchayats Before the end of every Financial Year

25—

*7967 Q—Sri U.A. Suryanarayana Raju (Jami) :—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether the Government are aware of the fact that in the case of misappropriation of funds of the village panchayats there is delay in detecting them and the opportunity is lost to fix responsibility as the accounts of the panchayats are not immediately being audited regularly; and

(b) if so, whether the Government propose to issue orders for auditing of the accounts of the panchayats compulsorily before the end of every financial year?

Sri L. Lakshman Das :-(a) The accounts of Gram Panchayats are being audited regularly before the close of the next financial year in almost all cases except in cases where the records are filed in Courts, lost in fire and thefts and seized by Police, Anti Corruption Bureau etc., are not produced by the Sarpanchas for audit. The defaulcations, if any, are being noticed in audit. Thus there is no delay in detecting the cases of misappropriation of funds in Gram Panchayats and no opportunity is lost to fix up responsibility.

(b) Instructions have been issued to the Examiner of Local Fund and Panchayati Raj Accounts to take special steps to complete the audit of the accounts of all Gram Panchayats expeditiously. In cases of non-production of records the District Panchayat Officers were instructed to take all steps to make the records available for audit. As the audits are being conducted regularly it is not necessary to prescribe any time limit for completing the audits.

9-30 a. m. శ్రీ యు.ఎ. సూర్యనారాయణరాజు :—అధ్యక్షా, ఈ ఆడిటింగు ఆ ఫైనాన్షియల్ ఇయర్ ఎండింగులో జరగడానికి అవకాశం లేదు. కనీసం ఫైనాన్షియల్ ఇయర్ అయిన తర్వాత రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా జరగని పంచాయితీలు ప్రతి సమితిలో 40, 60 శాతం ఉంటున్నాయి. దానివల్ల రెస్పాన్సిబిలిటీ ఫిక్సు చేయడానికి అవకాశం లేకపోవడమే కాకుండా మొత్తం రికార్డులు కూడా కాలయాపన అవడం వల్ల గల్లంతు అవుతున్నాయి. కాబట్టి కనీసం మార్చి 31 తో ఆర్థిక సంవత్సరం అయిపోతే జూన్ 30 లోపల ఖచ్చితంగా ఆడిట్ జరిపి తీరాలి. అటువంటి వుత్తర్వులు జారీ చేస్తారా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—అధ్యక్షా, వెంటనే ఆడిట్ చేయాలని ఇనస్ట్రక్షన్సు గట్టిగా యివ్వడం జరిగింది. ప్రత్యేకమైన కారణాల చేతనో కోర్టులలో వుండడమో అటువంటివి ఏవో వుంటేతప్ప ఇమీడియట్‌గా ఆడిట్ జరిపిస్తున్నాము.

Misappropriation of Teaching Grants by the Management of Aided Educational Institutions at Vidyanagar and Vakadu

26—

*7626 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Education and Cultural Affairs be pleased to state:

(a) whether it is a fact that the Management of the aided educational institutions at Vidyanagar and Vakadu in Nellore district has misappropriated the teaching grants released by the Government and not paid salaries to the staff for the months of October, November and December, 1975 and till middle of January 1976:

(b) if so, the action taken by the Government in the matter; and

(c) whether the salaries to the staff of the said institutions will be disbursed by the District Educational Officer in future?

The Minister for Education (Sri M. V. Krishna Rao):—(a) No, Sir.

(b) and (c) Do not arise.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, జనవరి 16వ తేదీన అంతకు ముందు మూడు నెలల జీతం ఇచ్చింది యథార్థం. సంతకాలు ఏంటి డేటుతో పెట్టించుకుంది యదార్థం. జరిగిందేమో జరిగిపోయింది. ఇకముందు అయినా ఖచ్చితంగా నెల నెలా వాళ్లకు ముట్టేట్టు చూస్తారా?

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :— జీతాలు ఇచ్చారా అంటే ఇచ్చారని చెప్పాము. మాకు వచ్చిన రిపోర్టుబట్టి వాళ్లకు జీతాలు ఇస్తున్నారు. ఇవ్వడం లేదని కంప్లయింటు కాలేదు కదా గ్రాంట్సు రిలీజు చేస్తున్నామని చెప్పాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— జనవరి 16 వ తేదీన ఏంటి డేటుతో నాలుగు నెలల జీతాలు ఒక్క సారి ఇవ్వడం జరిగింది. అటువంటిది జరగకుండా నెల నెలా ఇప్పించండి. ఆ విధంగా ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— రిపోర్టు రాలేదు. అటువంటిది ఎవరైనా కంప్లయింటు చేస్తే మేము ఎంక్వయిరీ చేసి దాని మీద రెక్టిఫయి చేస్తాము.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— ఈ ప్రశ్నకు చీఫ్ మినిష్టరుగారు ప్రయిమినిష్టరు గారికి లెటరు వ్రాసారు. ఇంకా సెంట్రల్ గవర్నమెంటునుంచి మాకు రిప్లయి ఏమీ రాలేదు. వచ్చిన తర్వాత అప్పుడు చెకప్ చేస్తాము.

Mr. Speaker:—Answers to the remaining questions will be pleced on the Table of the House.

WRITTEN ANSWERS TO QUESTIONS STARRED

Post-Graduate Centre at Guntur

27—

*8379 Q.—Sri M. Nagi Reddy:—Will the Minister for Education and Cultural Affairs be pleased to state:

whether the Andhra University decided to accord Autonomy to Post-Graduate Centre at Guntur?

A.—

Yes, Andhra University conferred autonomy on the Post-graduate Centre at Guntur.

Appointment of More Number of Public Prosecutors

28—

*7740-C Q.—Sri Ch. Parasurama Naidu (Parvathipuram):—Will the Minister for Law be pleased to state:

(a) the number of Public Prosecutors appointed in High Court and whether it is a fact that they are not able to attend in a good number of cases of the Govt. in person;

(b) whether the Govt. will, therefore find it expedient to appoint more number of Public Prosecutors both in the interest of Govt. and also for the benefit of large number of Advocates;

(c) whether the Govt. apply the same policy for appointment of Public Prosecutors in Lower Courts also where the work very high:

(d) whether it is a fact that the remuneration given by the Govt. to the Pudlic Prosecutors, is shared between the Public Prosecutor and the three Additional Public Prosecutors, at the High Court, in the proportion of 60% for Public Prosecutors and 40% for all the additional Public Prosecutors; and

(e) whether the Govt. will be pleased to rectify this utter inequality for equal work done by almost equal cadre of legal Officers?

A.—

(a) one Public Prosecutor and three Additional Public Prosecutors. That these Prosecutors are not able to attend to a good number of cases of the Government in person, is not correct.

(b) & (c) Does not arise.

(d) The remuneration is shared between the Public Prosecutor and the three Additional Public Prosecutors in the ratio 50%; 17% 17%; 16%.

(e) As the Public Prosecutors and Additional Public Prosecutors are not of equal cadre it is not necessary to revise the percentage indicated in answer to clause (d) above.

APPOINTMENT OF PUBLIC PROSECUTORS IN THE MOFUSIL AND DIST. COURTS FOR TWO TERMS ONLY

29 -

*7740 D Q.—Sri Ch. Parasurama Naidu: —Will the Minister for Law be pleased to state:

(a) whether the Govt. have a policy of appointing Public Prosecutors in the Mofusil and Dist. Courts for two terms only each term being three years ;

(b) whether the Govt. are giving extension beyond two terms in any case or cases ;

(c) whether the Govt. Will see the propriety of not giving such extensions but allowing the benefit of these appointments to other advocates of equally good merit ; and

(d) whether the Govt. will apply the same policy to the Public Prosecutors in High Court ?

A: —

(a) No, Sir.

[b] Oy in very exceptional cases which merits such extension,

[c] Notwithstanding the answer to clause [b] all the advocate recommended in the panel of the District Collector.concerned are considered, while making appointments.

[d] Public Prosecutors in the High Court are appointed by the State Government in consultation with the Chief Justice of the High Court.

SILK-WORM INDUSTRY

30—

*7966 Q,-Sri U. A. Suryanarayana Raju: -Will the Minister for Handlooms and Textiles be pleased to state:

[a] whether it is a fact that silk-worm industry will not prosper in the areas other than those which are above 2000 feet to the sea-level ;

[b] if so, whether it is possible to raise mulberry trees and produce silk in Krishna district where temparature will be more than 112 degrees during the months of May and June ; and

[c] whether a reeling centre will be set up in Vijayanagaram taluk, Visakhapatnam district in case the progress in Krishna district is encouraging and if the ryots of the said taluk come forward to raise mulberry trees and to establish that industriy?

A.—

[a] No, Sir.

[b] Yes Sir.

[c] A reeling centre could be set up in Vijayanagaram if an acreage of 50 and above comes under mulberry cultivation in that Taluka.

WRITTEN ANSWERS TO QUESTIONS (UNSTARRED)

Shifting of Investigation Sub-divisions from Nellore.

1—

7900 Q—Sri Nallapareddi Sreenivasul Reddi :—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that two out of three investigation sub-divisions have been shifted from Nellore district;

(b) whether it is also a fact that work is suffering a lot in investigating to prepare plans and estimates for the irrigation works in Nellore district; and

(c) when will the said two investigation sub-divisions be shifted back to Nellore district?

A.—

(a) No, Sir.

(b) No.

(c) Does not arise.

Shift of Police Station at Mogullapalli of Parkala Taluk.

2—

8331 Q.—Sri D. Venkatesam:—Will the Chief Minister be please to state:

(a) whether proposals have been received from District Officials to shift the Police Station at Mogullapalli, Parkala taluk, Warangal district to Chityala;

(b) if so, is it not contrary to the orders issued in G.O. Ms. No. 798, dated 5th July, 1973; and

(c) if so, whether the proposals will be dropped in view of the said G.O.?

A.—

(a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

Deputy Directors Under Job Development Scheme.

3—

7895 Q.—Sri Nissankararao Venkataratnam:—Will the Minister for Labour be pleased to state:

(a) the number of Deputy Directors functioning under Job Development Scheme; and

(b) the nature of their duties and their jurisdiction?

A.—

(a) Two.

(b) 1. To study the Industrial structure of the area and collect detailed information on the Employment, Occupation-wise.

2. To assess of consultation with the planners and Industrialists, the future manpower requirements in the area for the proposed Industrial Development.

3. To study the availability of the manpower, skill-wise with the help of the information collected under the Employment Mark Information and through personal contacts with the authorities Educational and Training institutions in those areas.

4. To contact the employers present and prospective, periodically and keep abreast of their requierments.

5. To maintain close liaison between the employers and the employment Exchanges in the area to co-relate the sponsoring work by the Exehanges with the requirements of the Industrialists in the area.

6. To sugget periodically to the concerned authorities with regard to the introduction of new trades or for providing some specialised training or re-training facilities.

Jurisdiction and Districts.

1. Deputy Director (Job Development) Visakhapatnam—Srikakulam, Vizag and East Godavari.

2. Deputy Director (Job Development) Kothagudem—Adilabad, Karimnagar, Warangal and Khammam.

Occupation of Burial grounds, etc., in Reddipalem of Nellore District by the Landed Rich Ryots.

4—

7738 Q.—Sri Nallapareddi Sreenivasul reddi:—Will the Minister for Revenue be pleased to state:

(a) whether the landed rich ryots have occupied the burial grounds, donkas, village site parambokes, grazing porambokes and other communal lands in Reddipalem bit II revenue village in Nellore district; and

(b) if so, the action taken by the Revenue department in the matter?

A.—

(a) No. Sir.

(b) Does not arise.

Scarcity of Drinking Water in Kalavakonda Harijanawada of Nellore District.

5—

8118 Q.—Sri Nallapareddi Sreenivasulreddi :— Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether there is acute scarcity of drinking water in Kalavakonda Harijanawada of Nellore District:

(b) if so, the action taken to solve the problem of drinking water; and

(c) whether bore wells will be sunk in Kalavakonda Harijanawada?

A.—

(a) No, Sir.

(b) and (c): Does not arise and also there is no proposal for providing bore well in Kavalakonda Harijanawada as there is remote chance of tapping potable water due to nature of soil within the village limit.

Supply of Electricity to Chinagantyada, Gonthinavanipalem of Visakhapatnam Taluk.

6—

8065 Q.—Sri P. Sanyasi Rao:—Will the Minister for Power be pleased to state:

(a) whether estimates have been prepared for the supply of electricity to the villages of Chinagantyada, Gonthinavanipalem of Visakhapatnam taluk;

(b) whether funds have been allotted under the six point formula for the supply of electricity to those villages; and

(c) the time by which the electricity will be supplied?

A.—

(a) Yes. Sir.

(b) These two villages are included in the proposal of 1976–77 under Special Central Assistance funds, tentatively finalised in the Coastal Andhra Development Board meeting held on 23rd and 24th March, 1976.

(c) The works will be taken up soon after getting clearance from the Planning Commission for the year 1976–77 Programme and release of funds.

Shifting of Travellers Bungalow in Dhone

7—

8055 Q.—Sri M Seshanna :—Will the Minister for Public Works Department be pleased to state:

(a) whether there is any proposal to shift the present Travellers Bungalow to some other place in Dhone, Kurnool district;

(b) if so, the place to which the same will be shifted; and

(c) the expenditure that will be incurred on the same?

A.—

(a) There is no Travellers Bunaglow belonging to (R & B.) Department at present at Dhone. Kurnool district.

(b) and (c): Do not arise.

Widening of Kalingapatnam-Srikakulam-Parvathipuram Road.

8—

8076 A.—Sri V. Narasimha Rao :—Will the Minister for Public Works Department be pleased to state:

(a) whether it is a fact that an amount of Rs. 16.50 lakhs was sanctioned for widening the Kalingapatnam-Srikakulam-Parvathipuram road, via., Amadalavalasa;

(b) if so, whether the widening and strengthening of weak and narrow culverts work was completed from Kalingapatnam to Parvathipuram road; and

(c) if not, the reasons thereon?

A.—

(a) During 1972, the Government sanctioned an estimate for Rs. 15.05 lakhs for carrying out improvements to Srikakulam-Palakonda road from KM 40.00 to KM 61.00. It was technically sanctioned for Rs. 16.50 lakhs. The work did not provide for widening of the entire Kalingapatnam-Srikakulam-Parvathipuram road but only a portion of the road between Amadalavalasa and Palakonda.

(b) and (c): The work consisting of widening the carriage way to 18 feet width and widening and reconstruction of sixty-two weak and narrow culverts was taken up and completed by end of August, 1974.

Road bridge at Railway Road Crossing in Amadalavalasa.

9—

8077 Q.—Sri V. Narasimha Rao :—Will the Minister for Public Works Department be pleased to state :

(a) whether there is any proposal before the Government to construct a road bridge at Railway Road Crossing in Amadalavalasa, Srikakulam district;

(b) if so, the estimated amount therefor and when the work is proposed to be taken up;

(c) whether it is a fact that in case half of the estimated amount is borne by the State Government, the Central Government would construct the bridge bearing the rest of the cost:

(d) if so, the reason for delay on the part of the State Government; and

(e) whether the Government will at least realise the need for the construction of a Railway Road Bridge at Amadalavalasa and take up the same?

A.—

(a) Yes, Sir.

(b) Rs. 25.754 lakhs. Tenders will be called for and the work will be taken up after the tender is settled.

(c) The work was already approved. The State will bear Rs. 15.668 lakhs and the balance of Rs 10.086 lakhs will be debited to Railway Safety Works Fund.

(d) The work was sanctioned at the end of December, 1975 only and a sum of Rs. 31,296 was already spent on the work during 1975-76.

(e) Does not arise.

Wet cultivation under the Kaniti Tank.

10—

7877 Q.—Sri P. Sanyasi Rao :—Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) the extent of wet cultivation under the Kaniti tank of Visakhapatnam taluk;

(b) whether it is a fact that breaches occurred to the said tank due to heavy rains during the year 1975; and whether they have been repaired; and

(c) the reason why the Government have not paid any attention towards it though the ryots are incuring losses due to non-availability of water to the entire land for want of repairs to the canal (Pedda-kalva) under the said tank?

A.—

(a) The extent of wet cultivation under the Kaniti tank of Visakhapatnam taluk is 898 acres.

(b) No breaches have occurred to the tank during 1975 except some holes formed to the tank during heavy rains in October, 1975 and they were effectively closed to avert breaches or further damage.

(c) The ordinary repairs could not be carried out due to early rains in the last year and due to opening of the canals for irrigation. The repairs are being carried out during this year.

Children's Home at Kota, Nellore district.

11—

7853 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Women's Welfare be pleased to state:

(a) whether there is any proposal to start a Children's Home at Kota in Nellore district; and

(b) if so, when will the proposal materialise?

A.—

(a) No, Sir.

(b) Does not arise..

Stitching of Garments to the inmates of State Home, Kurnool.

12—

8030 Q.—Sri P.V. Ramana:—Will the Minister for Woman Welfare be pleased to state:

(a) how much cloth was given by Reclamation Officer of the State Home, Kurnool for stitching of garments in the years 1973, 1974 and 1975:

(b) how much of the cloth has been converted into garments; and

(c) how much amount was paid to the inmates regarding stitching charges for the years mentioned in column (a) above?

A.—

(a) During the years 1973 and 1974, no cloth was supplied. During 1975, 4,610-60 metres of cloth was supplied.

(b) 3,571-75 metres.

(c) Rs. 4,508.25,

Proposal to organise a Fishermen's Co-operative Society at Chennur in Gudur Taluk.

13—

8113 Q.—Sri Nallapareddi Srinivasul Reddi :—Will the Minister for Fisheries be pleased to state:

(a) whether there is any proposal to organise a Fishermen's Co-operative Society exclusively for the Girijans at Chennur in Gudur taluk of Nellore district;

(b) if so, when will the proposal materialise;

(c) if not, whether the Girijans of Chennur will be admitted as members of the existing Fishermen's Co-operative Society at Chennur; and

(d) if so, when?

A.—

(a) No, Sir. Registration of separate Society for Girijans is not possible as the viability of the existing Fishermen Co operative Society at Chennur would be jeopardised.

(b) Does not arise.

(c) 18 Girijan members were admitted in the Fishermen Co-operative Society at Chennur and further admission is not possible as there is only one tank in the area of operations of the society.

(d) Does not arise in view of the reply given to clause (c)

Poultry Marketing Sub-centre at Kota under Six Point Formula

14—

7946 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Animal Husbandry be pleased to state:

(a) whether the State Government have approved the alternate proposal for 1974-75 to start a Poultry Marketing Sub-centre at Kota in Nellore district under Six Point Formula;

(b) if so, when will the Poultry Marketing Sub-centre be started at Kota;

(c) when will the construction of building for the Poultry Marketing Sub-centre at Kota be started and completed; and

(d) what are the details of the scheme?

A.

(a) No, Sir.

(b), (c) and (d): Does not arise.

Animal Bye-product and Carcass Centre at Vijayanagaram.

15—

8103 Q.—Sri U.A. Suryanarayana Raju:—Will the Minister for Animal Husbandry be pleased to state:

(a) whether there any proposals to establish an Animal Bye-product Centre and Carcass Centre at Vijayanagaram; and

(b) if not, whether the Government consider establishing such certres in the Vth Plan period in view of location of Andhra Pradesh Tanners Limited in Vijayanagaram and also considering the importance of Vijayanagaram in this industry?

A.—

(a) No, Sir.

(b) No, Sir.

Condolence Motion

re: Demise of Sri Pulupula Venkata Sivaiah, former M. L. A.

Sri J. Vengala Rao :—Sir, I beg to move—"This House places on record its deep sense of sorrow at the demise of Sri Pulupula Venkata Sivaiah, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the breaved family."

Mr. Speaker:—Motion moved.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, మన శాసన సభలో రెండు సార్లు వినుకొండ నియోజక వర్గం నుంచి ఎన్నికై ఇక్కడ శాసన సభ్యుడుగా ఉన్నటు

వంటి శ్రీ పులుపుల వెంకట శివయ్యగారు కొన్నాళ్ళ క్రితమే రష్యాకు వైద్య సహాయం నిమిత్తం వెళ్లారు. వారు మరణించడం జరిగింది. ఇది మనకందరికి విచారకరమైన విషయం. వారు 1930 లో జైలుకు వెళ్లారు. పూర్వం నుంచి కూడా దేశ భక్తులుగా ఉండి స్వాతంత్ర్య సమర యోధులుగా ఉన్నటువంటి వారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతలలో ఒకరు, బాగా చదువుకున్నటువంటి వారు, బెనారస్ హిందూ యూనివర్సిటీలో ఎమ్. ఎస్సి. డిగ్రీ తీసుకుని కవిగా, వక్తగా మంచి పేరు పొందారు. వినుకొండలో జన్మించి వినుకొండ తాలూకా ప్రాంతంలో ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు కార్యక్రమాలలో బాగా పాల్గొన్న ప్రముఖులు. వారు చనిపోవడం చాలా విచారకరమైన విషయం. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తూ నేను తీర్మానం ప్రతిపాదిస్తున్నాను

శ్రీ వి. శ్రీకృష్ణ :— స్పీకర్ సర్. శ్రీ శివయ్యగారు విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం ప్రారంభించారు 1931 లోనే సాల్టు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్లారు. తర్వాత బెనారసు వెళ్ళిన తర్వాత కమ్యూనిస్టు పార్టీతో సంబంధం కలగడం, కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కావడం, కాలేజీలో విద్యార్థులుగా ఉన్న మాబోటి వారిని కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షించడానికి కృషి చేసారు. ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత ఆయన రెండుసార్లు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శాసన సభ్యుడుగా ఎన్నిక కావడం, తర్వాత మన శాసన సభలో 62 నుంచి 67 వరకు సభ్యుడుగా ఎన్నిక అవడం జరిగింది. 1944-45 ప్రాంతంలోనే పల్నాడు చరిత్ర గురించి ఆంధ్ర దేశంలో చాలా పేరు మోగినటువంటి గేయాన్ని పలనాడు వెలలేని మాగాణిరా అనే గేయాన్ని వ్రాసారు సిద్ధాంతాలలో చాలా పరిజ్ఞానం ఉన్నవారు. రాజకీయంగా చాలా అనుభవం కలవారు ప్రజాఉద్యమ నిర్మాణంలో చాలా ప్రముఖంగా పాల్గొన్నటువంటి వ్యక్తి. ఇటీవలనే తామ్రపత్రాన్ని కూడా స్వీకరించారు వారి మరణం ముఖ్యంగా కమ్యూనిస్టు ఉద్యమానికి ఇతర ప్రజా ఉద్యమాలకు చాలా నష్టం. ఆయనకు రెండు సార్లు తీవ్రమైనటువంటి గుండె జబ్బు రావడం జరిగింది. మాస్కోలో వైద్య సౌకర్యం పొందడానికి 10వ తేదీన వెళ్లారు. ముందు కొంత అక్కడక్కడా చూపించి వైద్యం చేద్దాం అనుకుంటుండగానే అక్కడే స్ట్రెయినుకు తట్టుకోలేక హార్టు ఎటాకు వచ్చి ఆయన అక్కడే చనిపోవడం జరిగింది. ఆంధ్ర దేశంలో జాతీయ ఉద్యమంలో ఇతర అభ్యుదయ ఉద్యమాలలో రచయితల ఉద్యమాలలో, అలాగే మన శాసన సభలోను, కమ్యూనిస్టు ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ వ్యక్తి. ఆయన మరణం ద్వారా ఈ ఉద్యమాలకు చాలా నష్టం కలిగిందని చెప్పి. ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. పరసురామనాయుడు (పార్వతీపురం) :—అధ్యక్షా, ప్రజా ఉద్యమంలో పాల్గొని దేశ సేవా కార్యక్రమాలలో ఆరితేరినటువంటి వారి మరణం దేశం ముందడుగుకు కొంత నష్టం కలిగిస్తుంది. అటువంటి వారు చనిపోయిన సందర్భంలో వారి ఆశయాలను మనం తెలుసుకుని ఆశయబద్ధంగా మనం వ్యవహరించడం అనేది ఒక ఉత్తమ ఆశయం. ముఖ్యమంత్రిగారు, అపోజిషన్ లీడరు గారు కూడా తెలియజేసినటువంటి సానుభూతితో నేను నా పార్టీ పూర్తిగా ఏకీభవించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగిదాసు (కొల్లాపూర్) :— అధ్యక్షా, కీ. శే. శివయ్యగారు 1962 లో ఇక్కడ కమ్యూనిస్టు శాసన సభ్యుడుగా ఉన్నప్పుడు నేను కూడా కాంగ్రెసు శాసన సభ్యుడుగా ఉన్నాను, అప్పుడు వారు తమ పాత్రను ఏరకంగా ఉత్తమంగా నిర్వహిస్తూ ఉండే వారో నాకు తెలుసు. ఏ విషయంలో అయినా తుణ్ణంగా చర్చలో పాల్గొని వారి వివేకాన్ని వెల్లడిస్తూ ఉండేవారు. వారు ఈ రోజు అకాల మరణానికి గురి కావడం మాకెంతవరకు చాలా సంతాపమైన విషయం. ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని హృదయ పూర్వకంగా బలపరుస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా పక్షాన, నా గ్రూపు పక్షాన సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఒక విజ్ఞాన ఖని ఒక విజ్ఞానవేత్త శివయ్యగారు స్వాతంత్ర ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నటువంటి వ్యక్తి. అటువంటి వ్యక్తి మరణం తీరని లోటు. వారి మరణానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి అందచేస్తున్నాను.

9.40 a.m. Sri A. Sriramulu (Eluru) :—Whilc expressing my deep sense of sorrow for thn demise of Sri P. Venkata Sivaiah, I fully share the sentiments expressed by the Chief Minister and other Members. I sincerely support the resolution.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా శివయ్యగారి విషయంలో నేను విన్నాను గాని ఎప్పుడూ ఆయనను చూడలేదు. ఒకప్పుడు ఈ అసెంబ్లీ మెంబర్ గా ఉండి గట్టిగా పని చేసిన వారు. ఈనాడు ముఖ్యమంత్రి, శ్రీ వెంగళరావుగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ నా వైపు నుంచి, నా పార్టీ తరఫు నుంచి వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— అధ్యక్షా మహాశయా, ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానం పులుపుల వెంకట శివయ్యగారి మరణానికి నేను కూడ నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను. శివయ్యగారు 30 సంవత్సరాల బట్టి నాకు తెలుసు. ఆంధ్రలో పేద ప్రజానీకం మధ్య తన యుక్త వయస్సు

దాటిన తోడనే ప్రవేశించి రాజకీయాలలో సతమతమైనటువంటి కార్యకర్త. అతడు జీవితాన్ని త్యాగం చేసి అనేక కష్టాలు భరించిన వ్యక్తి. నాకు చిరకాలమైన మిత్రుడు. బహుకొద్ది మంది అటువంటి వ్యక్తులు ఈ నాడు ఆంధ్రప్రదేశ్‌లో ఉండడం తటస్థిస్తున్నదని నేను తలస్తూ ఉన్నాను. ఏ మనిషికి కూడా మరణం తప్పదు. చనిపోయినవారు తమ జీవితంలో యితర ప్రజలకు కొన్ని ఆదర్శాలను విడిచి పెడతారు. అందువల్ల ఈ కాలంలో జీవిస్తున్నటువంటి మనం అటువంటి ప్రజాసేవకుల నుండి కొన్ని పాఠాలను అమలు పెట్టవలసి ఉంటుందని నేను భావిస్తున్నాను. వెంకటశివయ్య గారు మాస్కోలో మరణించారు. అయన సోవియట్ యూనియన్ నుంచి కొన్ని విషయాలు నేర్చుకొన్నారు. సోవియట్ విప్లవం ప్రపంచానికి ఆదర్శంగా ఉన్నదని అనుకొన్నటువంటి వ్యక్తులు చాలామంది ఉన్నారు. అయితే కాలం మారిపోతూ యున్నది. చిన్న వయస్సులో ఏ దేశాన్ని అయితే తాను విశ్వసించి ఏ దేశ సూత్రాలు మానవాళికి అనుకూలం అనుకొన్నాడో అక్కడే ఆయన మరణించడం జరిగింది. శివయ్యగారు పెద్ద వృద్ధుడు కాదు. 66 సంవత్సరాలు. నా ఆలోచనలో ఆయన చిన్న వయస్సులోనే. 10 సంవత్సరాల క్రితమే వృద్ధుడైపోయాడు. రాజకీయాలు పదవుల మీద ఆధారపడివాయి. రాజకీయాలలో మానవత్వం పోయింది. రాజకీయాలలో రాను రాను, ఏదైతే విశ్వసిస్తున్నామో వాటిలో అవకాశవాదం ప్రబలిపోయింది. చాల విపరీతమైన మనో వేదనపడిన వ్యక్తి అని భావిస్తున్నాను ఆయన నాకు నాలుగు శతాబ్దాలుగా తెలుసు. ఆయన మనో భావం నాకు తెలుసు. చాల విషయాలలో కలిసి పని చేశాము. సంకుచితత్వం, అవకాశ వాదం పోగొట్టడం గురించి పోరాడిన వాడు. పోరాటం మంచిదికాదు అని నమ్మిన వ్యక్తి. ఎందుకేతనంటే ఒక్కళ్ళం పోరాడలేము. ప్రవాహంలో కొట్టుకుపోవాలి. లేక నిస్సబ్దతగా ఉండాలి అని నమ్మేవాడు. అటువంటి మిత్రుడు శివయ్యగారిని పోగొట్టుకోవడం విచారకరమైన విషయం. చనిపోయిన తరువాత వారిని గొప్పవాళ్ళుగా భావిస్తున్నాము. బ్రతికి ఉన్నపడు పెత్తనం చేస్తూ ఉంటాము. వాళ్లు జీవితంలో అనుభవాలను వక్రపరచి చెవుతాము. ఇవుడు శివయ్యగారి గురించి ఎవరూ బేదాభిప్రాయం చెప్పేవారు ఉండరు. ఏ పార్టీ ఏ సిద్ధాంతం అనే వ్యవహారం కాదు. ఏ పార్టీ ఏ సిద్ధాంతం అయినప్పటికి కలుషితాన్ని ఎదుర్కొనడంలోనే యున్నది. ఏ పార్టీలోని మనిషి అయినా, ఏ సిద్ధాంతాల క్రింద మనిషి అయినా ఆ కాలాన్ని, పరిస్థితులను గుర్తులో పెట్టుకొని మానవుని యొక్క ఉన్నతమైన లక్ష్యంకొరకు పోరాడడానికి అంకితం చేసుకొన్నాడు. ఈ నాడు మృత వీరుని గురించి తలచుకొన్నప్పుడు మన జీవితం సాఫల్యం చేసుకొన్నవారం అవుతాము. శివయ్యగారి జీవితం మంచి తగు పాటాన్ని, తగు ఆదర్శాన్ని నేర్చుకోవలసి ఉంటుంది. ఆయన గురించి కొద్ది మాటలు చెప్పి నా యొక్క సంతాపాన్ని ప్రకటించే అవకాశము కలుగజేసినందుకు కృతజ్ఞత తెలుపుకుంటూ కూర్చుంటున్నాను.

Mr. Speaker.—I fully associate with the sentiments expresed by the Leader of the House and Members, on the demise of Sri P. Venkata Sivaiah. a former Member of the Andhra Pradesh Legislative Assembly. As a mark of respect to the departed soul, let us stand and observe 2 minutes silence.

I put the motion to vote.

The question is .—

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Pulupula Venkata Sivaiah' a former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted NEM CON all the members standing

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

Re: Huge stocks of un sold-high yielding varieties of paddy with the Agriculturists in Nellore District.

Sri. N. Srinivasul Reddy.—I am calling the attention of the Hon'ble Minister.

The Minister for Municipal Administrations (Sri Ch. Subbarayudu):—The Food Corporation of India had opened, 21 purchase centres in Nellore District between October, 1975 and March, 1976. The centres opened in Gudur taluk were two-one at Gudur and another at Kota. The total quantity of paddy offered by the cultivators both under price support and producers' levy at the centres was 2,920 tonnes. Paddy offered at Gudur was only 6 tonnes Ratna & 37 tonnes (Molagolukulu) Paddy offered at Kota was 69 tonnes (Molagolukulu). Since the response from the cultivators was not encouraging, the Food Corporation of India had to close down 14 purchase centres in consultation with the Civil Supplies authorities of Nellore district. The Food Corporation of India accepted whatever varieties were offered. The stocks offered by cultivators were mostly C.O.-29, I.R.-20 & I. R.-8 apart from Molagolukulu. The Food Corporation of India never refused to accept any stocks offered by agriculturists. The Food Corporation of India is even now prepared to open centres wherever required, if the cultivators want to offer their stocks.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, మొలగొలుకులు గాని, హైబ్రీడింగ్ వెరైటీస్, ఐ.ఆర్. 20 గాని, రైతు ఎఫ్.సి.ఐ. వారి సెంటర్ ఉండే చోటుకు రైతు తోలుకొనిపోయి అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.

అక్కడకు తీసుకుపోయిన తరువాత క్వాలిటి బాగా లేదనో మరోవిధంగానో అవి తీసుకోడానికి నిరాకరించడం, లేక చాల తక్కువ ధరకు అడగడం జరుగుతున్నది. 15,20 మైళ్ళు తోలుకుపోయి యిస్తే నిరాకరించిన సందర్భాలే ఎక్కువ ఉన్నాయి. నెల్లూరుజిల్లా, కొత్తపాలెం గ్రామంలో ఐ. ఆర్. 20 నాలుగువేల పుట్లు పండినా కొనకుండా నిలచిపోయినాయి. ఇది యదార్థమైన విషయం. కొనడానికి నిరాకరించినప్పుడు వారు ఎక్కడికి తీసుకువెళ్ళాలో అర్థం కాని పరిస్థితి వచ్చినది. వెంటనే చర్య తీసుకోకపోతే అమ్ముకోడానికి అవకాశం లేకపోతే ఏమి చేయాలో అర్థంకాని పరిస్థితి వస్తున్నది. ఒక్క నెల్లూరు జిల్లాకు సంబంధించిన సమస్య కాదు. రాష్ట్రానికి సంబంధించిన సమస్య. మొలకొలుకులు వేసుకొన్నారు. కొన్ని వేల పుట్లు మిగిలినాయి. తక్షణం ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో పూర్తి వివరములతో ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—ఒక నెల్లూరు జిల్లాలోనే కాదు, ఇతర జిల్లాలలో కూడా, ఏర్పాటు చేసిన పర్చేజింగ్ సెంటర్లు స్టాక్స్ రాని కారణంచేత క్లోజ్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు ఒక గ్రామం గురించి చెప్పారు. మొలకొలుకులైనా అధికదిగుబడిఇచ్చే వెరైటీలైనా, ఏదైనా స్పెసిఫికేషన్స్ ప్రకారం ఉండవలసి ఉంది. స్పెసిఫికేషన్స్ ప్రకారం లేనప్పుడు, భారత ప్రభుత్వం ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం కట్స్ విధించడం ఉంటుంది. ఇది దేశం మొత్తానికి ఏర్పాటు చేసిన పద్ధతి. ఇప్పుడైనా ఏ గ్రామాలలోనైనా స్పెసిఫికేషన్స్ ప్రకారం తీసుకోడం జరుగుతుంది ఆఫర్స్ ఉంటే. ఏ గ్రామంలోనైనా ఆ విధంగా తీసుకోడానికి ఏర్పాట్లు చేస్తానని మనవిచేస్తున్నాను. 9-50 a.m.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నేను ఇచ్చిన మోషనులోనే గ్రామ పేరు చెప్పాను. ఉదాహరణగా చెప్పాను. అక్కడ నాలుగు వేలుపుట్లు ఉన్నాయి ఇప్పుడైనా అధికారులు ఆ గ్రామానికి వెళ్ళి రైతులకు గైడెన్స్ ఇచ్చి ఎట్లా అమ్ముకోవాలో తెలియచేయకపోతే చాలా దురదృష్టకరమైన సంఘటనలు జరుగుతున్నాయి, వెంటనే చర్య తీసుకుంటారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—నాలుగు వేలే కాదు, ఎన్ని వేల టన్నులు ఉన్నా తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాం—తప్పకుండా.

(2) Insufficient number of admissions in Junior Colleges and Degree Colleges in the state.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—కాలేజి ఎడ్మిషన్లకు సంబంధించి మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

The Minister for Education (Sri M. V. Krishna Rao):— It has been observed that during thepast few years, a number of colleges have been opened but the strength of the students in certain

Government and Private Colleges (both Degree and Junior) has been very low. Most of these Colleges have not fulfilled the Conditions stipulated at the time of their starting. The poor results of S.S.C and Intermediate Examinations of March, 1976 also have aggravated the situation. This necessitated a rational re-allocation of these Colleges to ensure maximum use of these institutions without any extra expenditure.

2. Having regard to the strength of the students, proximity to the near by Colleges in the local areas and fulfilment of the conditions imposed at the time of strength, the position with regard to all the Colleges existing has been carefully reviewed and it has been found that certain institutions could be closed or de-recognised or aid stopped The matter is under active consideration as to how best this can be done without much inconvenience to all concerned.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఈ సంవత్సరం ఎస్, ఎస్. సి, లోను ఇంటర్మీడియట్ లోను ఫలితాలు చాలా పూర్ గా వచ్చాయి. 5 శాతం మార్కులు చేర్చి మోడరేషన్ ఇవ్వడానికి కాబినెట్ ఒప్పుకున్నప్పటికి చాలా తక్కువ మందే పాసైనారు. అందుకు కళాశాలల్లో చేరిన వారి సంఖ్య చాలా తగ్గిపోయింది. అటువంటి పరిస్థితులలో ఈ సంవత్సరం కాలేజీలను క్లోజ్ చేస్తే, సెప్టెంబరులో పాసైన వారికి వచ్చే సంవత్సరం పాసయేవారికి చాలా కష్టం అవుతుంది. త్వరపడి రాష్ట్రంలో కళాశాలలు మూసివేయకుండా ఉంటే బాగుంటుందేమో ఆలోచిస్తారా? ఫలితాలు ఇంత పూర్ గా ఉండడానికి కారణాలు ఏమిటో ఒక కమిటీ వేసి విచారించి స్టాండర్డ్స్ మెయింటేన్ చేయడానికి చర్య తీసుకునే ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎమ్, వి. కృష్ణారావు :—కాలేజిలలో స్ట్రెంగ్త్ చాలా తక్కువగా ఉంది, ఒక కాలేజిలో 11 మందే ఉన్నారు ఈ సంవత్సరమైనా స్ట్రెంగ్త్ పెరుగుతుందేమో అనే ఉద్దేశంతో కొంత చూడడం జరిగింది. కొన్ని కాలేజిలలో 10 మంది కంటె ఎడ్మిట్ కాలేదు. కొన్ని చోట్ల మెరుగైనది. పరిస్థితిని రివ్యూ చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా దగ్గర కాలేజిలలో ఎడ్మిషన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం. 11 మంది ఉంటే కంటిన్యూ చేయడం ఉండదు, తగినంతమంది ఉంటే తప్పకుండా కంటిన్యూ చేస్తాం.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఫలితాలు పూర్ గా ఉండడానికి కారణాలు కమిటీ వేసి విచారణ చేస్తారా? ఇకముందు ఇటువంటి పూర్ రిజల్ట్స్ రాకుండా చేస్తారా? డిటెన్షన్ పద్ధతి ప్రవేశ పెట్టబోతున్నామని మంత్రిగారు అన్నట్లు హిందూ పత్రిక ఫ్రంట్ పేజిలో చూసాము. అటువంటి నిర్ణయం తీసుకున్నారా?

శ్రీ యం. వి. కృష్ణారావు :—ఈ సంవత్సరం స్ట్రెంగ్త్ మీద కాలేజీలు మూసివేయాలని కాదు. క్రితం సంవత్సరం స్ట్రెంగ్త్ మీదనే అటువంటి ఆలోచన చేయడం జరిగింది. స్టూడెంట్స్ ఎన్రోల్ మెంట్ కూడా గత సంవత్సరం బట్టే

చెప్పాం. గత సంవత్సరమే తక్కువ. ఈ సంవత్సరం ఇంకా తక్కువ. మోడరేషన్ ఐన తరువాత కొంత పెరుగు వచ్చును. ఫలితాలు ఇట్లా ఉండడం గురించి పరిశీలన చేస్తున్నాం. ఏ విధంగా ప్రమాణాలు పెంచాలనే దానిపై కార్యక్రమాలు తీసుకుంటున్నాము. మరొకసారి స్టేటుమెంటు ద్వారా సభవారికి ఈ విషయాలు తెలియచేస్తాను.

ANNOUNCEMENT RE PANEL OF CHAIRMEN

Mr. Speaker —I am to announce to the House that I have nominated t following members to the panel of chairmen for the seventh session

1. Smt. T.E.S. Ananda Bai
2. Sri Gamago
3. ,, Y. Venkat Rao
4. ,, N. Venkata Ratnam
5. ,, M. Nagi Reddy
6. Dr. B. Kalavathi

PAPERS LAID ON THE TABLE

Annual Administration Report of the A. P. Khadi and Village Industries Board for the year 1974-75

The Minister for Finance (Sri P. Ranga Reddy) (On behalf of the minister for Industries): —

I beg to lay on the Table a copy of the Annual Administration Report of the Andhra Pradesh Khadi and Village Industries Board for the year 1974-75 under sub-section (2) of Section 22 of the Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958.

G. O. Ms. No. 524 LE & TE Dated 27-5-1976.

The Minister for Labour (Sri T. Anjaiah).—I beg to lay on the Table a copy of the G. O. Ms. No. 524 LB & TE dated 27-5-1976 published in an extraordinary issue of Andhra Pradesh Gazette dated 28th May, 1976 as required under sub-section (4) of section 38 of the Industrial Disputes Act, 1947.

Mr. Speaker.—Papers laid on the Table.

PAPER PLACED ON THE TABLE

Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 17th July, 1976.

Sri J. Vengal Rao.—I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 17th July, 1976.

Mr. Speaker.—Paper placed on the Table.

Report of the decisions of the Business Advisory Committee taken at its meeting held on 17th July, 1976.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 17th July, 1976 in regard to Business to be transacted in the Assembly.

19-7-1976 (Monday)	1. The Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1975 (as reported by the Joint Select Committee) (Continues)
20-7-1976 (Tuesday) 21-7-1976 (Wednesday	2. The Andhra Pradesh Panchayats Samithis and Zilla Parishads (Amendment) Btll, 1975. (As reported by the Joint Select Committee).
22-7-1976 (Thursday)	1. The Andhra Pradesh State Aid to Industries Bill, 1975.
	2. The Andhra Pradesh Prevention of Begging Bill, 1974.
	3. Short Discussion on the recent breach in Godavari Anicut in Dowleshwaram
23-7-1976 (Friday)	1. The Andhra Pradesh Agricultural University (Second Amendment) Bill, 1976.
	2. The Andhra Pradesh University Acts (Supplementary) Amendment Bill, 1976.
	3. The Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1976.
	4. Private Members Business.
24-7-1976 (aturday)	No Sitting
25-7-1976 (Sunday)	Holiday

Government Bills

The A. P. Slum Improvement (Acquisition of Land) Amendment Bill, 1976.

Sri P. Ranga Reddi:- I beg to move for leave to introduce the Andhra Pradesh Slum Improvement (Acquisition of Land) Amendment Bill, 1976.

Mr. Speaker:- Motion moved.

The question is :

That leave be granted to introduce the Andhra Pradesh Slum Improvement (Acqusition of Land) Amendment Bill, 1976.

The motion was adopted, and the Bill was introduced.

The A.P. Agricultural University (Second Amenment) Bill, 1976

Sri J. Chokka Rao:— I beg to move for leave to introduce the Andhra Pradesh Agricultural University (Second Amendment) Bill, 1976.

Mr. Speaker:- Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Agricultural University (Second Amendment) Bill, 1976."

The Motion was adopted, and the Bill was introduced.

The A. P. Gram Panchayats (Second Amendment) Bill, 1976.

Sri L. Lakshmandas:- I beg to move for leave to introduce the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1976.

Mr. Speaker :- Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1976."

The motion was adopted, and the Bill was introduced.

A. P. University Acts (Supplementary) Amendment Bill, 1976,

Sri M. V. Krishna Rao:- I beg to move for leave to introduce the Andhra Pradesh University Acts (Supplementary) Amendment Bill, 1976.

Mr. Speaker:- Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh University Acts (Supplementry) Amendment Bill, 1976".

The motion was adopted, and the Bill was introduced.

THE A. P. GRAM PANCAHYATS (AMENDMENT) BILL, 1975 (AS REPORTED BY THE JOINT SELECT COMMITTEE

The A. P. Panchayat Samithis and Zilla Parishads (Amendment)

Bill 1975 (as reported by the Joint Select Committee)

Sri L. Lakhmandas:- I beg to move that the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1975 (as reported by the Joint Select Committee) be taken into consideration.

Mr. Speaker: Motion moved.

Now both the Bills on the Agenda for consideration would be taken up together. Voting will come latter.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- రెండు బిల్లులు కలిపి చర్చించడం కష్టంగా ఉంటుంది. రిపోర్టు మాకు ఈ రోజు ఇచ్చారు. టైం లేదనుకుంటాను. ఒకటి తరువాత మరొకటి చర్చిస్తారని అనుకున్నాం.

Mr. Speaker :— I think you were a party to the decision taken in the Business Advisory Committee that it wlll be convenient to discuss them together. That is why they have come up together. Two days for discussion and third day for amendments.

శ్రీ సి.వి.కె. రావు:- రెండు బిల్లులు కలిపి చర్చించి ని పై నిర్ణయాలు తీసుకోడం మన రూల్సుకు విరుద్ధం. రాజ్యాంగానికి విరుద్ధం. మొత్తం ఎజెండాను ఒకసారి ఎందుకు డిస్కస్ చేయకూడదు? దేనికి ఎంత టైం అనేది అప్పుడు నిర్ణయించండి కావాలంటే ఓటింగ్ తీసుకోవచ్చును

Mr. Speaker:— This is not the stage on which I can discuss this matter. This matter has already been decided by the Business Advisory Committee and the decisions of the Committee have been placed on the Table and it means that the House has agreed.

Sri C.V.K. Rao:— It is not a sacred bodv over the entire Legislature, Sir.

Mr. Speaker:—Nor are you.

Sri C.V.K. Rao:— The Business Advisory Committee is a creation of this House. We are already experiencing enough handicaps outside. In this House we have certain principles, Sir. I think the matter has to be..

10-00 a.m. శ్రీ వి. శ్రీకృష్ణ:—బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ డెసిషన్స్ ఇక్కడ రాటిఫై అయినవి కదా. రాటిఫై అయిన తరువాత ఇక్కడ కామెంట్స్ అనవసరం.

Mr. Speaker :- That is what I said. It was decided already and announced.

Sri C. V. K. Rao.:- Are we denied any democratic way o xpression?

Mr. Speaker:— Democracy does not mean accepting what Mr. C. V. K. Rao says. Mr. Rao you are trying to tell me that I must act domocratically. You must try to understand that democracy means decision by a majority. You are the only member who has taken objection to that decision.

Sri C.V.K. Rao:—The other side also must be given a chance, Sir.

Mr. Speaker :—Will you please resume your seat?

Sri C.V.K. Rao:— I am not resuming. I have to protest againat it.

Mr. Speaker:—I have no objection.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్:—అధ్యక్షా, చాల ముఖ్యమైనవి, విప్లవాత్మకమైనవి రెండు శాసనాలు ఈ వేళ ఇక్కడ ప్రవేశ పెట్టే అవకాశం, అదృష్టం నాకు కలిగినందుకు ఎంతో ఆనందముగా ఉంది. మన అందరికు తెలుసును. స్వరాజ్యము రాక ముందే ఈ పంచాయతీరాజ్య వ్యవస్థ ఏ విధంగా ఉండాలి అనేది గాంధీగారు చెప్పారు. గాంధీగారు చెప్పిన కొన్ని అంశాలు మాత్రం మీ ఎదుట మనవి చేస్తాను.

"In the true democracy of India, the unit was the village. Even if one village wanted panchayat, which was called republic in English, no one could stop it. True democracy could not be worked by 20 men sitting at the Centre. It had to be worked from below by the people of every village. The greater the power of the panchayats, the better for the people.

Gandhiji has suggested this. He has written on 22nd July in 'The Harijan'......

Sri Syed Hasan:— Why are you preaching sermons?

Sri L. Lakshmandas :— He is the Father of the Nation and we are guided by his teachings.

శ్రీ సి.వి.కె. రావు:—గాంధీజీ చెప్పినవన్నీ అమలు పెడుతున్నామా ఇక్కడ. ఇప్పుడు ఎందుకు అవి అన్నీ చదవడం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—వాళ్లకు అనుకూలంగా ఉంటేనే గాంధీగారి గారి పేరు చెబుతారు.

Mr. Speaker:—I will give you opportunity to speak.

Sri L. Lakshmandas:— My idea of village swaraj is that it is a complete republic, independent of its neighbours for its vital wants and yet inter-dependent for many others in which dependence is necessary. Thus, a village concerned will have to grow its own food, it should have a reserve for its cattle, reserve and play ground for adults and children. Then if there is more land available, will grow money crops, The village will maintain a village theatre,

school and a public hall. Not only that, independence must begin at the bottom. Thus every village will be a Republic or panchayat having full powers. It follows therefore that every village has to be self sustained and capable of managing its affairs even to the extent of defending itself against the whole world." ఈ విధంగా మహాత్మాగాంధి ఆనాడు స్వరాజ్యం రాకముందే మన గ్రామసీమలు ఎట్లా ఉండాలి ఎటువంటి రాజ్యాన్ని మనం సృష్టించుకోవాలి అని వారు మనవిచేసిన తరువాతనే మనం కాన్స్టిట్యూషన్ తయారుచేసుకునేప్పుడు కూడా డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ క్రిందను "The State shall take the steps to organise village panchayats, endow them with such powers and authority as may be necessary to enable them to function as a unit of self government". అని చెప్పి మనం కాన్స్టిట్యూషన్‌లో వ్రాసుకున్నాము. ఆ విధంగా పంచాయతీ రాజ్ వ్యవస్థను మనం సృష్టించుకున్నాము. 1959లోనే జవహర్ పండితుడు దీనిని ఇనాగరేట్ చేస్తూ ఒక్క విషయం మాత్రమే చెప్పారు.

> "Panchayat Raj was not only an extension of community Development, but it was also collectively some what different. It went deeper into the roots of our village structure. Therefore I am deeply intrested in it and attach great importance to it, It struck me as an instrument to stike at the roots of our weakness specially in rural areas. The measure of success depends on the workers connected with it as well as the large number of others, sarpanches, panchas -- who are closely associated with it. After all the main aim of community development and panchayat raj was to develop this outlook and spirit of self-reliance amongst the people. I have full confidence in Panchayat Raj because I have full confidence in the Indian people."

ఈ విధంగా జవహర్ పండితుడు దీనికి రూపురేఖలు దిద్ది ఈ పంచాయతీ జ్యోతిని భారత దేశంలో వెలిగించడం ముఖ్యంగా ఆంధ్ర దేశంలో మొదటిసారిగా ఇక్కడకు వారు వచ్చి ఇనాగరేటు చేయడంకూడా జరిగింది, కాని దురదృష్ట వశాత్తు అది క్షీణించడానికి ఆ పంచాయతీలు సక్రమంగా వెలగకపోవడానికి అనేక కారణాలు ఉండడంబట్టి దీనిని ఏ విధంగా సరిదిద్దాలి అనే ఆలోచనతోనే 1968లో వెంగళరావు కమిటీని ఆనాటి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నియమించడం వార్కు సక్రమమైన రిపోర్టు ఇవ్వడం ఈ వేళ ఆ రిపోర్టును ఆధారం చేసుకొని మనం ఈ రెండు నూతన శాసనాలను ఇక్కడ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ శాసనాల యొక్క సేలియంట్ ఫీచర్స్ చెప్పకముందు మన వెంగళరావు గారి కమిటీలోని ఒక్క విషయం మాత్రం ఇక్కడ మనవి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

"The Committee reviewed in detail the working of the Panchaya Raj system in the State and has come to the conclusion that it is indespensable for the proper growth of the rural society. It has no hesi

tation in rejecting the demand for total abolition of panchayat raj on the grounds of corruption and irregularities. The committee wishes to emphasise that the panchayat raj institutions have not only justified their existence but have a bright record of achievements of which they can reasonably be proud. They have created a great awakening in rural masses which is since qua non for rural development. The bureacrats could never have achieved it. This awakening resulted in mobilisation on a gigantic scale, of rural man power and resources for programmes for common benefit. But for this institution, the level of development would not have been as much as it has been. Moreover, it is difficult to conceive a better agency to take care of the interests of the rural people. Every cittzen in a civilised country has a democratic system of role to play in some form or other and there is a greater need for it in India where in ancient times this system took deep roots. For that reason it is better suited to our country. Elimination of this system will create a great vacume in rural India. What is needed is that this system should be toned up and perfected by means of suitable modifications to remove the difficulties and strengthen the institution."

10-10 a.m.

ఈ విధమైన ముఖ్య సూచనలు ఇవ్వడం జరిగింది. శాసన సభ్యులే కాకుండా సమితులు, జిల్లాపరిషత్తుల అధ్యక్షులు రీజినల్ కాన్ఫరెన్సులలో తున్నముగా చర్చించి చేసిన సూచనలను కూడా ఈ బిల్లును తయారుచేయుటలో దృష్టిలో పెట్టుకొనడం జరిగింది. సెలక్టు కమిటీలో వున్న సభ్యులు పంచాయతీరాజ్ పట్ల ప్రత్యేకమైన ఆదరాభిమానాలను చూపించి, తమతమ అమూల్యమైన సలహాలను ఇచ్చారు. గ్రామసీమలలో నూతన చైతన్యమును తీసుకువచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రజల ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని కలుగచేయడానికి కావలసిన సలహాలను యిచ్చిన సభ్యులను అభినందించక తప్పదు. ఇందిరాగాంధి గారు తలపెట్టిన 20 సూత్రముల అమలులో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రావడానికి ఏ సంస్థ దీనికి పూనుకోవాలనే విషయము వచ్చినపుడు గ్రామ పంచాయతీలు తప్ప ఇంకొక ఆర్గనైజేషనుకు నడిపే శక్తి లేదనేది స్పష్టముగా కన్పిస్తుంది. భారతదేశములో మొదటిసారిగా ఒక చరిత్రాత్మకమైన మార్పును తీసుకువచ్చి ఇక్కడ ప్రవేశపెట్టే అదృష్టము లభించడము, ఆ అవకాశం నాకు లభించినందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను. ఈ బిల్లులో తెచ్చిన ముఖ్యమైన మార్పులను గూర్చి మనవిచేస్తాను. 1. సర్‌పంచ్‌లను డైరెక్టు ఎలక్షను ద్వారా ఎన్నుకొనడం ఒకటి. రిజర్వేషనుకు సంబంధించి ఎక్కడయితే 25 శాతం గిరిజనులుంటారో ఆ పంచాయతీలో సర్‌పంచ్ గిరిజనుడే అయి వుండాలనేది ఇంకొక సూచన. గ్రేటర్ రిప్రజెంటేషన్ షెడ్యూల్ కాస్టు, షెడ్యూల్ ట్రైబ్స్, విమెన్‌కి యివ్వడము జరిగింది. పంచాయతీలలో వున్న ఫంక్షనల్ కమిటీలలోకి షెడ్యూల్ కాస్టు షెడ్యూల్ ట్రైబ్స్ వారిని కో ఆప్షను ద్వారా తీసుకొనడానికి ఏర్పాటు జరిగింది. ప్రత్యక్షంగా ప్రజలు ఎన్నుకొంటారు కనుక నో కాన్ఫిడెన్సు మోషను వుండకూడదనే మరొక ముఖ్య సూచన. గ్రామ సభలకు సంబంధించి సంవత్సరానికి

కంపల్సరీగా రెండు మీటింగులు పెట్టుకోవాలి. ఏ పరిస్థితులలో అయినా పెట్టుకోకపోతే పంచాయతిపైన చర్య తీసుకొనే అవకాశము వుంది. సర్పంచులను 3 మాసాల వరకు సస్పెండ్ చేసే క్లాజును పెట్టాము. పంచాయతీల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి కాలగారం, కాటూరం పన్నులను కంపల్సరీగా వేయాలని నిర్ణయం జరిగింది. హౌస్ టాక్సులు వసూలుచేయడంలో సర్పంచులు ఎక్కువ ఇబ్బంది పడుతున్నారు. అది సాధ్యము కాదు అని, ఒక గుమాస్తాను వేసుకొనే వసతి లేని పరిస్థితులు వుంటాయి 10 పెర్సెంటు రెమ్యునరేషన్ మీద విలేజ్ ఆఫీసర్లు వసూలుచేసి పంచాయతీలకు జమకట్టాలనేది మరొక సూచన.

శ్రీ డి. వెంకటేశం:— మంత్రిగారు తిరుపతి వచ్చినపుడు రిప్రజెంటేషన్ ఇచ్చాము. హౌస్ టాక్సులు వసూలు చేసే సందర్భంలో సర్పంచులపై పడిన సర్చార్జీలను విత్‌డ్రా చేస్తామని చెప్పారు అవి ఏమైనా ఆలోచనలో వున్నదా? లేదా?

శ్రీ యల్. లక్ష్మణదాసు:— అది వేరే విషయము.

శ్రీ డి వెంకటేశం — అదికూడ జనరల్ ఇస్యూయే కదా.

శ్రీ యల్. లక్ష్మణదాసు:— ఆ ఒక్క కేసునుబట్టి చాలవరకు హెల్ప్ చేయడానికి ప్రభుత్వము నిర్ణయము చేయడం జరిగింది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి — షెడ్యూల్డు కాస్టు రిప్రజెంటేషను వుండాలని ఏదో దయతలచినట్లుగా చెబుతున్నారు సమితి అధ్యక్షులుగా షెడ్యూల్డు కాస్టు ఒక్కరయినా వున్నారా? వారిని కూడ అధ్యక్షులుగా చేయాలనే క్లాజు ఎందుకు పెట్టరు?

శ్రీ యల్. లక్ష్మణదాసు:— మంగలి, చాకలి, మేదరి మొదలైన వివిధ అర్టిజాన్సుపైన ప్రొఫెషన్ టాక్సు వేయకుండా మినహాయింపు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషను, స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు మొదలయిన కార్పొరేట్ బాడీస్ మీద ప్రొఫెషన్ టాక్సు వేయడం జరిగింది. మైనర్ మినరల్స్ మీద సర్చార్జి వేసి పంచాయతీలకు రాబడి తీసుకురావాలనే ముఖ్యమైన మార్పును తెచ్చాము.

మొట్టమొదటిసారిగా భారతదేశములో మనము సమితులు అధ్యక్షులకు డైరక్టు ఎన్నిక ఏర్పాటు చేశాము. సమితిలో వున్న ఓటర్స్ అందరూ సమితి అధ్యక్షుని డైరెక్టుగా ఎన్నుకొనడమనే పెద్ద మార్పును మనము తీసుకువచ్చినందుకు అందరూ సంతోషిస్తున్నారు. అభినందనలు అర్పిస్తున్నారనుకొంటున్నాను. వెనుకబడినతరగతులవారి కో ఆప్షన్స్‌ని ఎక్కువ చేశాము. నలుగురిని నామినేట్ చేయడానికి ఏర్పాటు చేశాము. ఇదివరకు 7 స్టాండింగు కమిటీలు వుంటే 5 చేసి, ప్రతి స్టాండింగు కమిటీలలోను ప్రతి ఒక సభ్యుడు సభ్యునిగా వుండే ఏర్పాటు జరిగింది. ఆ స్టాండింగు కమిటీలో వున్న సభ్యులే ఆ కమిటీ అధ్యక్షుని ఎన్నుకుంటారు 5 స్టాండింగ్ కమిటీలకు 5 చైర్మనులు వుండే

అవకాశంవుంది. సోషల్ వెల్ ఫేర్ స్టాండింగ్ కమిటీకి షెడ్యూల్డు కాస్టువారే చైర్మనుగా వుండే ఏర్పాటు జరిగింది. కో-ఆప్టెడ్ మెంబర్సులో బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి రిప్రజెంటేషను లేదని చెప్పినందువల్ల మొదటిసారిగా బ్యాక్‌వర్డు క్లాసెస్ నుంచి ఇద్దరు మెంబర్స్‌ని కోఆప్షను ద్వారా తీసుకొనే ఏర్పాటుజరిగింది. జిల్లా అడ్మినిస్ట్రేషనులో మహారాష్ట్ర పద్ధతిని అడాప్టు చేస్తున్నాము. పంచాయతీ వింగ్ నుంచి కలెక్టరును ఎలిమినేట్ చేశాము. జిల్లాలో జరిగే ప్రతి డెవలప్ మెంటు కార్యక్రమము జిల్లాపరిషత్తుద్వారా జరగాలనే ఉద్దేశ్యముతో జిల్లాపరిషత్తు సెక్రటరీయే కాకుండా ఒక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును ఏర్పాటు చేయడము జరిగింది. జాయింట్ సెలక్టు కమిటీలో గౌరవ సభ్యులు మంచి సలహాలను యివ్వడమే కాకుండా హెచ్చు తగ్గుగా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఒక ఎక్స్‌పెరిమెంట్‌గా ఒక నూతన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. 28 సం.ల స్వరాజ్యం తరువాత కూడ పల్లెసీమలకు యివ్వవలసిన ప్రాధాన్యత ఇవ్వలేక పోయామనేది కన్పిస్తున్నది. ఏ గ్రామానికి వెళ్ళినా డాక్టరు లేరని, మంచినీటి బావి లేదని, రోడ్ లేదని, స్కూలు లేదని, మాకు విన్పిస్తున్నది. గ్రామసీమలను అభివృద్ధి చేయడం పంచాయతీరాజ్ వ్యవస్థద్వారా తప్ప మరొకటి కాదనేది స్పష్టము.

ఈ మధ్య జగజీవన్‌రాంగారు ఒక ముఖ్యమైన విషయం చెప్పారు. అది కూడా తమకు మనవిచేస్తాను. మన గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమం నుండి పంచాయితి రాజ్ విధానం ఆవిర్భవించింది. గ్రామాభివృద్ధికి, గ్రామీణ సమస్యా పరిష్కారానికి మనం కృతనిశ్చయులం కావాలి. గ్రామీణాభివృద్ధి కార్యక్రమానికి ఈ ప్రాథమిక సూత్రం ముఖ్యమైనది. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రజానీకం తమ పరిపాలనా వ్యవస్థలో కూడా పాల్గొనేటట్లు చేయాలి. ఈ గ్రామ స్వరాజ్యాన్ని సృష్టించుకుని మహాత్మాగాంధి కలలు కన్న, పండిత నెహ్రూ సృష్టించిన గ్రామ రాజ్యం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకుని, గ్రామ సీమలలో ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలు అభివృద్ధి చేసుకోటానికి ఈ సంస్థ తప్ప వేరే సంస్థ లేదని వారు చెప్పారు. ఇది అనేక మంది కూడా చెప్పారు. ఇది పెద్దలందరూ అంగీకరించిన విషయం. ఇది ఒక పెద్ద బ్రహ్మాండమైన ఉద్యమం అని ప్రజాసామ్య వ్యవస్థకు గ్రామీణ సౌభాగ్యం పునాది వంటిది. అదే పంచాయితి రాజ్ ఉద్యమమని మన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కూడా ఉద్బోధిస్తున్నారు. ఈ ఉద్యమం ద్వారా మనం ఈవేళ గ్రామాలలో జరుగుతున్న అవకతవకలను, అన్యాయాలను అరికట్టవలసివుంది. ఇందుకొరకే గ్రామాలలో న్యాయ పంచాయితీలను స్థాపించాలని 1964 లో మనం ఒక శాసనం తయారు చేసుకున్నాము. కాని దానిని అమలు పెట్టలేదు. గ్రామ సీమలలో అక్కడ అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకోవడం, వారికి కావలసిన సదుపాయములు అక్కడ ఎన్నుకోబడిన ప్రజలే సమకూర్చుకోవడం, వారికి అవసరమైన నిర్ణయాలు వారే చేసుకోవాలి కాని వారిపై ప్రభుత్వం పెత్తనం చేయకూడదని పంచాయితీ రాజ్ వ్యవస్థను సృష్టించిన పెద్దలు ఉద్దేశపడ్డారు. ఆనాడు శ్రీ వెంగళరావు

గారు రాబోయే పరిణామాలను దృష్టిలో పెట్టుకొని రిపోర్టు తయారుచేశారు. వారు ఈనాడు ముఖ్యమంత్రిగా వుండటం వల్ల ఈ శాసనాన్ని ఇంత ధైర్యంగా తీసుకురావటానికి అవకాశం కలిగింది. అందుకు ప్రత్యేకంగా వారికి అభినందనలు అందజేస్తూ సభ్యులు దీనిని పాస్ చేయవలసిందిగా కోరుచున్నాను.

10-20 a. m. శ్రీ డి. వెంకటేశం :— పంచాయితీ బోర్డు అధ్యక్షులకు పార్టీ సింబల్ ఇస్తారా లేక లోకల్ బాడీస్ సింబల్ అన్వయించరా?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—అది పొలిటికల్ ఇష్యూ.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మొదట బిల్లును ప్రతిపాదించినప్పుడు మంత్రిగారు శాసనసభ్యులు సమితులకు, జిల్లా పరిషత్తులకు పోటీ చేయటానికి అవకాశంవుంది. రెండు పదవులను నిర్వహించటానికి ప్రతిపాదనలు పెడతామని చెప్పారు. కాని జాయింట్ సెలక్ట్ కమిటి రిపోర్టులో 15 రోజులలోగా దేనికో దానికి రాజీనామా చేయాలని పెట్టినట్లుగా వుంది. మొదట చెప్పిన మాట మీద నిలబడకుండా ఎందుకు ఆ అభిప్రాయాన్ని మార్చుకున్నారు?

మిస్టర్ స్పీకర్ .— సభ్యులు తమ సందేహాలను తమ ఉపన్యాసాల సమయంలో చెప్పండి. మంత్రిగారు చివరకు సమాధానం ఇచ్చేటప్పుడు వాటికి కూడా సమాధానం చెబుతారు.

శ్రీ యం. నాగిరెడ్డి :—అధ్యక్షా, గ్రామ పంచాయితీ బిల్లును, పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తుల బిల్లును జాయింట్ సెలక్ట్ కమిటి రిపోర్టు ఇచ్చిన తరువాత మంత్రిగారు ఇక్కడ ప్రవేశపెడుతూ ఇందులో అభినందించ విషయాలు చాలా వున్నాయని, మన దేశ నాయకులు గాంధి, నెహ్రూ మొదలైన పెద్దలు చెప్పిన సూక్తులను ఉదాహరిస్తూ చెప్పారు. నేను అడుగుతున్నది ఆ సూక్తులను ఈ ప్రభుత్వం ఎంతవరకూ అమలుచేయటానికి బిల్లులో పొందుపరచినది అని. మంత్రి గారు వాటిని అమలు జరపటానికి పూనుకొంటున్నారా అంటే కొద్ది విషయాలలో తప్ప పంచాయితీ రాజ్‌ను పటిష్టవంతంగా చేయటానికి ఈ బిల్లులో చెప్పినవి కూడా చాలా తక్కువగా వున్నాయని, ఏవో నామ మాత్రంగా వున్నాయని చెప్పక తప్పదు. పంచాయితీరాజ్ వ్యవస్థలో మూడు భాగాలు ఉన్నాయి. ఒకటి పంచాయితీరాజ్ వ్యవస్థ సెటప్, కాన్‌స్టిట్యూషన్, ఎన్నికలు, రెండవది పంచాయితీరాజ్ వ్యవస్థకు వున్న అధికారాలు, మూడు పంచాయితీరాజ్ వ్యవస్థ బాగా నడవడానికి కావలసిన ఆర్థిక వనరులు పంచాయితీ రాజ్ వ్యవస్థను ఈ విధంగా మూడు భాగాలుగా విభజించవచ్చు. మొట్టమొదట ఈ సెటప్ ఎట్లా వున్నదని చూస్తే ప్రభుత్వం త్రీటయిర్ సిస్టం అని చెబుతున్నది. మేము చెప్పేది డైరెక్టు ఎన్నిక లేదు, ఇన్‌డైరెక్ట్ ఎన్నికలు వుంటున్నవి. గ్రామ పంచాయితీ నుండి సమితి, సమితి నుండి పరిషత్ అని వుంది కనుక ఇక్కడ ఎన్నికల విధానం ప్రజాస్వామ్యంగా లేదు. అన్నిటికి డైరెక్ట్ ఎన్నికలు వుండాలని మేము కోరాము. గ్రామ పంచాయితీలకు కూడా ఎలా డైరెక్ట్ ఎన్నికలు వున్నాయో అలాగే సమితులకు

కూడా జరపాలని మేము చెబుతున్నాము. కాని దానిని ప్రభుత్వం అంగీకరించటానికి సిద్ధంగా లేదు. మన ముఖ్యమంత్రిగారు ఇదివరకు జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా పనిచేశారు.

మన పంచాయితీ రాజ్ శాఖామంత్రిగారు సమితి అధ్యక్షులుగా ఉన్నారు అదృష్టవశాత్తు మన ముఖ్యమంత్రిగారు వచ్చినతరువాత పంచాయితీ రాజ్ విషయంతో వారు అనేక మార్పులు చూపించారు. వాటిని అమలు జరుపుతారని ఆశించాము. ఈ బిల్లు పెట్టినపుడు జిల్లా పరిషత్తు ఎన్నికలు కూడా పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజునే సమితీ అధ్యక్షుల ఎన్నికలతో సమానముగా సర్‌పంచ్ ఎన్నికలు కూడా జరుపుతామని చెప్పారు. ఆ విధముగా బిల్లులో ప్రవేశపెట్టారు. దానికి మేము అపేక్షణకూడా తెలిపాము. ఎందుకంటే పంచాయతీ సమితీ, జిల్లా పరిషత్తు సభ్యులు ఒకే జిల్లాలో 700, 800 ఉంటారు. ఒక జిల్లాలో 10, 20, 30 లక్షలు జనాభా ఉన్నచో అక్కడ లిమిటేషన్ జరుపుతామని అన్నారు. పైగా జిల్లా పరిషత్తు ప్రెశిడెంట్ల విషయములలో ఆ జిల్లాలలో ఉండే మెంబర్స్ అందరూ కలిసి ఎన్నుకునే అవకాశము అటువంటి విశాలమైన ప్రాతిపదిక కొంతవరకైనా చేస్తారని ఆశించాము. కాని దానిని అంగీకరించలేదు. పోని సర్‌పంచ్‌ల వరకైనా ఆ అవకాశము యిస్తారేమోనని చూసాము. కాని మన దురదృష్టవశాత్తు మంత్రిగారు జాయింటు సెలెక్టు కమిటిలో ప్రోగ్రెసివ్ దృష్టితో మొత్తము బిల్లు తీసుకవస్తారని మొత్తము ఎం.ఎల్.ఎ.లు పార్లమెంటు, రాజ్యసభ సభ్యులు పంచాయితీ సమితి అధ్యక్షులతో యీ జిల్లా పరిషత్తు కానిస్టిట్యూట్ అవుతోంది అనడము మంత్రిగారు ముందుకు వెడుతున్నారో, వెనుకకు వెడుతున్నారో తెలియడములేదు. ఈ నిర్మాణములో అనేక ఇబ్బందులు ఉన్నాయని వెంగళరావుగారి రిపోర్టులో ఉంది. కాని మరల పాత పద్ధతులనే అవలంబిస్తూంటే ఆ పద్ధతిలో యీ గ్రామస్థులను దాచిపెట్టడము వారందరిని తిరపతి, శ్రీశైలము, ఊవరాలకు పంపుతుండేవారు. ఆ ఎలక్షన్‌లో బెంగుళూరు పంపించి కరప్ట్ మెథడ్స్ అవలంబించడము జరిగేది. జాయింటు సెలెక్టు కమిటీలో యీ డిఫెక్ట్స్ అన్ని రెక్టిఫయి చేస్తారని అనుకున్నాను. కాని ఒకరకంగా మరల కరప్ట్ మెథడ్స్ దురదృష్టకరమైన ప్రజాసామ్యవ్యతిరేకమైన పద్ధతులు ప్రవేశపెట్టాడానికి ప్రభుత్వంవారు పూనుకుంటున్నారని చెప్పక తప్పదు. ఇపుడు నేను మిమ్ములను కోరేది గ్రామ పంచాయతీ సభ్యులు అందరూ కలసి జిల్లా పరిషత్తు ప్రెశిడెంట్లును ఏన్నుకునేట్లు చూడాలని కోరుతున్నాను అట్లాకాకపోయినా మీరు ఆ ప్రకారము చేయడానికి తయారుగా లేకపోయినా కనీసము వెనుక బిల్లులో పెట్టిన ప్రకారముగా పంచాయతీ సమితి ఎన్నిక ఎట్లా జరుగుతుందో జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఎన్నికలు కూడా సర్‌పంచ్‌లతో అట్లా జరపాలని ఆ విధముగా సవరణ తీసుకురావాలని నేను కోరుతున్నాను. ఇకపోతే ఎన్నికలు విధానము చూసుకుంటే ఆ సెట్‌అప్ విషయంలోకూడా ఈ రోజు గ్రామ పంచాయతీకి సర్‌పంచ్ డైరెక్టుగా ఎన్నిక కావాలని చెప్పినదానికి చాలా సంతోషకరమైన విషయం. ఆ రోజే పంచాయతీ సమితి ప్రెశిడెంటులకు కూడా డైరెక్టుగా ఎన్నిక కావాలనడము కూడా చాలా సంతోషకరమైన విషయము. అది అభివృద్ధికరమైన మంచి సవరణ, దానిని

మనస్ఫూర్తిగా నేను బలపరుస్తున్నాను. తరువాత సర్‌పంచ్ డైరెక్టుగా ఎన్నిక అయినాడు కనుక ఆయన మీద అవిశ్వాస తీర్మానము తీసుకురాకూడదని అనడము మంచి పని కాదని నేను మనవి చేస్తున్నాను ఆయన ఎన్నిక అయిన తరువాత 5 సంవత్సరముల వరకు ఏమీ చేయటానికి వీలులేదని ఆయనను డిక్టేటరును చేస్తే ఎట్లాగ? ఆయన మీద మెంబర్స్ అందరూ వ్యతిరేకమయినా అక్కడ జనమంతా వ్యతిరేకమయినా ఆయనను ఏమీ చేయరాదనడము చాలా విచారకరమైన విషయము. యీ విషయములో జాయింట్ సెలక్టు కమిటీలో వచ్చినపుడు వ్యతిరేకించాము నో కాన్‌ఫిడెన్స్ మోషన్ ఉండేట్లు కోరాము. ఏందుకంటే యీ డైరెక్టు ఎలక్షన్స్ ఉన్నది మన రాష్ట్రంలోనే కాదు తమిళనాడులో, అస్సాంలో ఒరిస్సాలో, యీ నో కాన్‌ఫిడెన్సు మోషన్సు ఉండేట్లు చూసుకున్నారు తమిళనాడు, ఒరిస్సాలలో 2/3 వంతు మెజారిటీతో, రాజస్థాన్‌లో 3/4వంతు మెజారిటీతో యీ నో కాన్‌ఫిడెన్స్ మోషన్‌తో సమితి ప్రసిడెంటులను డైరెక్టుగా ఎన్నికయినా కాని అతనిని దించడానికి వీలుగా పెట్టుకున్నారు అందువల్ల నేను జాయింటు కమిటీలో కూడా 2/3 వంతుకు అంగీకరించకపోయినా 3/4 వంతు మెజారిటీతో ఆ సర్‌పంచ్‌ను దించటానికి వీలు కలిపించవలని కోరినాను. ఒక గ్రామంలో 10, 12 మంది సభ్యులు ఉన్నప్పుడు అందులో 9 మంది ఆ సర్‌పంచ్‌కు వ్యతిరేకముగా ఉన్నా మిగతా ఇద్దరు, ముగ్గురు మెంబర్లతో ఆయన డిక్టేటరుగా వ్యవహరించే అవకాశమును కల్పించ వద్దని కోరాను. కాబట్టి మంత్రిగారు 2/2 వంతు మెజారిటీకి అంగీకరించాలని అట్లా సవరణను ప్రతిపాదించాలని కోరుతున్నాను కాని మంత్రిగారు దీనికి అంటున్నది ఏమిటంటే ఎక్కడయినా అధికార దుర్వినియోగము జరిగితే 3 నెలలు ఆ సర్‌పంచ్ సస్పెండ్ అవుతాడనే క్లాజ్ పెట్టినట్లు దానివల్ల మేము చూపిన ప్రోబ్లమ్ పోతుందని అంటున్నారు. కాని యిక్కడ ఒక విషయం ఉన్నది

అట్లా దుర్వినియోగము చేస్తే సస్పెండు అవవచ్చు అని అనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే యీ బ్యూరోక్రటిక్ ఎడ్మినిస్ట్రేషన్‌లో డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసరు సెక్రటేరియట్ లెవెల్‌లో, డైరెక్టరేట్‌లో, కమిషనర్లు వీరందరిని కూడా డబ్బు ఉన్న పంచాయతీ సమితి సర్‌పంచ్ యిన్‌ఫ్లుయన్స్ చేసి ఎన్నో దురాగతాలు చేసే వాడినైనా దించడానికి వీలులేకుండా ఉన్న పరిస్థితులు మనము చూస్తున్నాము పోనీ రీకాల్ పవర్ అన్నదా అంటే అది లేదు. రీకాల్ చేసే అధికారము ఉంటే కనీసము 3/4 మెజారిటీతో అయినా దించడానికి అవకాశము కల్పించమని కోరుతున్నాను. ఇక లేకపోతే సెక్రటేరియట్ లెవెల్‌లో ఉన్న ఫంక్షనింగ్ కమిటీల మాదిరిగా, గ్రామ పంచాయతీ లెవల్‌లో కూడా యీ కమిటీలను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇక మహిళలకు, హరిజనులకు, గిరిజనులకు యీ ఎలక్షన్స్‌లో ప్రాతినిధ్యము యివ్వడములో ఎక్కువ శ్రద్ధ తీసుకున్నందుకు సంతోషము. వారికి ప్రొపోర్షనల్ గ్రామ స్థాయిలో జనాభాను ప్రాతిపదికగా తీసుకొని సభ్యత్వమును నిర్ణయించడము కూడా ముదావహమైన విషయము ఇక పోతే పంచాయతీ సమితులలో పనిచేసే అధికారుల విషయము మేము యీ విషయంలో పదేపదే శాసనసభ ముందు చెబుతున్నాము. పంచాయితీ సమితులకు గ్రామ పంచాయితీ

లకు అనేక అధికారములు యిచ్చి సమితులలో పనిచేసే పంతుళ్లను ఏ మూల గ్రామాలకో బదలీ చేసే అవకాశము ఉన్నది. రెండవది రెవెన్యూ డిపార్టుమెంటు చేతులలో అనేక అధికారాలు యివ్వడము జరిగింది. రివిన్యూ డిపార్టుమెంటు పంచయతీ డిపార్టుమెంటు వారికి యిక్కడ కోఆర్డినేషన్ ఉండడము లేదు. అట్లా సహకారము వారివురికి ఉంటేనే గాని ఏ పనులైనా గ్రామాలలో చెయ్యలేరు. నేను పంచాయతీ సమితి సర్‌పంచ్‌గా 15,20 సంవత్సరములు పనిచేసాను. ఈ శాసనసభలో మెంబరుగా రెండవ పెరము చేస్తున్నాను. మేము మావూరిలో ఒక ఓపెన్ ఎయిర్ థియేటర్ కావాలని అడిగితే 15 సంవత్సరాలైనా దానికి సంబందించిన ఫయిలు యీ డిపార్టుమెంటు ఆఫీసులనుంచి కదలలేదు. మరొక విషయము ఏమిటంటే యీ రెవిన్యూ డిపార్టుమెంటు మోనోపలీ డిపార్టుమెంటుగా తయారు అయినది. అప్పుల ఫారముల మీద సంతకాలకొరకు వారు కావాలి, గ్రామాలలో స్థలాల విషయంలో వారు కావాలి, అన్నింటికీ కూడా వారు కావాలి. కాని పంచాయతీ రాజ్ డిపార్టుమెంటుకు అక్కడ ఏవిధమైన స్థానము కల్పించడములేదు. మన ముఖ్యమంత్రిగారు వెంగళరావుగారు రిపోర్టులో కూడా పేజ్ 5 లో యీ డ్యూయల్ ఎడ్‌మినిస్ట్రేషన్ విషయములో యిలా అన్నారు

"Dual administration at the various levels is also causing many irritations". ఈ డ్యూయల్ ఎడ్మినిస్ట్రేషన్‌తో ప్రజలు గ్రామాలలో చాలా బాధపడుతున్నారని వారుఒప్పుకున్నా. ఆవిషయంలో పంచాయితీరాజ్ మినిస్టరుగారుకూడా ఒప్పుకున్నారు. ఇవుడు బ్లాకులను, తాలూకాలను జిల్లాలను డీ-లిమిటేషన్ చేస్తామని చెబుతున్నారు. దీని విషయములో యీ సమావేశములోనే యీ డిలిమిటేషన్‌కు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టాలి. ఏదో కో-టెరిమినస్ చేస్తామని మాట చెప్పడము కాదు. చేతలలో చూపాలని కోరుతున్నాను. రేపు నవంబరు డిసెంబరులలో పార్లమెంటు ఎన్నికలు రాబోతున్నాయి. శాసన సభల ఎన్నికలు వస్తాయి. తరువాత ఎవరు మంత్రులు అవుతారో ఎవరు కారో చెప్పలేము. కాబట్టి యీ డిలమిటేషన్ విషయములోనూ, యీ రెవిన్యూ, పంచాయతీ రాజ్ డిపార్టుమెంటులయొక్క కో-ఆర్డినేషన్‌తోనూ ఏమి చేసినారో యీ శాసన సభసమావేశములోనే చెప్పాలని కోరుతున్నాను. అవసరమైతే, డీలిమిటేషనుకు సంబంధించి యీ శాసనసభా సమావేశాలు అయ్యేలోపల బిల్లును తీసుకురావాలని మనవిచేస్తున్నాను. అన్నింటికంటె ముఖ్యమైనది ఫైనాన్సెస్ విషయం. పంచాయతిరాజ్ యినిస్టిట్యూషన్సుకు ఫైనాన్సెస్ ఏమీ లేవని ఏన్నో కమిటీస్ చెప్పాయి. వెంగళరావుగారి రిపోర్టు పేజి 5 లో

10-30 a.m.

"Another serious handicap of these institutions, one that make a mockery of the concept of local self Government, is lack of independent and adequate financial resources. The Panchayats are in a worse position in this respect. In view of the fact that the responsibilities of these bodies are growing day by day and since they have to respond adequately to the growing needs of an awakened community, the resources of these bodies should not only be adequate but also

sufficiently elastic. Perpetual dependence on the Government for funds is extremely vaxing and is likely to undermine public confidence in the capacity of these bodies to deliver the goods." అని వ్రాశారు. అదేగాక పేజి 21 లో వ్రాశారు.

"As has already been said the position of the Panchayats in regard to resources is particularly distressing. The grants which the Government is giving are not adequate even to meet the bare necessities of Panchayats. The economic base of the basic units should be strengthened by placing more economic resourecs at their disposal". యిది ముఖ్యమంత్రి వెంగళరావుగారు జిల్లాపరిషత్తు చైర్మన్‌గా చేసిన సందర్భములో వారి అనుభవాన్ని పురస్కరించుకొని వారు పడిన బాధలను పురస్కరించుకొని, ముఖ్యమంత్రిగా లేనప్పుడు కమిటి చైర్మన్‌గా వుండి చేసినటువంటిది ఇవాళ వారు ముఖ్యమంత్రిగా వున్నారు. మరి యీ ఫైనాన్సియల్ రిసోర్సెస్ పెంచడానికి ఏమి చేశారని అడుగుతున్నాను. గాంధీగారి, నెహూృగారిని, వెంగళరావు గారిని వుదహరించారు. అనేక కమిటీలను వుదహరించారు. పంచాయతిరాజ యినిస్టిట్యూషన్సు దేశానికి ముఖ్యం, గ్రామీణ పరిస్థితి అభివృద్ధికి ముఖ్యం, మరి అలాంటప్పుడు ప్రభుత్వం యిస్తున్నటువంటి ఫైనాన్సియల్ రిసోర్సెస్ ఏమిటి? ఊళ్లలో పొలాలు అమ్ముకున్నప్పుడు వారి డబ్బు వారికే యిస్తున్నారు, ల్యాండు రెవిన్యూలో ఏమైనా యిస్తున్నారా? లేదు. పాపులేషను గ్రాంటు అని కొంత యిస్తున్నారు అది తప్ప ప్రభుత్వానికి వచ్చే ఆదాయములో ఏమైనా యిస్తున్నారా? సేల్స్‌టాక్సులో యిస్తున్నారా? లేదు. అరక్ షాప్స్‌లో వచ్చే ఆదాయములో యిస్తున్నారా? లేదు ఏ రకంగా కూడా ప్రభుత్వం యివ్వడం లేదు. అందుకని పంచాయతి సమితులు అంటే జిల్లా పరిషత్తులు అంటే ప్రజలకు ఏహ్యభావం వచ్చింది, ఇంజినీరింగు సూపర్వయిజరీ స్టాఫ్ వుంటుంది, జవాన్ వుంటాడు, టి. ఎ. లకు డబ్బు యిస్తున్నారు తప్ప అక్కడ ఏ ఇంజినీరింగు పని జరగదు, రిసోర్సెస్ పెంచడానికి చర్యలు తీసుకోకపోతే యీ పంచాయతి రాజ్ యినిస్టిట్యూషన్స అభివృద్ధి కావడానికి లేదు, అలాగే హైపవరు కమిటీ–నరసింహం కమిటీ–వారికి రిసోర్సెస్ ఏమీ లేవని చెప్పింది, కొన్ని సలహాలు యిచ్చింది. ఆ సలహాలలో కూడా చెప్పింది ఏమంటే "Adequate funds should be provided to Panchayat Raj bodies for normal maintenance of amenities, services, institutions."

Another recommendation is :—"The existing land revenue in
10-40 a.m. the State should be doubled and made over to the P.R. institutions." యిప్పటికి డబుల్ చేశారు. రెవిన్యూ ఆదాయం 14 కోట్ల నుండి యిప్పుడు 35 కోట్లకు వచ్చింది, రెండున్నర రెట్లు పెరిగింది మరి ఏమైనా వీటికి ల్యాండు రెవిన్యూ పెంచడానికి చేసారా అంటే లేదు. In the recommendation it is said like this-- "The land local cess should be raised to fifty paise per rupee throughout the State and the entire receipts should be made over to the Paachayat Raj institution". సేల్సుటాక్సులోనయినా పైసయివ్వరు; రికమండు చేసినదానిలో "A local surcharge of 5% should be levied

on sales tax collected and 80% made over to the Panchayat Raj institutions and 20% municipalities.

Another recommendation is--

"A surcharge of 5% should be livied on the bid amounts of today and arrack shops..

టాడి, ఆరక్ షాప్స్‌లో నుండి ఏమైనా యిస్తున్నారా అంటే అదీ లేదు.

I will quote another recommendation-- "1/3 of the receipt under the Motor Vehicles Taxation Act should be passed on the Panchayat Raj bodies for the construction and maintenence of roads" మోటారు వెహికల్స్ టాక్స్‌లో నుండి యివ్వమన్నారు. అలాగే అనేక రికమండేషన్సు చేసే వాటిలో ఏ ఒక్కటి అయినా యీ ప్రభుత్వం అంగీకరించి అమలు జరపడానికి తయారుగా వుందా అంటే లేదు. ఇతర స్టేట్సులో పంచాయతి రాజ్ యిన్‌స్టిట్యూషన్సు పైనాన్స్ చూడండి. అస్సాంలో భూమి శిస్తు 33 పర్సెంటు, లాండు సెస్‌నూటికి నూరు పర్సెంటు ఇస్తున్నారు, పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు-గుజరాతులో భూమి శిస్తు 50 పర్సెంటు, ల్యాండు సెస్ మొత్తం ఇస్తున్నారు. మహారాష్ట్రలో 30 పర్సెంటు, లాండు సెస్ మొత్తం ఇస్తున్నారు. మైసూరులో భూమి శిస్తు 40 పర్సెంటు, రాజస్థాన్‌లో 20 పర్సెంటు ఇస్తున్నారు. అయితే ఈ వేళ మన రాష్ట్రములో ఇచ్చేది తలకు 25 పైసలు పాపులేషను గ్రాంటుగా ఇస్తున్నారు, నాలుగున్నర కోట్ల మందికి కోటి రూపాయలు ఇస్తున్నారు. అదీ అయినా అడగగా అడగగా జాయింటు సెలక్టు కమిటీలో మంత్రిగారు ముందుకు రాలేదు, చివరకు రూపాయ చేస్తాం అన్నారు, దానివల్ల ఎడిషనల్‌గా సుమారు మూడున్నర కోట్లు యీ బిల్లు వల్ల ఆర్థిక వనరులు పెంచుదామని చెప్పినటువంటి దాని ఫలితంగా నిజంగా రూపాయ పాపులేషను గ్రాంటు ఇచ్చినట్లయితే మూడు కోట్ల చిల్లర ఇవ్వడం అవుతుంది. పది వేల పంచాయతీలు వున్నవి, నరసింహం కమిటీ రిపోర్టులో వుంది, నూటికి 50 పర్సెంటు. ఈ రకంగా అయితే పంచాయతీలకు ఏమి ఫైనాన్సెసు వున్నట్లు ? ఇతర రాష్ట్రాలతో చూస్తే పర్సెంటేజ్ తక్కువ. ప్రభుత్వం తరపున వేసిన కమిటీ, వెంగళరావుగారి కమిటీ రిపోర్ట్సు ప్రకారంగా ఎడిక్వేటు ఫైనాన్సెస్ ఇవ్వడానికి పూనుకొంటున్నారా అంటే వారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత కూడా అమలు జరగ లేదు. సమితి ప్రెసిడెంటుగా బాధ పడినా లక్ష్మణదాసు గారు మంత్రిగా అయిన తరువాత ఫైనాన్సు గురించి మరిచిపోయినారు. ఫైనాన్సెస్ పెద్ద సమస్య, ఏమి చేయడం లేదు, సర్‌చార్జి ఇవ్వడం లేదు, అమ్మాం పెట్టదు, అడుక్కోనివ్వదు, మీరు ఇవ్వడానికి ఎలాగు లేదంటున్నారు, గ్రామీణ ప్రాంతాలలో అనేక చోట్ల క్వారీసు వున్నవి. పొలాల్లో గంట్లు పెడుతున్నారు, యిండస్ట్రీసు పెట్టారు, యిండస్ట్రియల్ మెటీరియల్ తీసుకుపోయేదానిమీద ప్రభుత్వం వసూలు చేసే సీనరేజ్‌లో 25 పర్సెంటు అయినా పంచాయతీలకు ఇవ్వాలని కోరడం జరిగింది, మొట్టమొదట మంత్రిగారు మెతక

బడ్డారు. మినరల్స్ ద్వారా వచ్చే ప్రభుత్వ ఆదాయములో నుండి కొంత ఇవ్వాలంటే తరువాత ఆలోచన చేస్తామన్నారు. ఆ తరువాత లేదు అన్నారు, అట్లా ఇవ్వకపోతే మీకు వచ్చేదానిలో మేము 25 పర్సెంటు సర్ చార్జి వేసుకోడానికి అధికారము యివ్వమన్నాము మంత్రిగారు పొరపాటున చెప్పారేమో-సెలక్టు కమిటీలో మొదట మినరల్స్ మీద సర్ చార్జి వేయడానికి ఒప్పుకున్నారు, తరువాత లేదన్నారు-ఇప్పుడు వుంది అన్నారు, ఇప్పుడు ఇవ్వడానికి తయారు అయితే అభినందించేవారిలో నేను మొట్టమొదటివాడిని. అలు కేంద్ర ప్రభుత్వం మొత్తము టాక్సేషన్ లో రాష్ట్ర ప్రభుత్వానికి వాటా లేకుండా తీసుకుంటున్నది, రాష్ట్రప్రభుత్వం దగ్గరకు వచ్చేసరికి పంచాయతీలకు సమితీలకు ఏమీ లేకుండా మొత్తము రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు చాలా ఆటంకంగా తయారు అవుతున్నది. సేల్స్ టాక్స్ మీద సర్ చార్జి వేయడానికి లేదు. సినరేజ్ మీద ఇవ్వరు టాడి షాప్స్ మీద యివ్వరు. వెంగళరావు గారి కమిటీ, నరసింహం గారి కమిటీ రిపోర్ట్సు వున్నవి. అందుకని యీ ఆదాయాలు పెంచేదానికి సంబంధించి ఆనాడు నేను డిసెంటు నోటు ఇచ్చాను కనీసం 50 పర్సెంటు ల్యాండు రెవిన్యూ యివ్వడానికి పూనుకుంటే గ్రామీణ ప్రాంతాలు పంచాయతిరాజ్ వ్యవస్థ పటిష్టం కావడానికి వీలుంది, అది యీనాడు 32 కోట్ల వరకు వుంది అందులో సగము అంటే 16 కోట్లు అవుతుంది 50 పర్సెంటు అంగీకరించడానికి లేదు అన్నారు తరువాత ఆలోచన చేస్తాం అన్నారు. సర్ చార్జి అంటే తరువాత ఆలోచన చేస్తాం అన్నారు, మంత్రిగారు ఉద్ధృతంగా చెప్పారు, పంచాయతీరాజ్ సిష్టం 3 టైరులో ఎస్టాబ్లిష్ చేశామని చెప్పారు. అయితే వాటి ఫైనాన్సెస్ గురించి మేము కొన్ని సవరణలు డిసెంటు నోటులో తెలిపాము రేపు అమెండుమెంట్లు యిస్తాము, వాటిని పరిశీలన చేయాలి. ఇవాళ ఒక లల్ ఏర్పడింది. ఎన్నికలు జరుగుతాయా లేదా అనేది తెలియడం లేదు సమితులకు ఒక సంవత్సరము ఎక్సుటెండ్ చేశాము. ఎమర్జన్సీ ఎక్స్ టెండు చేస్తున్నారు. అది వేరే విషయము. ఈ మధ్యలో సర్పంచు పదవులు, మెంబరు పదవులు ఖాళీ వచ్చినా ఎన్నికలు జరపనంటున్నారు. చట్టములో 6 నెలల ముందు ఎన్నికలు వచ్చేది వుంటే జరపడానికి లేదు అని వుంది. మరి సంవత్సరము ఎక్స్ టెండు అయింది. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియదు. ఉపసర్పంచులు కూడా లేనటువంటి వూళ్ళు కూడా వున్నాయి. అందుచేత మంత్రిగారు దీనిమీద ఒక రకమైన డెసిషను తీసుకోవాలి. సమితులకు
10-50 a. m. ఆర్ డి ఒ లను ఆఫీసర్సుగా పెట్టారు. రెవిన్యూ డిపార్టుమెంటువారికి డ్యూయల్ పవర్సు ఎన్ని వుంటాయో చెప్పనక్కరలేదు. ఒక్కొక్క ఆర్.డి.ఒ కు 7, 8, 9 సమితులు వుంటే ఆయన ప్రజల సమస్యలను ఏమి చూడగలరో నాకు అర్థం కావడంలేదు ఇప్పుడు వారు ప్రజల గోడును వినే పరిస్థితి లేకుండా వుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడున్నటువంటి సర్పంచిలకు అయోమయ పరిస్థితి ఏర్పడింది. కనుక వీలైనంత తొందరలో ఎన్నికలు జరపాలని కోరుతున్నాను. ఒక్కొక్క ఆర్ డి.ఒ. కు ఎక్కువ సమితులు అప్పగించేబదులు జిల్లాలలో డిస్ట్రిక్

ఆఫీసర్సు ఉన్నారు కనుక వారికి కూడా 1, 2 సమితులు అప్పగించి వారు అచ్చట కాన్‌సెంట్రేట్ చేసేటట్లు చేయాలని కోరుతున్నాను. జిల్లా పరిషత్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను వేస్తున్నట్లు కొంతమంది అనుకొంటున్నారు. అప్పుడే పశ్చిమ గోదావరి జిల్లాలో ఒకాయన పర్సన్ ఇన్‌ఛార్జి అయిపోయినట్లు దండలు కూడా వేయించుకున్నారు. అసలు ప్రభుత్వానికి పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలనే ఆలోచన ఉందో, లేదో కూడా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం ఖచ్చితమైన వైఖరిని తీసుకొని ఖచ్చితమైన రిప్లయి యివ్వాలని కోరుతున్నాను. జిల్లాపరిషత్ ఎన్నికలకు పంచాయతీ బోర్డు సభ్యులతో కూడా ఎన్నికలు అయ్యేట్లు చూడాలని, ఆ సవరణ కూడా తీసుకొని రావాలని కోరుతున్నాను. వాటి ఆదాయం పెరగడానికి ప్రభుత్వం వాటికి ఎక్కువ వాటా యిచ్చి ఆర్థిక వనరులను కలుగజేయాలి. ఈ బిల్లులో మంచి సూచనలు ఉన్నాయి. వాటిని బలపరుస్తున్నాను. మిగిలిన విషయాలను కూడా మంత్రిగారు చర్చించి ఒక నిర్ణయానికి వచ్చి ఆ సవరణలను ప్రభుత్వ పక్షంగా తీసుకొనివస్తే సంతోషిస్తామని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ చుక్కా పీటర్ పాల్ :—అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. జిల్లాపరిషత్ చైర్మన్లుకాని, సమితి ప్రసిడెంట్లుకాని ఎవరైనా తప్పుచేస్తే వారిని సస్పెండు చేయడంకాని రెండు సంవత్సరాలు తొలగించడంకాని చేయవచ్చునని అమెండు మెంటు తీసుకొనివచ్చారు. జిల్లా పరిషత్‌లలోను, సమితులలోను పరిస్థితి ఎలాగుంటున్నదో మనమొకసారి ఆలోచించాలి. జిల్లా పరిషత్ ప్రసిడెంటు చెప్పినటువంటి విషయాలను సమితి ప్రెసిడెంట్లు ఫాలో కావడంలేదు. జిల్లాపరిషత్ చైర్మన్ ఉద్యోగస్థుల నెవరినైనా ట్రాన్స్‌ఫర్ చేసె దానిని ఇంప్లిమెంట్లు చేయకుండా ఉన్నటువంటి పరిస్థితులు చాలా ఉన్నాయి. కాబట్టి జిల్లాపరిషత్‌లకు విస్తృతమైన అధికారాలు ఇవ్వాలని కోరుతున్నాను. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్‌ను లోకల్ సెల్ఫ్ గవర్నమెంటుగా చేయాలనుకొంటున్నప్పుడు కూడా ఉద్యోగుల విషయాలలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ఈ బిల్లు ప్రకారం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌ను జిల్లాపరిషత్‌లలో అప్పాయింటుచేస్తారు: జిల్లా స్థాయిలో రిక్రూట్ చేసేప్పుడు వారికి ప్రమోషన్సు ఇచ్చే పరిస్థితిని కూడా ఈ బిల్లు కల్పించడంలేదు. ఉద్యోగులను అప్పాయింటు చేసే అధికారం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ఇస్తున్నారు, దానిమీద జిల్లాపరిషత్ చైర్మన్‌గారు సంతకంచేయాలి. అటువంటి పరిస్థితిలో ఆ అధికారం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ఇవ్వడం బాగుండలేదు. ప్రజలచేత ఎన్నుకొనబడిన వ్యక్తికే ఆ అధికారం ఇస్తే బాగుంటుందనుకొంటున్నాను. ఇప్పుడు బి. డి. ఓ.లు ఉన్నారు. వారిని జిల్లా పరిషత్ రిక్రూట్ చేసింది. వారిని ప్రమోట్‌చేసి గవర్నమెంటు స్టాఫ్ క్రింద లెక్క వేస్తున్నారు. సగంమంది బి. డి. ఒ.లు జిల్లాపరిషత్ స్టాఫ్ క్రింద, సగం మంది బి. డి. ఒలను గవర్నమెంటు స్టాఫ్ క్రింద పెడితే వారి పరిస్థితులు ఎలా గుంటాయో ఒకసారి ఆలోచించండి. అందుచేత బి డి. ఒలుగా రెవిన్యూవారిని వేయవద్దని మనవి చేస్తున్నాను. పంచాయతీలలో పనిచేసి అనుభవం సంపాదించిన

వారికి అవి ఇవ్వాలని కోరుతున్నాను లోకల్ సెల్ఫ్ గవర్నమెంటుగా ఉన్నటువంటి పంచాయతీలకు కూడా స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనుకొంటున్నాము. కనుక ఆ ఉద్యోగస్తుల విషయంలో జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉంది.

The E. O. Education is under the control of D. E. O. and not under the control of B. D. O. or Samithi President. వారిమీద ఏమైనా ఎలిగేషన్సు వచ్చినా, వారికి ట్రాన్సుఫర్స్ వచ్చినా పంచాయతీ ప్రెసిడెంటుగాని జిల్లా పరిషత్ చైర్మన్ కాని వారిమీద చర్యతీసుకొనే అవకాశం లేకుండా పోయింది. అందుచేత వారిని లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు క్రింద అయినా పెట్టండి లేకపోతే గవర్నమెంటు ఎంప్లాయీస్ క్రింద అయినా ట్రీట్ చేయండి. ఎలక్షన్సు విషయానికి వచ్చేటప్పటికి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును ఎడ్యుకేషను డిపార్టుమెంటునుంచి తీసుకున్నారు. వారికి ఏమి తెలుస్తుంది, ఎడ్యుకేషను డిపార్టుమెంటులో రూల్సు బాగా తెలిసిన హెడ్‌మాస్టర్సు ఉన్నప్పుడు వారికి ఆ అవకాశం ఇస్తే అడ్మినిస్ట్రేషను బాగుంటుం ని మనవిచేస్తున్నాను, సెక్రటేరియేట్‌లో ఉన్నవారిని వేస్తే ప్రాక్టికల్ అడ్మినిస్ట్రేషను వారికి తెలియదని మనవిచేస్తున్నాను. వారు కూడా గెజిటెడ్ హెడ్మాస్టర్సు కనుక వారిని తీసుకుంటే బాగుంటుంది. జిల్లా పరిషత్తును స్టేట్ కాడరుగా తయారుచేయాలని మనవిచేస్తున్నాను. ఆదేవిధంగా
11-00 a.m. యీ పంచాయతీ సమితులలో సమితి ప్రెసిడెంటు, తర్వాత అక్కడ ఉన్నటువంటి మెంబర్స్‌ను ఎన్నుకొనే విధానంలో 4 తరగతులుగా విభజించారు. హరిజనులకుగాని, గిరిజనులకుగాని ఇస్థాయిని కల్గించారు దానికి అభినందిస్తున్నాను. నేనుకోరేది ఇటువంటి స్థాయి కాదు రిజర్వేషన్ సీట్స్ కొన్ని ఉన్నాయి. ఎం. ఎల్. ఎ. నియోజక వర్గాలున్నాయి. ఇటువంటి నియోజక వర్గాలలో ఉన్నటువంటి సమితులు అన్నింటిలో 25 పర్సెంటు పాపులేషన్ అంటే మాకుదొరకదు. కనుక యిటువంటి స్థాయిలో ఉన్నటువంటి చోట ఆ నియోజక వర్గాలను ప్రాతిపదికగా తీసుకొని అక్కడ ఉన్నటువంటి సమితులు అన్నిటిలో కూడా హరిజనులు గిరిజనులు ఈ పంచాయితీ సమితుల ప్రెసిడెంట్లుగా వచ్చే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఇంకా పిటీబుల్ కండిషన్ యేమిటంటే గుంటూరుజిల్లా లాంటి జిల్లాలలో హరిజన కన్వర్ట్సు యెక్కువగా ఉన్నటువంటి ప్రాంతాలు ఉన్నాయి. మరి బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి, హరిజన కన్వర్టుకు మెజారిటీ ఉన్నటువంటి యేరియాస్‌లో కావలసిన సౌకర్యాలు కల్పించి వారు సభ్యత్వాం పొంది. సమితి ప్రెసిడెంటు అయ్యే అర్హత కాని ఈ పాపులేషన్ బేసిస్‌మీద చేసినా యింకో బేసిస్ మీద చేసినా యిటువంటి నిర్ణయం తీసుకుంటే ప్రజలందరికి సమానవకాశాలు కలుగజేస్తారని మరీ ముఖ్యంగా మైనారిటీస్ అంటే ఒక భాషా మైనారిటీలే కాదు. మతసంబంధమైన మైనారటీలు చాలామంది ఉన్నారు మన రాష్ట్రంతో దగ్గరగా 24 లక్షల వరకు క్రయిస్తవులు ఆంధ్ర క్రయిస్తవులు, హరిజన క్రైస్థవులుగా ఉన్నవారు ఉన్నారు ఇటువంటివారికి స్థానం కల్పించునట్లుగా నేను ఈ 4, 5 సంవత్సరాలుగా సరిగా చూడడం లేదు. మాకు యేదో ఒక మంత్రిగారు

ఎమ్. ఎల్. సి. 4 5 ఎం. ఎల్. ఎలుగా ఉంటే తప్ప తక్కిన లోకల్ సెల్ఫ్ బాడీస్‌లో మాకు రావలసినటువంటి స్థానాలు కల్పించడం లేదు కనుక యిటువంటి అవకాశాలు కల్పించాలని యీ బిల్లు పూర్వకంగా దీనిని యి క్లాజ్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. జిల్లాపరిషత్ చైర్మన్ గురించి యింతకుముందు నాగిరెడ్డిగారు అనేకవిషయాలు చెప్పారు. ఇక్కడ ఉన్నటువంటి నియోజకవర్గం నుంచి వచ్చిన శాసన సభ్యులకుగాని, శాసనమండలి సభ్యులకుగాని, పార్లమెంటు సభ్యులకుగాని చైర్మన్‌గా ఉండవలసిన అవసరంఉంది. దీనికి ఓటింగ్ అవకాశం కల్పించాలి. ఓటింగు అవకాశం ఉన్నప్పుడు వీరు కంటెస్టు చేసే అవకాశం వస్తుంది. అంతేకాకుండా పార్లమెంటులో ఉన్నటువంటివారు అన్ని సభలలో కూడ మనకు యిక్కడ ఉన్నటువంటి కమిటీలలో రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి అన్ని కమీటీలలో కూడా చైర్మన్‌గా చేసుకొనే పరిస్థితి వచ్చినప్పుడు అసెంబ్లీలో ఉన్నటువంటి సభ్యులను జిల్లాపరిషత్ కమీటీల చైర్మన్లుగాను, లేకపోతే జిల్లాపరిషత్తు చైర్మన్‌లుగా చేయకపోవడం నాకు చాలా ఆశ్చర్యం కనబడుతుంది. పార్లమెంటులో, రాజ్యసభలో సభ్యులు చాలామందిని ఇక్కడ ఉన్నటువంటి అనేక కమిటీలలో చైర్మన్‌లుగా వేస్తాము. ఇక్కడ వచ్చేటపటికి యీ శాసన సభ్యులకు ఈ పరిస్థితి ఎందుకు వస్తుందో తెలియడం లేదు. ఈ విషయాన్ని మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను పంచాయతీ సమితులలో ఉన్నటువంటి ఈ పోరంబోకులుగా వున్నటువంటి చెరువుల విషయం వస్తోంది. హరిజనులుకాని, గిరిజనులుకాని వీరు చేపలు పెంచరు. మొక్కలు పెంచరు. కాని ఈ పోరంబోకుగా ఉన్నటువంటి చెరువును చేసుకుంటున్నప్పుడు వీరికి ఏదోవిధంగా అజ్జతను పెట్టాలనే ధ్యేయంగా పెట్టుకున్నారు. అటువంటి రానీయకుండా ఈ చెరువులు రెవెన్యూవారికి హేండోవర్ చేయడమో లేకపోతే జిల్లాపరిషత్తువారే వారి ఊర్లోఉండేవారికి యిచ్చేయేర్పాటు చేయాలికాని అవకాశమో అవసరాన్నోబట్టి వారు మార్చుకొనే సిద్ధాంతం మారేటట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. షెడ్యూల్డ్ కాస్ట్ కులాలవారికి హవున్ సైట్ ఇచ్చే విషయంలో యిప్పుడు మార్చారుకాని ఇంతకు ముందువరకు కోఆపరేటివ్ వారు తీసుకోవడం, సోషల్ వెల్‌ఫేర్ రిప్రజెంటేషను లేకుండాపోవడం, లార్జ్ స్కేల్స్ స్థాయిలో ఖచ్చితంగా సోషల్ వెల్‌ఫేర్ కార్యక్రమాలు చేసేదానికి ఈ బిల్లు పూర్వకంగా ఒక అధికారిని నియమించాలని మనవి చేస్తున్నాను. ఈ విధంగా ప్రవేశపెట్టబడినటువంటి బిల్లు అభినందదాయకమైనది ఎంతోమార్పు తీసుకురాబడినటువంటిది. అయినప్పటికి మనము ఉన్నటువంటి ఈ 20 సూత్రాల కాలంలో మన ప్రధాని, మన ముఖ్యమంత్రిగారు చేస్తున్నటువంటి కార్యక్రమాలలో హరిజనులకు, గిరిజనులకు చేస్తాము. చేస్తాము చెందుతామని మనము చెప్పుకొనేటటువంటి సమయంలో యెక్కువ అవకాశాలు కలుగజేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వకంగా వందనాలు సమర్పించుకుంటున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):— అధ్యక్షా, ఇప్పటిదాకా మంత్రిగారు బిల్లు ప్రవేశ పెడుతూ వెంగళరావుగారి కమిటీ గురించి, నర్సింహంగారి కమిటీ గురించి వివరంగా చెప్పడం జరిగింది. అదేవిధంగా నాగిరెడ్డిగారు అడ్మినిస్ట్రేటివ్

పాయింట్స్ ఫైనాన్స్ వివరాలు గురించి కూడా చెప్పినారు, ఇప్పటిదాకా మా మిత్రులు పాల్‌గారు కూడా రిజర్వేషన్స్ గురించి కూడా నొక్కి చెప్పడం జరిగింది. సర్పంచ్ ఎలక్షన్ డైరెక్టు ఎలక్షన్ అనేది చాలా విప్లవాత్మకమైన మార్పు. దాని గురించి భేదాభిప్రాయం లేదు. ఎందుచేతనంటే వెంగళరావు గారు కాని, నర్సింహంగారు కాని తమ రిపోర్టులో అదే విషయం వ్రాసినారు. యితర రాష్ట్రాలలో కూడా ఉంది కాబట్టి తప్పకుండా డైరెక్టు ఎలక్షన్ అనేది మనము సర్పంచ్ గురించి ఆమోదించాము బాగానే ఉంది. సభ్యులకు రిజర్వేషన్ యిచ్చినప్పుడు సర్పంచ్‌లకు రిజర్వేషన్ యెందుకు యివ్వకూడదనే విషయాన్ని ముఖ్యంగా దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. లోకల్ బాడీస్‌లో పార్టీ టిక్కెట్లు యివ్వవచ్చునని నర్సింహంగారి కమిటీ రిపోర్టులో చెప్పడం జరిగింది. అయితే సర్పంచిల విషయం వచ్చేటప్పటికి పార్టీ టిక్కెట్స్ యిస్తారా? లేదా అనేది నిర్ణయించవలసిఉంది. కాని వెంగళరావుగారు, నర్సింహంగారు వ్రాసిన కమిటీ రిపోర్టులో యీ విషయం లోకల్ బాడీస్‌కు పార్టీ టిక్కెట్స్ యివ్వాలని చెప్పారు. కాని సర్పంచ్ స్టేజ్ వచ్చేవరకు యీ పార్టీ టిక్కెట్స్ యిస్తారా లేదా అనేది అనుమానంగా ఉంది. ఈ రిజర్వేషన్ 25 పర్సంటు ఉండే జనాభాలో షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు వారికి యిస్తున్నామో అదేవిధంగా షెడ్యూల్డ్ కాస్ట్సు ఆ బ్లాకులో ఉండే గ్రామాలలో, ఆ బ్లాకులో ఉండే గ్రామాలలో యెన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయో ఆ గ్రామ పంచాయతీలలో రిజర్వేషన్ ఉంచేటట్లు పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం దీనిని ఆలోచించాలని మరల వారే దీనిని అమెండుమెంటుగా తీసుకువస్తే చాలా బాగుంటుంది. ఈ మధ్యనే హరిజన మహాసభ జరిగింది. దీనికి అధ్యక్షులుగా ఉన్న శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు యిప్పటి మంత్రివర్గంలో సభ్యులు. వారు కూడా చాలా విప్లవాత్మకమైన మార్పులు యీ హరిజన మహాసభలో హరిజన సంక్షేమం గురించి ప్రభుత్వం ముందు పెట్టినారు. ప్రభుత్వానికి సిఫార్సు చేసినారు. అయినప్పటికి యెన్నో మార్పులు రావలసి ఉంది. ఈ రిజర్వేషన్స్ గురించి కూడా మరల ఆలోచించాలని. తప్పులేదని, దీనిని మేము బిల్లులో పెట్టాము కాబట్టి తిరిగి ఆలోచించాలా అని అనుకోవద్దని తప్పకుండా ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. పోతే యీ యొక్క ఫంక్షనింగ్ కమిటీస్ గురించి చెప్పారు. కానీ యీ చిన్న గ్రామ పంచాయితీలలో ఫంక్షనింగ్ కమిటీలు సరిగా పని చేస్తాయా లేవా అనేది అనుమానంగా ఉంది. సెల్ అనే పెట్టినారు, పెట్టినప్పటికి అది సక్రమంగా అమలుచేయడానికి ఏడుగురు, తొమ్మిదిమంది సభ్యులతో ఉండే యీ ఫంక్షనింగ్ కమిటీలు యే విధంగా పని చేస్తాయి అనేది అనుమానంగా ఉంది. ఏదైనా నోటిఫైడ్ పంచాయతీలకు యీ ఫంక్షనింగ్ కమిటీలు ఉంటే బాగుంటుంది కాని యీ నోటిఫైడ్ పంచాయితీలు లేని చోట చిన్న చిన్న గ్రామ పంచాయితీలకు ఫంక్షనింగ్ కమిటీలు పెడితే బాగా పనిచేయవు యేమోనని అనుకుంటున్నాను, మనకు యీ గ్రామ సభలు అని ఫంక్షనల్ కమిటీలు వున్నా

పంచాయితీ యాక్టులో పెడుతున్నాము అయినప్పటికి అవి సరిగా పని చేయడం లేదని ఒక సెల్ అని పెట్టినా కూడా యీ చిన్న గ్రామాలకు వర్తించకుండా ఉంచి, నోటిఫైడ్ పంచాయితీల వరకే ఉంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. తర్వాత సస్పెన్షన్స్ ఆఫ్ ది సర్‌పంచ్ అని పెట్టినారు. ఈ సస్పెన్షన్ అనే మాట నాన్ అఫిషియల్‌కు వర్తించదు. వర్తించకూడదని మనవిచేస్తున్నాను. ఈ వేళ ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌కు ప్రజలతో డైరెక్టు ఎలక్షన్స్ పెట్టారు. సర్పంచ్ డైరెక్టు ఎలక్షను తర్వాత సమితి ప్రసిడెంటుకు కూడా డైరెక్టు ఎలక్షను పెట్టినారు. ఈ శాసనసభ్యులను డైరెక్టు ఎలక్షన్ చేసుకుంటున్నాము. సస్పెన్షన్ అనే మాట ప్రజాస్వామ్య సిద్ధాంతానికి విరుద్ధం. లేకపోతే మొత్తం బాడీని సస్పెండ్ చేయండి ప్రభుత్వోద్యోగులు మాదిరిగా సస్పెండ్ చేస్తే యిది సరైన పద్ధతి కాదు. ఈ సస్పెన్షన్స్ న్ అనే మాట యాక్టులో పెట్టకూడదని మనవిచేస్తున్నాను ఇది రాజకీయాలలో ఉండేవారికి సరైన పద్ధతి కాదు. దీనిని యిందులో చేర్చడం చాలామంది పంచాయితీరాజ్ ఫంక్షనింగ్‌లోని వారందరికీ చాలా బాధగా ఉందని మనవిచేయవలసి ఉంది. అంతే కాకుండా మీరు యేదైనా తప్పులు జరిగితే యే విధంగా అయినా శిక్షించండి కాదనను. గుజరాత్ ప్రభుత్వం తప్పు చేస్తే మొత్తం అసంబ్లీని సంస్పెండ్ చేశారు. సస్పెన్షను అనేది తీసేసి మీరు ఇంకా ఏ పనిష్మెంటు అయినా చేర్చండి. మేము 11–10 a.m. కాదనడంలేదు. సస్పెన్షను అనే వర్డు మాత్రం తొలగించండి. ఎడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ ఆన్ ది ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు బై ది సర్‌పంచ్ అనే ఒక క్లాజు ఉంది. దాంట్లో రిజల్యూషన్ ద్వారా ఇచ్చిన అధికారమునే సర్‌పంచి వినియోగించవచ్చు అని ఉంది. అది జరిగేది కాదు. ఏ విధంగా అయితే జిల్లాపరిషత్తులలో పంచాయితీ సమితులలో ఉన్నదో ఆదేవిధంగా దీనిలో చేరిస్తే బాగుంటుంది. లేకపోతే రిజల్యూషన్ మేరకు అని పెట్టవద్దు. అక్కడ ఏదైనా అవసరం ఉంటే ఎమెండుమెంటు చేర్చాలి. డైరక్టుగా ఎడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ సర్‌పంచికి ఇవ్వండి. పంచాయతీలలో పనిచేసే స్టాఫ్‌ను సర్‌పంచి అనుమతికి లోబడి ఎక్జిక్యూటివ్ ఆఫీసరు సస్పెండు చేయవచ్చని ఉంది. ఇబ్బంది ఏమి వస్తుందంటే ఎక్జిక్యూటివ్ ఆఫీసరు పంచాయతీ వర్క్స్ ఇంప్లిమెంటు చేయడానికి అవసరమైనప్పుడు చర్య తీసుకోవలసిఉంటుంది. సర్‌పంచి ఎప్రూవల్ కన్నా, సర్పంచికి అపీలు అనిగాని, గ్రామ పంచాయతీకి అపీలుగాని ప్రొవైడు చేస్తే బాగుంటుంది. సర్‌చార్జి గురించి చెప్తాను. చిత్తూరులో సర్‌పంచుల కాన్ఫరెన్సు జరిగినప్పుడు ఒక సర్‌పంచి భారత రాష్ట్రపతి ఎన్నిక అవుతాడు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, శాసన సభ్యులు యెన్నిక అవుతారు. మేమూ యెన్నిక అయినవారమే ఎవ్వరికిలేని సర్‌చార్జి ఒక్క సర్‌పంచికే ఉండడం ఏమిటని అడిగాడు. ఎక్కడ అయినా ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లు లేనిచోట్ల ఈ ఇబ్బంది ఉండడం సహజమే. ఎలక్టెడు రిప్రజెంటేటివ్స్ మీద సర్‌చార్జి పద్ధతి తీసివేయాలి. ఈ విషయంలో మంత్రిగారు కూడా వాగ్దానం చేసి ఉన్నారు. టాక్సు వసూలు చేయదనేలాంటి చిన్న చిన్న వాటిలో సర్‌చార్జి చేసి చాలామంది మంత్రుల దగ్గిర అపీలు పెట్టుకున్నారు. ఈ సర్‌చార్జి గురించి పునరాలోచన చేయాలని తీసివేయాలని కూడా కోరుతున్నాను.

పోరంబోకు లాండ్సు ప్రభుత్వం నుంచి ఇవ్వడం జరిగింది. ఆదేశాలు ఇవ్వడం జరిగింది మంత్రిగారు కాన్ఫరెన్సులలో కూడా గ్రామపంచాయితీలకు పోరంబోకులు వప్పజెప్పాలని కలక్టర్సుతో డేట్సు ఫిక్సు చేశారు. కానీ అమలు చేయడం లేదు. వాటిపైన ఉండబడే యాజమాన్యం పట్టాలు యాజమాన్యం కూడా చేసి ఏదైనా చెట్లుగాని, వృక్షాలుగాని, వాటిద్వారా ఆదాయం సంపాదించుకునే దును పోరంబోకులు అటువంటివి కూడా వెంటనే వప్పజెప్పడానికి ఎన్నో రోజులు నుంచి చెప్పినారు. అయినా అమలుపరగడంలేదు. కాబట్టి శాసనం ద్వారా చేస్తారా? లేక రెవెన్యూ శాసనంలో ఏమన్నా మార్పు చేస్తే బాగుంటుంది. ఫిషరీస్ డిపార్టుమెంటువారు చెరువులు పంచాయితీలను ఇవ్వకొడదని, ఇవ్వాలని ఒక సమస్య ఉంది. గ్రామాలలో ఏవైనా సొసైటీలు ఉంటే ఇవ్వాలా లేక పంచాయితీలకు ఇవ్వాలా అని ఫిషరీస్ డిపార్టుమెంటు ఇప్పటికీ సందిగ్ధంలో ఉంది. ఇప్పటికీ ఫైలు అక్కడా, ఇక్కడా పోవడం జరుగుతున్న కార్యక్రమం. కాబట్టి బిల్లులో ఈ విషయం నిర్దిష్టంగా చేరిస్తే బాగుంటుంది. వెంగళరావుగారి రిపోర్టు గురించి మంత్రిగారు చెప్పారు. ఇది మొత్తం రాష్ట్రంలో ఉండే పంచాయితీలకు శాసనసభ్యులందరకు కూడా పంపించడం జరిగింది. ముఖ్యంగా మద్రాసులో ఈ పంచాయితీరాజ్ బాడీస్‌కు పంచాయితీలకు ప్రభుత్వం ఏ విధంగా ఆర్థికంగా సహాయ పడుతున్నది దాంట్లో చాలా వివరంగా చెప్పారు. నేను మంత్రిగారు, సెక్రటరీగారు తమిళనాడులో పర్యటన చేసినప్పుడు చెప్పిన ప్రకారం ఈ రిపోర్టులు నరసింహం రిపోర్టు, వెంగళరావుగారు రిపోర్టు ఆ విధంగా సమకూర్చుకుని బ్రహ్మాండంగా పని చేస్తున్నాయి. ఆ పద్ధతేగాని నరసింహం చెప్పినట్లు లాండు రెవిన్యూ డబుల్ చేసారు. గ్రామ పంచాయితీకి ఇవ్వడం మాత్రం జరగడం లేదు. ఈ వచ్చిన ఆదాయంలో 50 శాతం నరసింహం రిపోర్టులో చెప్పారు. ఫైనాన్సు గురించి మన దేశమే కాకుండా జపానులో ఉండే పద్ధతి ఏవిధంగా ఫంక్షన్ చేస్తున్నాయో వెంగళరావుగారు, నరసింహంగారు కూడా వివరంగా చెప్పారు. సేల్సుటాక్సు, ఎంటర్‌టైనుమెంటు టాక్సులలో ఇంత శాతం ఇవ్వాలని చెప్పడం జరిగింది. గ్రామ పంచాయితీలకు వచ్చిన ఆదాయంలో ప్రభుత్వం పంచాయితీరాజ్ ఇనిస్టిట్యూషన్సు ఆదాయంలో 50 శాతం గ్రామ పంచాయితీలకు ఇవ్వాలని వెంగళరావు రిపోర్టులో వెంగళరావుగారు చెప్పారు. గ్రామ పంచాయితీలను పటిష్టం చేయాలంటే ఆర్థిక పరిస్థితి హవుస్ టాక్సు వెయ్యాలని, అదేవిధంగా నరసింహంగారు ఎంతో ముందుకు పోయి పంచాయితీరాజ్ ఫైనాన్సు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ రిపోర్టులో చేయడం జరిగింది. ఎందుచేతనంటే బ్యాంకుపలోను ఇవ్వడానికి కొన్ని పంచాయితీలు డబ్బు ఎక్కువ నిల్వ ఉండవచ్చు, కొన్ని సమస్యలు ఉండవచ్చు. జిల్లాపరిషత్తులలో కూడా జనరల్ ఫండ్సు ఉండవచ్చు. బీహారులో, ఉత్తర ప్రదేశ్‌లో ఇటువంటి కార్పొరేషన్స్ నడుస్తున్నాయి. ఎంత మొత్తం అయితే పంచాయితీ బాడీస్ కలెక్టు చేస్తాయో, అంత మొత్తం ప్రభుత్వం ఇచ్చి దానిని కూడా ఈ పంచాయితీరాజ్ కార్పొరేషన్‌కు ఇచ్చి, ఏర్పాటు చేయడానికి తప్పకుండా ఆలోచించాలి. ఈ పంచాయితీరాజ్ ఏ విధంగా ఆర్థికంగా బలపడడానికి ఈ లోన్సు ఇవ్వడానికి ఫైనాన్సు కార్పొరేషన్ చాలా

అవసరం. దాదాపు 20 కార్పొరేషన్సు ఏర్పాటు చేయబడి ఉన్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో సంబంధం ఉన్న ఈ బాడీస్‌కు ఫైనాన్సు కార్పొరేషన్ లేక పోవడం చాలా విచారకరం. కాబట్టి తప్పకుండా ఈ ఫైనాన్సు కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని నేను మరీ మరీ కోరుతున్నాను. ఎన్ని కార్పొరేషన్స్ వెంగళరావుగారు ఏర్పాటు చేసినారో అధ్యక్షుల వారికి తెలుసు. పంచాయితి చాంబర్ అధ్యక్షులుగా, జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఉన్న వెంగళరావుగారు, సమితి వ్యవస్థతో సంబంధం ఉన్న లక్ష్మణ్ దాస్‌గారు ప్రవేశపెట్టిన పంచాయితీ రాజ్ బిల్లులో నేను కొన్ని మార్పులు చెప్పడం జరిగింది. అవసరం అయితే మంత్రిగారు సభ్యులతో దీని విషయమై సమాలోచనలు చేసి ప్రభుత్వం కొన్ని అమెండ్‌మెంట్స్ తెచ్చినట్లతే బాగా ఉంటుంద. నేను చెప్పినవి కూడా చిన్న చిన్న అమెండ్‌మెంట్స్. మేము ప్రవేశ పెట్టాము కాబట్టి పునరాలోచించము అనే విషయం కాదు. సెలక్ట్ కమిటి సభ్యుల దృష్టికి రాకుండా ఉంటాయి. ఈ యొక్క సమావేశాలు పెట్టి, ప్రతి సర్‌పంచ్ సమావేశంలో, సమితి అధ్యక్షుల సమావేశంలో, చాంబర్‌లో, సమితి అధ్యక్షులతో, జిల్లా పరిషత్ అధ్యక్షులతో రెండు మూడు రోజులు కూర్చుని చర్చలు చేసిన తర్వాత తెలుసుకున్న విషయాలు. కనీసమైన అమెండ్‌మెంట్స్‌ను అంగీకరించాలని ఈ సూచనలు మీ ద్వారా ప్రభుత్వానికి చేస్తున్నాను. తపకుండా ఆమోదించాలని కోరుతున్నాను. పంచాయితీ రాజ్ ఆర్థిక వ్యవస్థను బలపరచడానికి ఈ సూచనలు అంగీకరించడంతో పాటు సర్‌పంచ్ ఎలక్షన్స్, డైరెక్టు ఎలక్షన్స్ పెట్టారు. అందుకు అభినందిస్తున్నాను. వారు ఈ రిజర్వేషన్స్ గురించి తప్పకుండా పరిశీలిస్తారని ఆశిస్తూ ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను. 11.20 a.m.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— అధ్యక్షా, పంచాయతీరాజ్ మంత్రిగారు ఆయన స్పీచ్ మొదలుపెడుతూ గాంధిగారిని ఎదుటపెట్టి చెప్పారు. గాంధిగారు చెప్పిన మాటలలో వారు ఒకమాట అయినా పాటించారా అని అడుగుతున్నాను. ఎప్పుడయినా అవసరం అయితే గాంధిగారు యిలా చెప్పారు. నెహ్రూగారు యిలా చెప్పారు. అవి చేయాలి అని చెప్పడమేగాని. 28 సంవత్సరాలు అయినది స్వరాజ్యం వచ్చి. పంచాయితీరాజ్‌లో జరుగుతున్న జవకతవకలు అందరికీ తెలుసు. ఈనాడు అక్కడ రోడ్సు లేవు. త్రాగే నీళ్లు లేవు. వారికి సేద్యానికి నీళ్లు లేవు. చెరువులు లేవు. హాస్పిటల్స్ లేవు. పశువులకు వెటనరి హాస్పటల్స్ లేవు, ఏమిలేకుండా ఈనాడు మనం గట్టిగా చెప్పుకుంటున్నాము. ఇప్పుడు 20 సూత్రాలు అన్నారు. ఈ 20 సూత్రాల ప్రోగ్రాములో ఒకటి అయిన సరిగా చేశారా చెప్పండి, 20 పాయింట్స్ ప్రోగ్రాములో ఒక పాయింటును అయినా మేము తీసుకొన్నాము అని ఒక పాయింటును తీసుకోండి. ఒక పాయింటును మొదలుపెట్టి దానిని పూర్తి చేసిన తరువాత మిగతా పాయింట్సు తీసుకోండి. ప్లాట్‌ఫారమ్స్ మీద, అసెంబ్లీలో పేద ప్రజల గురించి చేయాలని అని చెప్పినంతమాత్రాన సరిపోదు. నిజంగా ప్రజలకు మేలుచేస్తున్నామా, చేయగలమా అని ఆలోచించుకోండి. నోటికివచ్చినట్లుగా చెప్పేస్తే అది బాగా ఉండదు. పెద్యూల్డు కాస్టును తీసుకోండి,

షెడ్యూల్డు ట్రైబ్స్‌ను తీసుకోండి. 28 సంవత్సరాలు చైర్మనుగా షెడ్యూల్డు కాస్టువాడు వచ్చాడా, షెడ్యూల్డు ట్రయిబ్స్‌వాడు వచ్చాడా? ఎన్నిసార్లు వచ్చినా వారే వస్తారు. చదువులేనటువంటి అతను చైర్మనుగా ఉంటారు. చదువుకొన్న వారు ఎంతోమంది షెడ్యూల్డు కాస్టుస్‌లో షెడ్యూల్డు ట్రైబ్స్‌లో ఉన్నారు. వారికి ఎందుకు అవకాశం దొరకలేదు? దాని విషయంలో చెపుతారు అనుకుంటాను. జిల్లాపరిషత్‌లలో, సమితులలో షెడ్యూల్డు కాస్టుస్‌వారికి పర్సెంటేజ్ అనే మాటే లేదు. చీఫ్ మినిస్టరుగారితో రిప్రజంటేషన్ చేసిన తరువాత అక్కడక్కడ తీసుకుంటున్నారు గాని అసలు ఏ జాబ్‌లలో సమితులలో లేరు, జిల్లాపరిషత్తులలో లేరు. ఇప్పుడు యిండ్లు కట్టించాము అన్నారు. కట్టించిన యిండ్లలోకి వారు పోవడం లేదు. ఈ విధంగా డబ్బు వృధా చేయడం జరుగుతోంది. పంచాయితీరాజ్ మంత్రిగారు ఇక్కడ చెప్పినంత మాత్రాన కాదు. కష్టపడి నిజంగా ఈ ప్రోగ్రాములో ఫలితం పొందాలంటే వారే స్వయంగా ఈ విషయాలన్నీ చూడాలి. సమితి ప్రెసిడెంట్ చేస్తారు, డిపార్టుమెంట్ చేస్తుంది, ఎవరో చూస్తున్నారు అంటే కాదు. ఎలక్షన్స్ విషయంలో చెప్పలేదు. ఇప్పటికే ఒక సంవత్సరం పొడిగించారు వారేనా సర్‌పంచ్, సమితి ప్రెసిడెంట్. రెవిన్యూవారు ఎన్ని పనులు చేస్తారు, ఎలక్షన్స్ తొందరగా పెడితే బాగా ఉంటుంది. అక్కడ వారికి ఎన్ని యిబ్బందులు ఉన్నాయి. షెడ్యూల్డు కాస్ట్ వారికి త్రాగే నీళ్ళకొరకు బావులు కూడా త్రవ్వించలేదు. ఇంతవరకు ఎలక్ట్రిసిటి యివ్వలేదు. ప్రతి ఊరికి కరెంట్ కావాలి. 28 సంవత్సరాలు అయినా కూడా కరెంట్ యివ్వలేని పరిస్థితిలో ఉన్నాము. ఇందిరాగాంధి ప్రోగ్రామ్‌లో భూములు యిస్తున్నాము అంటున్నారు. భూములు తీసుకొని వారిని ఏమి చేయమంటారు? సరైన పనిముట్లు యిస్తున్నారా? ఏమి యిస్తున్నారు? ఆ భూములు అలాగే పడి ఉన్నాయి. 20, 30 రూపాయలు యిస్తే ఈ భూములు ఎవడికో వెళ్ళిపోతాయి. ఎవరిని సంతోషపరుస్తున్నారు? ఎవరు లాభం పొందుతున్నారు? హరిజనులకు యిస్తున్నాము, గిరిజనులకు ఇస్తున్నాము అంటే ఏ హరిజనుడు సంతోషపడ్డాడు. నా ఏరియా వదలిపెట్టండి. మీ ఏరియాలో చెప్పండి. మినిష్టర్‌గారి ఏరియాలో చెప్పండి. ఎంతమందికి భూములుయిచ్చారు. ఇచ్చిన భూములు ఎంతమంది వాడుకున్నారు? అందులో ఫలాలు పండిస్తున్నారు, ఏమి చేస్తున్నారని ఆలోచిస్తే బాగా ఉంటుంది. అక్కడక్కడ బావులలో చెరువులలో చేపలు ఉంటాయి. దానిక్రింద సొసైటీస్ ఫారంచేసి వారికి యివ్వండి. ఆక్షన్ పెడతారు. ఎవరికో వెళ్ళిపోతాయి, కాని జెస్త కులానికి సంబంధించిన వాడికి రాదు. ఆ విధంగా గాకుండా ఆ సొసైటీస్ ఫారమ్ చేసినట్లయితే బాగా ఉంటుంది.

(Mr. Deputy Speaker in the Chair)

ఇన్‌కం లేదు. కలెక్టు చేయాలి. ఎట్లా కలెక్టు చేయాలి. వారికి ఏ సదుపాయాలు యివ్వలేకపోతున్నాము. రోడ్స్ వేస్తున్నామా, ఏమి చేస్తున్నామని వాళ్ళదగ్గర వసూలు చేయగలము? సేల్స్ టాక్స్ నుంచి పర్సంటేజి పెటాలి.

టీడికి సంబంధించి వసూలు చేసేదానిలో పర్సంటేజి పెట్టాలి. పల్లెటూళ్లు ఎలా బాగుపడతాయి? సిటీలలో ఫాన్స్ ఉంటాయి, సోఫాలమీద కూర్చుంటాము. పల్లెటూరి ప్రజల సంగతి ఏమి ఆలోచిస్తాము? ఆర్ టి.సి బస్‌లు నడుస్తున్నాయి. దానినుంచి కూడ పర్సంటేజి వచ్చేలాగా చూడాలి. సర్‌చార్జి పెట్టి కలెక్టుచేసేలాగా చూడాలి. వెంగళరావుగారి కమిటి, నరసింహంగారి కమిటి ప్రకారంగా యిందులో రాలేదు. ఆ కమిటివారి ప్రకారంగాకూడా చేస్తే బాగుంటుంది. ఎలక్షన్ పెడితే బాగుంటుంది. సమితి ప్రెసిడెంట్, జిల్లా పరిషత్ చైర్మన్ ఒకరంటే ఒకరికి పడదు. వీరి యిద్దరి మధ్య ప్రజలు నలిగిపోతారు. ఇటువంటివి ఉన్నాయి. సమితి ప్రెసిడెంట్‌గా ఉండి మళ్ళీ యిక్కడ ఎమ్.ఎల్ ఏ.గా రావడానికి వీలు లేకుండా చేయాలి. రెండు పోస్ట్స్‌లో రావడం బాగా ఉండదు. ఒక్కొక్కరికి రెండు పోస్ట్సు గాకుండా చైర్మన్‌గా ఉండేవారు చైర్మన్‌గానే ఉండాలి ఎమ్.ఎల్.ఎ.గా ఉంటే ఎమ్.ఎల్.ఏ గానే ఉండాలి. చైర్మన్‌గా ఉండి ఎమ్. ఎల్. ఏ.గా పోటీచేసే అవకాశం లేకుండా చేయాలి. షెడ్యూల్డు తరగతులకు షెడ్యూల్డు ట్రైబ్స్‌కు గ్రామాలలో చాలా కష్టంగా 11-30 a.m ఉంటున్నది. వారి పిల్లలు చదువుకోడానికి సరైన పాఠశాలలు లేవు. స్వతంత్ర్యం వచ్చి 28 సంవత్సరాలైనప్పటికి వారి బిడ్డలకు చదువులు లేవు. షెడ్యూల్డు తరగతికి చెందిన టీచరు ఎవరైనా గ్రామానికి పోతే నీ కులం ఏమిటి అని అడుగుతారు. నిజం చెబితే వానికి ఉండడానికి స్థలం కూడా ఇవ్వరు. ఆతడు ఎక్కడ ఉండాలి, ఎక్కడ వంట చేసుకోవాలి? పిల్లలకు ఏమి చదువు చెప్పాలి? పట్టణాలలో ఉన్న మనకు ఇవన్నీ తెలియవు. గ్రామాలలో ఉన్నవారికి ఎక్కువ సదుపాయాలు కల్పించిననాడు మన దేశం బాగుపడుతుంది. షావుకార్లు చెవివద్ద టెలిఫోను పెట్టుకుని వ్యాపారం చేస్తూంటారు. రైతు ఉత్పత్తి చేసిననాడే ఆతని వ్యాపారం సాగుతుంది. గ్రామాలలో త్రాగడానికి నీళ్ళు లేవు. హాస్పటల్సు లేవు. ప్రసూతి సౌకర్యాలు లేవు. కాన్పు ఉంటే డోలీ కట్టుకుని పదిమైళ్ళు తీసుకువెళ్ళవలసిన పరిస్థితులు. ఈ విషయాలు తెలిసీ తెలియనట్లు ఉండకూడదు. నేను చెప్పిన విషయాలు ఆలోచించి మంత్రిగారు సమాధానం చెబుతారని అనుకుంటున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :—అధ్యక్షా, గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. దేశం దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంలో ఈ బిల్లు తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయం. పూజ్య బాపూజీ, కీర్తిశేషులైన నెహ్రూజీ ప్రవేశపెట్టినది పంచాయతీరాజ్యం. గ్రామ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి వీలుగా అగ్రనాయకులు స్థాపించిన వ్యవస్థ ఇది. నెహ్రూజీ హస్తములతో స్థాపించిన వ్యవస్థ ఇది. చాలా మంచి ఉద్దేశాలతో ఈ బిల్లును తీసుకువచ్చారు. పంచాయతీ సర్పంచ్‌ను పంచాయతీ సమితి అధ్యక్షుని ప్రత్యక్ష ఎన్నికద్వారా ఎన్నుకోవడం అనేది ఇందులో ప్రవేశపెట్టారు. ఇది చాలా ప్రాముఖ్యమైన విషయం. అంతటితో ఆగకుండా జిల్లా పరిషత్తు అధ్యక్షునికి

కూడా ప్రత్యక్ష ఎన్నికద్వారా ఎన్నిక ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని నా అభిప్రాయం. ఇంతవరకు తెచ్చి దీనిని అడ్డుకోవడం మంచిది కాదు మనం నిజమైన ప్రజాస్వామ్య రాజ్యంలో ఉంటున్నాము కనుక జిల్లా పరిషత్తు చైర్మనును కూడా, పంచాయతీ సర్ పంచ్, పంచాయతీ సమితి అధ్యక్షుల మాదిరిగా ప్రత్యక్ష ఎన్నిక ద్వారా వచ్చేటట్లు చేయాలని నా అభిప్రాయము! అటువంటి సవరణ బిల్లులో తీసుకురావాలని నేను అభిప్రాయపడుతున్నాను. పంచాయతీ రాజ్ సంస్థల ఆర్థిక స్థోమతు గురించి చాలామంది చెప్పారు. అక్కడ వసూలయ్యే ప్రభుత్వనిధులలో 50 శాతం పంచాయతీరాజ్ సంస్థలకు వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. శాసన సభ్యులకు ఈ సంస్థలలో సరైన ప్రాతినిధ్యం లేకపోవడంబాగా లేదు. పంచాయతీ సమితిలోను జిల్లా పరిషత్తు కమిటీలలోను శాసన సభ్యులకు గౌరవమైన ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాను. జిల్లాపరిషత్తు కమిటీలలో దేనికైనా ఒక దానికి చైర్మన్‌గా ఉంటే బాగుంటుందని నా అభిప్రాయం. ఉద్యోగాల సెలక్షన్ కమిటీలలో ఇద్దరు ముగ్గురు అనధికారులు ఉంటారు. అందులో షెడ్యూల్డు కులాల వారికి ప్రిఫరెన్సు ఇస్తారని ఆశిస్తున్నాను. శాసన సభలోను పార్లమెంటులోను వారికి రిజర్వుడ్ సీట్సు ఉన్నాయి. పాల్ గారు చెప్పినట్లు వారు ఎక్కువ జనాభా ఉన్నచోటనైనా వారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. జివో వస్తున్నదని విన్నాను. ఐతే చాలా సంతోషం, పంచాయతీ అధ్యక్షులకు సమావేశం జరిగినప్పుడు కొంత సిటింగ్ ఫీజ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పంచాయతీ సర్పంచ్ తాలూకా ఆఫీసుకు పోయినా కలెక్టరేటుకు పోయినా, గుర్తించడం లేదు. వారికి గౌరవమైన గుర్తింపు వచ్చే టట్టు చూడాలని కోరుతున్నాను. అధికారపూర్వకంగా వారికి అటువంటిది కల్పిస్తారని ఆశిస్తున్నాను. పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులను పొడిగించి ఐదారు మాసాలైనది. టీచర్లను అనధికారులున్నప్పుడు రాజకీయాలలో ఉపయోగించుకుంటారని ఎక్కడకు పడితె అక్కడకు ట్రాన్స్‌ఫర్సు చేస్తారని అనే వారు, ఇప్పుడు టీచర్లుకూడా తెలుసు-న్నారు. మీరు అన్యాయం చేస్తారు అనుకునేవారం, మీరుంటేనే బాగుండేది.అధికారులు ఇష్టంవచ్చినట్లు బాధిస్తున్నారు ట్రాన్స్‌ఫర్సు చేస్తున్నారు అని ఇప్పుడు వారు కూడా అంటున్నారు, ప్రజలచేత ఎన్నుకోబడిన వారిచేత అవి నడపాలి. అందుచేత వీటికి ఎన్నికలు జరిపించాలని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ బిల్లులు తెచ్చినందుకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారిని అభినందిస్తు వారికి ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

11-40 a.m. శ్రీ సి. వి. కె. రావు :—మిస్టర్ డిప్యూటీ స్పీకర్ సర్. గ్రామ పంచాయతీ ఎమెండుమెంటు బిల్లు సెలెక్టు కమిటీ 18 సార్లు కూర్చుని యింత అద్భుతమైనటువంటి నివేదికను అందజేశారు. పంచాయతీ సమితులు జిల్లా పరిషత్తు ఎమెండుమెంటు బిల్లుపైన సెలెక్టు కమిటీవారు సుమారు 21 సార్లు కూర్చుని యీ గ్రంథాన్ని మాముందు ప్రవేశపెట్టారు. దానిమీద మంత్రిగారు యిందులో వ్రాసినవి మాకు జీర్ణంకాలేదేమోనని యింకా బాగా జీర్ణం కావడానికి గాంధీగారివి నెహ్రూగారివి వెంగళరావుగారివి సూక్తులు వినిపించారు. యిది 15,923 పంచాయతీలకు సంబంధించిన వ్యవహారం. 324 సమితులకు సంబంధించిన

వ్యవహారం. అన్ని జిల్లా పరిషత్తులకు సంబంధించిన వ్యవహారం. అసలు పంచాయతీ వ్యవస్థ ఏర్పడింది. గాంధిగారి పేరుచెప్పుకొని బ్రతకడానికా? లేకపోతే శాసన సభలకు పని కల్పించడానికా? పంచాయతీ వ్యవస్థ ఎందుకంటే గ్రామాలలో నివశించే ప్రజలకు కనీస సదుపాయాలు కలగ చేయడానికి అది ఒక యిన్స్టుమెంటు మెకానిజం. మేము బిల్లు తెచ్చాము మీరు ఆమోదించాలి అనే పద్ధతిగా వ్యవహారం కనబడుతోంది. గ్రామాలలో నివశించేవారు పట్టణాలలో నివశించేవారు అవి రెండు తరహాల మనుషులున్నారు. అన్నిటికీ అడుగున పంచాయతీ, దానిపైన మెట్టుమీద సమితి దానిపైన పరిషత్తు ఉన్నది. శాసన సభలు తరువాత ఉన్నాయి. మనది ఎటువంటి ప్రజాస్వామికం అనిటట్లయితే నామనిషివి, మన మనిషిని ఎన్నుకుని తద్వారా వ్యవహారం చేసేస్తున్నాము. యిది ప్రజలకు సంబంధించిందే. నేను .కాదనను. నాకు తెలుసు. అయితే మనం ఏ అంశం అమలు పెట్టాలి? గ్రామాలలో ఉన్నవాళ్లకు రోడ్డులు ఉండాలి. లైటులు ఉండాలి. స్కూళ్ళు ఉండాలి. ఆస్పత్రిలు ఉండాలి. ఉన్నాయా? గాంధిజి యిది చెప్పారు. నెహ్రూగారు చెప్పారు. యిందిరాగాంధి చెప్పారు. వెంగళరావుగారు చెప్పారు అని అవి అన్నీవల్లించి గారడీ చేయడానికి పూనుకోవడం, దేశాన్ని గారడీ చేయడానికి పూనుకోవడం పత్రికలు నింపడానికి పూనుకోవడం నాకు నచ్చదు. గ్రామాలలో కనీస సదుపాయాలు కలగచేయగలుగుతున్నామా అని ప్రశ్నించుకుంటే తెలుస్తుంది. లేదు. వర్గ దృక్పథం మినహాయించి సామాన్యప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఒక ఇన్స్టుమెంటు ఒక మెకానిజం తయారు చేయాలి. కాని అక్కడ మనం ఫెయిల్ అయ్యాము. డబ్బు ఎలా రావాలి అని ఒక వ్యవహారం చెప్పారు. డబ్బు ప్రధానమా? పని ప్రధానమా అని అనుకున్నప్పుడు ప్రజల సౌకర్యం ప్రధానం. అందుకు రివిమ్యూ మంచి యింత అని, అది చేస్తున్నాము యిది చేస్తున్నాము అని ఊరికే గారడీ చేస్తున్నాము. గ్రామాలను అభివృద్ధి పరచడానికి పంచాయతీలు సక్రమంగా పనిచేయాలని మన శాసన సభ ప్రభుత్వాన్ని నడిపే పద్ధతిలో ఆదేశించవలసి ఉంటుందని ఆదేశాన్ని నేను యిస్తున్నాను. పంచాయతీలు, సమితులు పరిషత్తులు విషపూరితమైనాయి. అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని సవరణలు పెట్టాము అంటూ ఉన్నారు. పెండ్లి కొడుకు వస్తాడు. పెండ్లి కూతురు వస్తుంది. కట్నాలు కానుకలు యిస్తారు. పెళ్ళి చేస్తారు. యివి అన్ని ప్రధానం కాదు. పెండ్లికొడుకుకు మంచి లక్షణాలు ఉండాలి. ఈ వాడు సమితిలో గాని, పంచాయతీలో గాని ఎన్నిక అయ్యే సర్పంచికి గాని, ప్రెసిడెంటుకు గాని వారి లక్షణాలు ప్రజలకు అనుకూలంగా వుండాలి. ప్రజలకు సేవ చేయడం అనేది ప్రధానంగా ఆ మనిషికి వుండవలసిన లక్షణం. అది లేనే లేదు. నామనిషి పైకి రావాలి. యితరులు అణగిపోవాలి అనే విషపూరితమైన వర్గ దృక్పథం ఏర్పడింది. Possession of authority and power at this level is going on. That is the root cause of the whole trouble. Therefore you want to cheat us, you want to let us down as though you are going to bring some kind of a wonderful reform in the election of panchayat, sarpanch or President and the Chief of the Zilla

Parishad. కనుక యిది నేను చాలా ఆలోచిస్తూ వున్నాను. నా మాట లెక్క లేదు. యీ పరిధి దాటి పోయి వుపన్యాసము యిస్తున్నాను అనక Sarpanch of a Panchayat must be a proper man. Is there dearth in the country that there is no proper man. అందుకు ఈ శాసన సభ సహాయంగా ఉండాలి. ధనవంతుడు ప్రజలను మోసము చేస్తూ ఉంటే డిస్‌క్వాలిఫై చేయవలసి ఉంటుంది. వారిలో నిజాయితీ ఉండేటట్లు చూడాలి. రాష్ట్రానికి శాసన సభ శాసనాన్ని చేసినప్పుడు పంచాయతీ సమితుల్లో ఎటువంటి మనుషులు ఉండాలి అనేటటువంటి నిర్వచనం చేయాలి. పార్టీ సంకుచిత దృక్పథాన్ని తయారు చేస్తుంది. ఛోట జమీందారు సమితి చీఫ్‌గా వస్తాడు. కొంచెం పెద్ద జమీందారు జిల్లా పరిషత్తు చీఫ్‌గా వస్తారు. నేను కోరేది ఏమిటంటే ఈ విధానంలో మార్పు తీసుకువస్తే తప్ప మనం లక్ష ఎమర్జన్సీలు తీసుకువచ్చినా ఈ దేశం బాగు పడదు. దీనిని గురించి ఆలోచించాలి. ఇది నేను శాస్త్రము గా విమర్శిస్తున్నాను. నో-కాన్ఫిడెన్స్ లేకన్నారు. అది అనవసరం. ఈ ఎన్నికల విధానంలో నా మిత్రులు నాగిరెడ్డిగారు 20 సంవత్సరాలు సర్‌పంచిగా ఉన్నారు. వారు మంచి సేవ చేసి ఉండవచ్చు. వోటర్లు గ్రుడ్డిగా వోటు వేస్తారు. లేకపోతే సర్‌పంచిగా ఉన్నటువంటి మనిషి 20 సంవత్సరాలు సర్‌పంచిగా ఉండలేడు.

శ్రీ వంకా సత్యనారాయణ:— పాయింట్ ఆఫ్ ఆర్డర్. అధ్యక్షా మన హౌసు సభ్యుడు నాగిరెడ్డిగారు 20 సంవత్సరాలు సర్‌పంచిగా చేస్తే వోటర్లు గ్రుడ్డిగా వోటు వేశారని అన్‌పార్లమెంటరీగా వారు ఆ మాట వాడారు.

శ్రీ సి. వి. కె. రావు:—లేదు. అది కాదు.

Mr. Deputy Speaker: —He is denying that.

శ్రీ సి. వి. కె. రావు:— వాళ్లు గ్రుడ్డివాళ్లు కనుకనే మీకు ఓటు వేశారు నాకు వోటు వేశారు. అందుకునే మనం అంతా ఇక్కడ ఉన్నాము. మీకు మాస్కోనుంచి ఆదేశమేమీ రాలేదు. ఈ దేశం ఇందిరా గాంధీ భజనలో ఉంది ఏమైనా వారి మనస్సు నొప్పించి ఉన్నట్లయితే నేను విచారిస్తున్నాను.

ఇప్పుడు ఎటువంటి మనుష్యులు ఎన్నిక కావాలనే అంశము మీద మనము ఈరోజున నిర్ధారణ చేయవలసి వుంటుంది. దీనిని ఏదో గొప్పగా చేశాము అంటే హర్షించలేకుండా వున్నాను. మనస్సు విప్పి చెప్పాలని కోరుతున్నాను. మనము ఎంత విషపూరిత వాతావరణములో వున్నప్పటికీ మనస్సు విప్పి చెప్పాలి. పదవులు లేక ఎట్లా గిలగిల కొట్టుకొంటున్నారో మంత్రిగారు చెప్పాలి. మంత్రిగారికి తెలుసునో తెలియదో కాని పదవులు లేక క్రిందిస్థాయిలో గిలగిల కొట్టుకొంటు న్నారు. ప్రజలకు సేవ చేయాలని కాదు. గాంధీగారి పేరు చెప్పుకొని వారు డబ్బా వాయిస్తున్నారు గాంధీగారు ఏ మంత్రి పదవినైనా తీసు కున్నారా? ఏ ప్రధాన మంత్రి పదవిని అయినా అధిష్టించారా? చేయలేదు. వారు వున్నది ఉన్నత పదవి కనుక ఏ మంత్రి పదవి అలంకరించ లేదు. కాని ఇప్పుడు పదవిలో లేకపోతే ఎట్లా దానిలో ప్రవేశపెట్టాలో అనే

దృక్పథము, ఆలోచనతోనే పైన రంగు పూస్తున్నాము. డెమొక్రటిక్ ధోరణిలో లేదని చెబుతున్నాను. పార్టీ సంకుచిత దృక్పథముతో చూడకూడదు. పేదవాడు, ధనవంతుడు అనే దానితో నిమిత్తము లేకుండా ఆ గ్రామములలో వున్న సత్పురుషులను ప్రజలకు సేవచేసేవారిని, అధికారము దుర్వినియోగము చేయని మనుష్యులను తీసుకువచ్చే ప్రయత్నములో వున్న పాలక వర్గము చేయ లేదా అని అడుగుతున్నాను దానికి పూనుకోదలచుకోలేదు. దానికి పూనుకొంటే ట్రెజరి బెంచీలు రెండు నిమిషాలలో ఖాళీ అయిపోతాయి. ఖర్మకాలిన వారు వస్తారు. కాని ఎవ్వరూ వుండలేరు. అందువల్ల ఎన్నికలకు సంబంధించిన వ్యవహారమును హర్షించలేకుండావున్నాను.ఇది సాధ్యమా కాదాఅనవచ్చు.స్వాతంత్ర్యమువస్తుందనుకొన్నామా?బ్రిటిష్‌వారు200సంవత్సరములు పాలించినతరువాత స్వాతంత్ర్యము వస్తుందనుకొన్నామా? ఆంధ్రప్రదేశ్ వస్తుందనుకొన్నామా? ఇవన్నీ సాధ్యమైనవి కదా.మంచిని తెలుసుకొని ఆచరణలో పెట్టడానికిపూనుకోవాలి. ఇది అసాధ్యమని నేను అనుకొనడము లేదు. ఇక ఫైనాన్స్ విషయము. ఫైనాన్సెస్ ప్రధానమా? ప్రజల అవసరాలు తీర్చడము ప్రధానమా? ప్రజల అవసరాలను తీర్చడానికి డబ్బు వుండాలి కదా అంటారు. డబ్బు ఎక్కడనుంచి వస్తుంది? పన్నుల రూపములో రావాలి కదా అంటారు. ఈ నాడు దేశములో డబ్బు లేదా? లక్షల రూపాయలు ఖర్చుపెట్టి శాసన సభ్యులు, యమ్.పి.లు ఎట్లా అవుతున్నారు? డబ్బు లేదనే సమస్య కాదు. పరిపాలనా యంత్రాంగములో వున్న డబ్బును సద్వినియోగము చేయవచ్చు. అవసరమైతే అప్పు చేయవచ్చు. రోడ్స్, లైట్స్, స్కూల్స్, మంచినీటి సౌకర్యము. గ్రామాలలో వున్నవారు పశువులు కాదు మనుష్యులు అనుకొని—ఆ సౌకర్యములన్నీ కలుగచేయవచ్చు. ఫైనాన్సెస్ విషయము చాలా లోతైన సమస్య. దిక్కులేని రష్యా జార్ ప్రభుత్వము క్రింద వుంది. దానిని ఈనాడు మనము వెళ్ళి చూస్తున్నాము. నేను చూడలేదనుకోండి. దాన్ని గురించి తెలుసుకొన్నాం.

ఆ దిక్కులేని దేశము దిక్కువున్న అమెరికా, బ్రిటిష్ రాజకీయ వేత్తలను ఆహ్వానించారా? వారికి డబ్బు ఎక్కడనుంచి వచ్చింది? ప్రపంచ బ్యాంక్‌ను అడగలేదే. అందువల్ల డబ్బు విషయములో గారడీ చేయవద్దు. ధనవంతుడు ధనవంతుడు అవుతున్నాడు. పేదవారు పేదవారుగానే వుంటున్నారు. అందువల్ల దేశములో వున్న సిరిసంపదలను ప్రజలకు అందుబాటు చేయాలి. దానికి మార్గము చూడాలి ఏదో 10 మంది చర్చించారు 13 సిటింగ్స్ పెట్టాము అని కాదు. You ought to furnish to this Supreme House the correct data as to wherefrom you are getting the finances. You are not telling that, because you do not want to tell the truth. As such, I find you guilty of falsifying things. ప్లానింగ్ యుగము అంటున్నాము. ఇక్కడ గత 10సంవత్సరాలుగా వున్నాము. 16,000 గ్రామాలు వున్నాయి. మీకు ఓటు చేసే మనుష్యుల క్రింద, అణగద్రొక్కే మనుష్యుల క్రింద నిర్ధారణ చేసుకొంటున్నారు కాని ఈ 16,000 గ్రామాలలోను రోడ్స్ ఎట్లా వున్నాయి? మంచినీటి సౌకర్యము ఏమి వుంది? ఎంతమంది ప్రజలు మంచినీటి సౌకర్యము లేకుండా వున్నారు? ఎంతమంది లైట్ సౌకర్యము లేకుండా

వున్నారు అనేవి ఏమైనా వారు చెప్పారా? చెప్పగలరా? ఏమీ లేదు. శాంపిల్ వ్యవహారము మంచిదికాదు. షో రూమ్ డెమక్రసీ అంతము కావాలి. ఒక జిల్లాను తీసుకొని ఆదర్శముగా చేశామని చెప్పండి ఒక మంత్రిగారి నియోజక వర్గము తీసుకోండి. దానిని ఆదర్శముగా చేశామని చెప్పండి. అందువల్ల ఫైనాన్సెస్ విషయములో అసాధ్యం కానేకాదు. డబ్బును మనము సృష్టించినది. పని అనేది దీక్షతో కూడినది. చాల కమిటీలు వున్నాయి. వెంగళరావు కమిటీ అని ఆయనకు మంత్రి పదవి లేనపుడు ఆయనను సంతృప్తి పరచడానికి వేశారు. వారు ఒక రిపోర్టును యిచ్చారు. నరసింహాం కమిటీ అని యింకొక కమిటి వేశారు. వారు రిపోర్టు యిచ్చారు. వాటిని చర్చించామా? దాని మీద నిర్ణయాలను తీసుకొన్నామా? నరసింహాగారు ఒక బ్యూరోక్రట్. డబ్బు ఎట్లా సంపాదించాలనేదానికి ఫార్ములాలు వేశారు. దాన్ని అమలుచేయలేదు ఆలోచించలేదు. అడ్మినిస్ట్రేటివ్ మేటర్స్ అన్నపుడు ఎక్కువమందికి మేలుచేసే విధానాలు వుండాలి కాని ఏదో మంత్రిగారు బిల్లును ప్రవేశపెట్టారు. చర్చించబడింది ఓట్ ఔట్ అయినది. రికార్డ్ అయినది. అనే పద్ధతిని మార్చుకోవాలి. వెంగళరావు కమిటీ కొన్ని రికమెండేషన్స్‌ని చేసింది వారు జిల్లాపరిషత్తు చైర్మన్ చేశారు. చాణిక్యుని చేతలో వారి పదవి ఎట్లా వున్నదో వారు అనుభవించి వుంటారు. జిల్లా పరిషత్తు చైర్మన్ అంటే కొంతమందికి ఏజెంట్‌గా వ్యవహారం చేయాలి ముఖ్యమంత్రి అయినా అదే అనుకొంటాను. నాకు తెలియదు పంచాయతీ వ్యవస్థ బాగా కుళ్ళిపోయింది. దానిని బాగుచేయడం అసాధ్యముకాదు. వేసిన కమిటీలు రిపోర్టులు తయారు చేసినవి. ఈ రెండు రిపోర్టులలో వున్న మూల సూత్రాలను గమనించాలి, ఏ పార్టీకిచెందినవారు 12-00 Noon అయినప్పటికి శాసన సభ్యులపై ప్రత్యేకమైన బాధ్యత వుంది. ఆ పంచాయితి వ్యవస్థను పునర్నిర్మించాలంటే గాంధిగారు పేరు చెప్పడం కాదు. దానికి తగిన ఆదాయం, తగిన వనరులు సమకూర్చాలి. కుల తత్వాలకు తావు వుండకూడదు. ప్రజల సమస్యలు తెలుసుకొని నిజాయితీ గల వ్యక్తులకు స్థానం వుండేట్లుగా ఆవ్యవస్థను పునర్ నిర్మించవలసివుంది. కాని ఇప్పుడు వీరు చేస్తున్న పని రంగు పూయడం, రంగువేసి షో రూములలో పెట్టిన బొమ్మవలె చేస్తూ ఆనందిస్తున్నారు. 1258 పంచాయితీలకు 10 వేల ఆదాయం సరిపోదు. 25 పైసలను రూపాయి చేశాము, అందువల్ల రు. 4 కోట్లు వస్తుందని చెప్పినంత మాత్రాన సరిపోదు. మీ అంచనా ప్రకారమే జీతాలకు ఎంత, రోడ్లకు ఎంత, లైట్లకు ఎంత. ఖర్చు అవుతుందో దానికి సంబంధించి ఒక సమగ్రమైన రిపోర్టు ఇవ్వండి. అప్పుడు రెండు మూడు రోజులు సంపూర్ణంగా చర్చించుకుందాము. పంచాయితీ రాజ్ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యానికి ఒక బేస్. అక్కడ వుండే మనుష్యులు ప్రజలకు. ప్రజాస్వామ్యానికి ప్రతినిధులుగా వుండాలి. అందుకు తగిన విధంగా ఈ బిల్లులో సవరణలు తీసుకురావడం జరగలేదు. ఈ బిల్లు లోపభూయిష్టంగా వుందని నేను భావిస్తున్నాను. ఎమ్.ఎల్.ఏ లు, యం.పి.లు వుండాలనే వాదాన్ని కొందరు తీసుకు వచ్చారు. శాసన సభ్యుడిగానే మనకు ప్రత్యేకమైన అధికారం వుంది మనకు ఎగ్జిక్యూటివ్ అధికారం లేకపోవచ్చు. మంచివాడు అయితే మంచి పనులు చేస్తాడు. చెడ్డవాడు అయితే చెడ్డపనులు చేస్తాడు, వీరు ఏ విషయంలో నైనా

ప్రభోదకుడుగా వుండవచ్చు, సలహాలు ఇవ్వవచ్చు. రెండు పదవులు వుండవలసిన అవసరం లేదు. నా ఉద్దేశ్యంలో ఎమ్.ఎల్.ఏ గా వున్న వాడు మంత్రిగా నే వుండకూడదు అని. మంత్రిగా వుంటే తన నియోజకవర్గం కోసమే పాటుపడరాదు, తన నియోజక వర్గానికి పాటుపడదు అంటే చేతకాని వాడన్నమాట. పూర్తిగా దేశానికి సేవ చేయాలంటె ఎమ్.ఎల్.ఏ కాకుండా పై వాళ్లు మంత్రులుగా రావాలి. ప్రజాస్వామ్యం సక్రమంగా నడపటానికి నా సమాధానం ఇదే. కాలం మారుతున్నది. ఎప్పుడు ఏమి జరుగుచుందో చెప్పలేని పరిస్థితిలో వున్నాము. శాసనసభ ఎంతవరకు వుంటుందో చెప్పలేము. వ్యతిరేకించిన వారు చాలామంది జైళ్లలో వున్నారు. ఏ పరిస్థితి ఎప్పుడు వస్తుందో చెప్పలేకుండా వున్నాము. వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడున్న లోపాలను సవరించటానికి ప్రయత్నించాలి. నేను చెప్పిన అభిప్రాయాలను కూడా దృష్టిలో వుంచుకోవాలి. ఇంతసేపు మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెల్పుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :- అధ్యక్షా, పంచాయితీ రాజ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును సంపూర్ణంగా బలపరుస్తున్నాను, పంచాయతిరాజ్‌లో వారికి చాలా అనుభవం వుంది. పదవులు చాలా అనుభవించి వేటి వల్ల ప్రజలకు మేలు కలుగుతుందనే విషయాలలో ఎక్కువగా కృషి చేశారు. గ్రామాలలో వున్న అమాయక ప్రజానీకానికి కావలసిన సౌకర్యాలు కలుగటానికి అక్కడవున్న తగాదాలు వారిలో వారే తీర్చుకోటానికి, వారి కష్టసుఖాలు వారే చర్చించుకొని పరిష్కరించుకోడానికి, గ్రామజీవనం ప్రశాంత వాతావరణంలో నడవటానికి ఇలాంటి వ్యవస్థ వుండాలని గాంధీజీ కలలు కన్నాడు. వాటిని మన స్సులో పెట్టుకొని ఈ బిల్లును రూపొందించడం జరిగిందని నేను భావిస్తున్నాను. ఇదివరకు పంచాయితి ప్రెసిడెంటు అని అనేవారు. ప్రెసిడెంటు అనే పేరు చాలా అందంగా వుండేది. ఇప్పుడు సర్‌పంచ్ అని కొత్త పేరు పెట్టారు. ఆ పేరు బాగా లేదు కనుక సర్‌పంచ్ పేరు బదులు ప్రెసిడెంట్ అన్న పేరును పెడితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను.

తరువాత గ్రామాలలో ధనవంతులు స్వార్థపరులు పదేపదే వారే పదవుల 12-10 P.m.
లోనికి రావడము జరుగుతుంది అందులో దుర్మార్గులు వస్తున్నారు, మంచి వారు వస్తున్నారు కాబట్టి యీ పదవులలో ఉండే వారి విషయములో మనము జాగ్రత్తగా చూచుకోవాలి. విమర్శలకు ఎటువంటి తావులేకుండా చూసుకోవాలి. ఏమయినా యిపుడు గ్రామాలలో సర్‌పంచ్‌కుకూడా కొంతఅధికారముయివ్వాలి. ఎవరయినా 50 రూపాయలు దొంగతనముచేస్తే దానిని కోర్టులకు వారు తిరిగేటట్లు చేయకుండా సర్‌పంచ్‌కు అధికారము యిచ్చి అక్కడికక్కడే దానిని పరిష్కరించేటట్లు సర్‌పంచ్‌కు అధికారాలు యిస్తే బాగుంటుంది. చిన్నచిన్న పనులు చేయించేటట్లు యీ పంచాయతీ ప్రెసిడెంటుకు అధికారములు యివ్వాలి. ఏమయినా సర్‌పంచ్ అత్యవసరమైన కార్యక్రమాలుచేస్తే ఆతనిమీద చర్య తీసుకునేట్లు ఉండకూడదు. కాబట్టి ఆయనమీద నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టే పరిస్థితిని

పెట్టడము మంచిదికాదని మనవి చేస్తున్నాను. మార్కెట్లు, భవనాలు మొదలగునవి కట్టించేటప్పుడు కొన్ని యిబ్బందులు ఉంటాయి. చెరువులు, మురికి వాడలు శుభ్రముగా ఉండేటట్లు చూడాలి. ఆ పంచాయతీ సమితికి ఆదాయము వచ్చే కార్యక్రమాలు ఆయన చేపట్టవలసిన పరిస్థితిలో సర్ పంచ్ కొన్ని పనులు చేయిస్తూ ఉంటాడు. అట్లా చేయించడము యిష్టములేని వారు కొందరు ఉంటారు. అట్లా కొందరు తీసుకువచ్చిన నో కాన్ఫిడెన్స్ మోషన్ ప్రకారము ఆ సర్ పంచ్ తొలగింపబడరాదు. అనేకమైన రిజిష్టర్లు ఆయన మైన్‌టైన్ చేయాలి, చేయించాలి అప్పుడుమాత్రమే పనులు సక్రమంగా జరుగుతవి. ఈ విషయంలో సర్ పంచ్‌కు తగిన అవకాశము యివ్వాలి. సమితి ప్రెశిడెంటు, పంచాయతీ ప్రెశి డెంటు ఎలక్షన్స్ ఒకేరోజున జరగాలి అన్నది బాగానే ఉంది. ఇపుడు గ్రామాలలో ఎవరో ఒకరు మెమ్యార్ కావాలని ఎవరో ఆఫీసరు దగ్గరకు వెడితే అక్కడ ఆ ఆసామీకి చాలా ఆలస్యముగా ఎరువులు సరఫరా అవుతాయి. కాని యీ సర్ పంచ్‌లకు ఆ బాధ్యతను అప్పచెప్పి వారిని సక్రమంగా ఆ బాధ్యతను నిర్వహిం చేటట్లుచేస్తే తప్పకుండా రైతులకు కావలసినవిసత్వరముగా లభించే అవకాశము ఉంటుంది. కాబట్టి యీ విషయములో సమితి ప్రెశిడెంటులకు తగినన్ని పవర్స్ యివ్వాలి. ఇపుడు పంచాయతీ సమితులకు స్పెషల్ ఆఫీసరును, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరును వేసారు అందువల్ల పంచాయతీరాజ్ అనేదిఉన్నదా ? లేదా అనే అనుమానము వస్తున్నది. కాబట్టి ఎలక్షన్స్ సత్వరమే నిర్వహించి యీ పంచాయతీరాజ్ వ్యవస్థను కాపాడుకోవలసిన అవసరము ఉంది. ఈ విషయంలో టెంపరరీగా ఏ పంచాయతీ సమితికి సంబంధించిన ఎం. ఎల్. ఏను ఆ పంచాయతీ సమితికి పంపి ఆ పంచాయతీ వ్యవహారములను సరిగా ఆయన చేత చక్కదిద్దించేటట్లు చేస్తే బాగుంటుందని చెబుతున్నాను. ఎవరో స్పెషల్ ఆఫీసరును ఒకరిని వేస్తే మాత్రము గ్రామాలలో పని ఏమి జరుగు తుంది. జిల్లా ఆర్ డి ఓ గారు, సమితి ఆఫీసరులకు వారికి పని ఎక్కువ అయి వారికి టైము సరిపోవడములేదు. కాబట్టి ఎక్కడయితే స్పెషల్ ఆఫీసరులను వేసారో అక్కడ యీ ఎం.ఏ.లను నామినేట్ చేస్తే బాగుంటుంది, అపుడు మాత్రమే ఎం ఎల్ ఏ విలేజెస్‌కు వెళ్ళి ప్రెసిడెంటులతో సమానముగా ఆ గ్రామ ములో పనిచేయగలుగుతాడు. కాబట్టి సమితి ప్రెశిడెంటులకు, జిల్లా పరిషత్తు ప్రెశిడెంటులకు ఉన్న అధికారాలు వారికి ఇవ్వాలి. లేక ఎవరినో ఒక ఆఫీసరును పెడితే చిక్కు వస్తుంది. ఇపుడు జిల్లా హెడ్ కలెక్టరుగారు అని అన్నారు, పి.డబ్ల్యు.డి. తీసుకుంటే సూపరెంటెండింగు ఇంజనీరు ఉంటాడు. అట్లాగ ప్రతి డిపార్టుమెంటు విషయములో ఒక్కొక్క హెడ్ ఉంటారు. ఆయన రెస్పాన్సిబిలిటీ తీసుకొని ఏ పని చేయడానికి వీలులేకుండా ఉంది. ప్రతి విషయములోను కలెక్ట రుతో సంప్రదించి చేయాలి. ఇందువల్ల ఆలస్యము అవుతోంది. ఇంకొక విష యము ఏమిటంటే ఈ ఆఫీసర్లకు కూడా కలెక్టరును ప్రతి విషయములోను సంప్ర దించడానికి ఆత్మాభిమానము అడ్డము వస్తోంది. కాబట్టి పంచాయతీ సమితి ప్రెశి డెంటులకు, సర్ పంచ్‌లకు, ఎం.ఎల్.ఏలకు కొంత అధికారము యివ్వాలని,

ఏ డిపార్టుమెంటుకు సంబంధించిన ఆఫీసరు ఆ డిపార్టుమెంటును సత్వరమే చూచుకునేటట్లు అవకాశము కలిపించాలి. ఎక్కడయినా డిపార్టుమెంటులమధ్య కాన్‌ఫ్లిక్టు వస్తే అపుడు కలెక్టరు వారిమధ్య రాజీ కదిర్చేట్లు చేస్తే బాగుంటుంది. అటువంటి పవర్స్ మాత్రమే కలెక్టరుగారికి ఇస్తే బాగుంటుంది. మహాత్ముడు కలలుగన్న పంచాయతీరాజ్ వ్యవస్థను అపుడే మనము యదార్థము చేయగలుగుతాము. ప్రజలకు కూడా అపుడే విశ్వాసము వుంటుంది. ఆ ప్రకారము ఈ బిల్లులో ఎమెండుమెంటు తీసుకువస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. దామోదరరావు (బుగ్గారం):— అధ్యక్షా, మనము ఈ పంచాయతీరాజ్ తీసుకురావడము అధికార వికేంద్రీకరణ చెయ్యాలని అనుకొనడముతో ప్రారంభించాము. ప్రప్రథమముగా ఇప్పుడు జిల్లాలలో కొన్ని సమితులను కలపాలని, కొన్ని విడకొట్టాలని యిట్లా 65-66 లో కొన్ని పనులు చేశారు. కొన్ని కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు కలిసి ఉండడము కొన్ని విధాల మంచిపని. కొన్నివిధాల చెడుకూడా అవుతుంది. సమితి అనేది తాలూకాకు మాదిరిగా విడిగా వుండాలని నా అభిప్రాయము. అపుడు మాత్రమే పరిపాలన సక్రమముగా అవుతుంది. ఇపుడు సమితులను మొత్తం తీసివేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. సమితి తాలూకా కావాలి. తాలూకా సమితి కావాలి. ఇట్లా సమితులను ఒకదానిని ఒకటి దగ్గరకు తీసుకురావాలని నా అభిప్రాయము. ఆర్గనైజేషన్ సరిగా బిల్డ్ అప్ చేయాలి. సహకారులు మరియు ఇతర సౌకర్యములు యీ గ్రామములకు కలుగజేయాలంటే సర్‌పంచ్‌కు సరైన అధికారాలు ఇవ్వాలి. వారికి కావలసిన ఆర్థిక సహాయముకూడా కలుగజేయాలి. ఈ కార్యక్రమాలు చేపట్టడానికి రెవెన్యూ బోర్డు వారికి అధికారాలు ఇస్తున్నారు. కాని ఆ అధికారములు సమితులకు డిక్లేర్ చేయాలి. తరువాత ఎన్నికల పద్ధతి విషయము తీసుకుంటే మనము ఏదయితే డైరెక్టు ఎలక్షన్ పెట్టాలని అనుకుంటున్నామో అందులో చాలా ప్రమాదము కనబడుతోంది. ఇపుడు ఒక గ్రామములో 10, 11 గ్రూపులు ఉంటాయి. ఆ గ్రూపులకు సరిగా యూనిఫారమ్‌గా గుర్తులు ఇవ్వడము సరైన పద్ధతి అని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయములో ఎలక్షన్‌లో చిందర వందర కాకుండా సరిగా చేయాలి. 12-20 p.m. డైరక్టు ఎలక్షన్స్ చేసుకున్నాం. చాలా సంతోషం, అవిశ్వాసం వుండకూడదు అనేమాట సరైనదిగాదు. ఎన్నుకోబడిన ప్రతినిధులు సర్వాధికారాలు చేపట్టినప్పుడు అధికార దుర్వినియోగము చేసే అవకాశము వుంది. కనీసము నాల్గింట మూడు వంతులు సభ్యులు వుండకూడదు అన్నప్పుడు దిగిపోవడం అవసరము. అదేవిధంగా నాల్గింట మూడు వంతులు సమితి సభ్యులు కోరినప్పుడు సమితి అధ్యక్షులు దిగిపోవడం సమంజసంగా వుంటుంది. పంచాయతీరాజ్ మినిస్టరుగారు చాలా దయతో స్వీకరించవలసిన అవసరంవుంది. రెవిన్యూవారి అధికారము సమితుల మీద వుండవలయునా లేదా అనేది ప్రధానమైన సమస్య. పంచాయతీరాజ్ వారు పాలిస్తున్నారా రెవిన్యూవారు పాలిస్తున్నారా అనేది ఒకసారి విచారిస్తే వాస్తవానికి రెవిన్యూవారు పాలిస్తున్నారు. ఆర్. డి. ఓ కు సమితులపైన

అజ్మాయిషీ చేయడానికి అధికారము యిచ్చారు. అధికార దుర్వినియోగము జరుగుతున్నది తప్ప సద్వినియోగము జరగడంలేదు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలు ఎన్నుకున్నప్పుడు మరి సమితికి సంబంధించి చెప్పాలంటే జనరల్ ఎలక్షన్స్‌లో ఎం.ఎల్.ఏ కు జరిగిన విధంగా ఎలక్షన్స్ జరిగి సమితి అధ్యక్షుని చేతిలో సమితి పెట్టినప్పుడు పరిస్థితి ఏ విధంగా వుంది? తాలూకాలను సమితులను ఒకటి చేయాలనే ప్రపోజలు వుంది గాబట్టి రెవిన్యూ అధికారాలను సమితి క్రిందికి తీసుకురావాలి, అటువంటప్పుడు గ్రామ ప్రాంతాలలో జరిగేటటువంటి పటేలు పట్వారీల దురంతాలు, రెవిన్యూ అధికారులు చేసే కరప్షన్ అరికట్టే అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. పంచాయతీరాజ్ శాఖామాత్యులు ముఖ్యమంత్రి గారితో రెవిన్యూ మంత్రిగారితో సంప్రదించి రెవిన్యూ డిపార్టుమెంటు తాలూకా స్థాయి వ్యవస్థను పంచాయతీ సమితి ఆధీనములో వుంచాలని మనవి చేస్తున్నాను. గ్రామ లెవలులో కోఆపరేటివ్ వ్యవస్థ వుంది, రెవిన్యూ వ్యవస్థ వుంది, గ్రామ పంచాయతి వ్యవస్థ కారోబార్, కలక్షన్ వ్యవస్థ వుంది. కోఆపరేటివ్‌లో మూడు నాలుగు సొసైటీలను కలిపి వయబుల్ సొసైటీగా చేయడం జరుగుతుంది. అక్కడ సూపర్వయిజ్ చేసేవారికి కలక్షన్ అధికారం వుంటుంది. యింతమంది వున్నప్పుడు గ్రామాలలో పటేలు పట్వారీలు అవసరముందా? ఆ కలక్షన్స్ విషయం గ్రామ పంచాయతీలకు యిస్తే బాగుంటుంది. కేవలం రికార్డు తయారు చేయించి గ్రామ పంచాయతీలలో సర్పంచులకు గాని కారోబార్‌కు గాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు గాని అప్పజెప్పితే కలక్టు చేసే అవకాశంవుంది. పంచాయతీరాజ్ డిపార్టుమెంటు ఎంతవరకు చేస్తున్నది? రెవిన్యూ డిపార్టుమెంటు పంథాలో రెవిన్యూ డిపార్టుమెంటు పోతున్నది. కోఆర్డినేషను రావడం లేదు. కనీసం గ్రామ స్థాయిలో కోఆర్డినేషను తీసుకువచ్చి ఒక కలక్షన్ కొరకు మూడు నాలుగు వ్యవస్థలు వుండకుండా ఒకటే వుంటే కార్యక్రమాలు సుళువు చేసుకొని జాతీయాదాయం దుర్వినియోగము కాకుండా వుండడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను. ఇక పంచాయతి సమితులలో ఒక పనిని యిద్దరు ముగ్గురు చేయడం జరుగుతుంది, ఒక గ్రామానికి మైనరు యిరిగేషను కొరకు జిల్లాపరిషత్తు అసిస్టెంటు యింజనీరు, మేజరు యిరిగేషను పని చూడడానికి పి. డబ్ల్యు. డి. యింజనీరు వస్తారు, అంత మంది ఎందుకు రావాలి? అక్కడ వున్న యింజనీరింగు వ్యవస్థను ఒక యింజనీరుకు అప్పజెప్పితే సులభంగా వుంటుంది, డ్యూయల్ వర్కు వల్ల పని చెడిపోతుంది, యికనైనా ఆ పద్ధతిని పునరాలోచించి కార్యక్రమాలు సుళువుగా నిర్వహింపబడునట్లు చూడాలని మనవి చేస్తున్నాను. గ్రామ పంచాయతీలను పెట్టాం. మన సర్వతోముఖాభివృద్ధి సమస్తం గ్రామ పంచాయతీలమీద ఆధారపడి వుందని అనుకుంటున్నాం. కాని వాటి ఆర్థిక వ్యవస్థ బాగా లేదు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, సిపాయి వుంటే గ్రామ పంచాయతీలో వచ్చే వనరులు వారికే సరిపోతాయి, ఏమి పనులు జరగడానికి లేదు, పది సంవత్సరాల క్రితం గ్రామాలు ఎలా వున్నాయో యీనాడు అదే విధంగా వున్నాయి. కారణం ఏమిటి? దుర్వినియోగం చేశారా సద్వినియోగం చేశారా అనే మాట అటుంచి ఆఫీసర్ల జీతాలకు సరిపోయే ఆదాయం రావడం లేదు.

అందువల్ల వారు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయారనేది గమనించాలి. అమెండుమెంట్ చేసేప్పుడు వాటి ఆదాయాలు పెంచకపోతే లాభం లేదు, రెవిన్యూ కలక్షన్స్‌ను గ్రామ పంచాయతీలకు అప్పజెబితే ఆ కలక్షన్స్ ద్వారా వచ్చే ఆదాయముపైన ప్రభుత్వము గ్రామ పంచాయతీలకు బోనసు యివ్వాలి, యిక లోకల్ సెస్ కంప్లీటుగా గ్రామ పంచాయతీలకి యివ్వాలి గ్రామ పంచాయతీలకు ఆబ్కారీలో వచ్చే యిన్కమేగాకుండా ఆరక్ షాప్స్ ద్వారా వచ్చే ఆదాయములో కొంత భాగం యివ్వాలి, అప్పుడే గ్రామాలలో వుండే ప్రజలకు ఒక రకమైన పట్టుదల వస్తుంది, యీ ఆదాయములో కొంత భాగము తమకు వస్తుందనే భావం ఏర్పడుతుంది, ముఖ్యంగా ఫారెస్టు ఏరియాస్‌లో వున్నటువంటి గ్రామాలకు రోడ్డు వసతులు, పరిశుభ్రత వసతులు కల్పించవలసిన అవసరం వుంది. వాటిని సవరించాలంటే ముఖ్యమైనటువంటి ఆదాయం లేదు, గర్‌పట్టి ఎక్కువగా రాదు, ఆ గ్రామాలలో ముఖ్యమైన సంపద అటవీ సంపద, దానిని సంపూర్ణంగా ప్రభుత్వమే తీసుకుంటున్నది. అందులో కొంత భాగం గ్రామ పంచాయతీలకు అప్పగిస్తే వాటి పరిస్థితి మెరుగు పడుతుంది. అప్పుడే ఆ గ్రామాలు యితర గ్రామాలలాగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇకపోతే సర్పంచ్ కలక్షన్ చేయకపోతే సర్‌చార్జ్ విధించడం ఏ మాత్రం బాగా లేదు. దానిని విరమించుకోవాలి. సర్పంచ్ చేసిన తప్పు ఏమీ లేదు. కలక్షన్స్ కాకపోతే సర్పంచ్‌ను బాధ్యుడిగా చేయడం సరైనది గాదు, ఇక పంచాయతి సమితి, జిల్లా పరిషత్తు, డి. ఇ. ఓ. యీ మూడు పద్ధతులలో పాఠశాలలు నడుస్తున్నవి, అర్బన్ ఏరియాలో స్కూల్స్ డి. ఇ. ఓ. అధీనములో వుంటవి, హైస్కూల్స్ జిల్లా పరిషత్తు అధీనములో, ప్రయిమరీ అప్పర్ ప్రైమరీ స్కూల్స్ సమితుల క్రింద వుంటున్నవి, ఇవి సరైన పద్ధతి గాదు, డి. ఇ. ఓ. ఆఫీసులను జిల్లా పరిషత్తులకు అప్పజెప్పాలి జిల్లాలో వుండే ఎడ్యుకేషను జిల్లా పరిషత్తు సమితి మధ్యలో వుండాలి. మధ్యలో వున్న డి. ఇ. ఓ. స్కూల్స్‌ను జిల్లా పరిషత్తుకు అప్పగిస్తే ఎడ్యుకేషను సిస్టం బాగుపడుతుంది. అర్బన్ ఏరియాలో టీచర్సు ట్రాన్స్‌ఫరు కారు, అక్కడనే పుట్టి అక్కడనే రిటైరు అయ్యే పరిస్థితి వుంది. చదువు చెప్పడం కన్నా స్వంత వ్యవహారాలు చూచుకునే పరిస్థితి వుంది. జిల్లా పరిషత్తులకు అప్పజెప్పితే రిఫార్మ్ అయ్యే అవకాశం వుంది. సంపూర్ణంగా జిల్లా పరిషత్తులకు అప్పజెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) సైఫుల్లా బేగ్ :—అధ్యక్షమహాశయా, మన పంచాయతీరాజ్ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. 12-30 p.m.
మనకు స్వరాజ్యం రాకముందు అనేక రాజ్యాలు ఉండేవని మనకందరికీ తెలుసు. అప్పుడు రాజులు, రాణులు ఎంతోమంది ఉండేవారు. అవన్నీపోయి ఇప్పుడు మన దేశానికి మిగిలింది ఈ పంచాయతీరాజ్ ఒక్కటే ఈ పంచాయతీ రాజ్‌ను సక్రమంగా నడపకపోతే ఎంతో వెనుకబడి ఉండవలసి ఉంటుంది. ఇప్పుడు పంచాయితీలకు, సమితులకు ప్రత్యక్షంగా ఎన్నికలు జరపాలని మన మంత్రిగారు బిల్లులో తీసుకొని వచ్చారు. చాలా సంతోషం. అదే రకంగా జిల్లా పరిషత్‌కు

కూడా పెడితే చాలా బాగుండేది, సామాన్య ప్రజలు ఎన్నిక కావడానికి అవకాశం ఉండేదని మనవి చేస్తున్నాను. వెనుకబడిన తరగతులవారికి కొన్ని సీట్లు కేటాయించారు. మెంబరుగా ఉండడానికి కేటాయించారు కాని ప్రత్యేకంగా కొన్ని పంచాయతీలలో వారే కంటెస్టు చేసేట్లు పెట్టాలని కోరుతున్నాను అలాగే పంచాయతీ సమితులలో జిల్లా పరిషత్‌లలో కొంత శాతం నిర్ణయించి షెడ్యూల్డు కాస్టువారే కంటెస్టు చేసేటట్లు పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఆ కమిటీలలో ఎమ్.ఎల్.ఏలు. ఉండేదానికి అవకాశం లేదనిచెప్పారు. ఎమ్ ఎల్ ఏ లు కూడా ఉంటే ప్రజల కష్టసుఖాలు చెప్పేదానికి బాగుంటుంది కనుక వారికికూడా వాటిలో స్థానం కల్పించాలని కోరుతున్నాను. పంచాయితీలు ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నాయి, కాబట్టి పంచాయితీలు ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. కాబట్టి మన మంత్రిగారు ఆలోచించి పంచాయితీలకు ఎక్కువ ఆర్థిక వసతులు కలుగజేయాలని కోరుతున్నాను. వీటిలో స్త్రీలకు ఎక్కువ స్థానాలు యివ్వాలని ఇదివరకు నేను మనవిచేసాను. వారికి ఇంత పర్సంటేజి ఇవ్వాలని నిర్ణయం చేస్తే బాగుంటుంది. పంచాయతీ లెవెల్‌నుంచి జిల్లా పరిషత్ లెవెల్ వరకు స్త్రీలకు కనీసం 25% అయి రిజర్వు చేసి వారు కంటెస్టు చేసేటట్లు చూడాలని కోరుతున్నాను. ఈ పంచాయితీలలో కలెక్టరుగారికి ఏ మాత్రమూ అధికారం ఉండకూడదని మనవి చేస్తున్నాను. స్టాండింగు కమిటీలు పాస్ చేసిన తరువాత అది ఇంప్లిమెంటు చేయడంలో కలెక్టరు ఉండాలి. కాని కలెక్టరు మాత్రం జోక్యం చేసుకోకుండా ఉండేట్లు చూడాలని కోరుతున్నాను. అన్ని కమిటీలకు కలెక్టరుగారు చైర్మన్‌గా ఉంటున్నారు. ఇప్పుడు ఆ రకంగా లేకుండా ఎవరైతే ఎన్నిక అవుతారో వారికే అన్నిహక్కులు ఉండేట్లు చూడాలని కోరుతున్నాను ఎన్నికైనటువంటివారు ఒకచోట కూర్చొని నిర్ణయాలు చేసే హక్కు ఉండాలి. అన్ని విషయాలు అధికారులమీద వదిలివేస్తే బాగుండదు. నిర్ణయాలు తీసుకొనడంలో పొరపాటు జరిగితే పంచాయితీలు ముందుకు పోయే అవకాశం ఉండదని మనవి చేస్తున్నాను. కొన్ని గ్రామాలలో అసలు రోడ్లు లేవు. వాటికి ప్రథమ స్థానం ఇవ్వాలని కోరుతున్నాను. ప్రతి గ్రామానికి రోడ్లు ఇస్తామని, బావులు ఇస్తామని అంటున్నాము. దానికి మంత్రిగారు చాలా కృషి చేసారు. పంచాయతీల లెవెల్ నుంచి జిల్లా పరిషత్ లెవెల్ వరకు ఎవరైతే ప్రజలచేత ఎన్నుకోబడతారో వారికే అధికారాలన్నీ ఉండాలని కోరుతున్నాను. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చూస్తే దేశానికి పంచాయతీ రాజ్ యే శరణ్యమని మనవి చేస్తున్నాను. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఉంటేనే మనం ముందుకు పోగలుగుతామని మనవి చేస్తున్నాను. గ్రామాలలోని ప్రజలు కోర్టులకు పోకుండా న్యాయ పంచాయతీలను ఏర్పాటు చేసి, వారికి అధికారాలు ఇచ్చి ఆ చుట్టు ప్రక్కల ఉన్నటువంటి కేసులను అక్కడే విచారించేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను ఇందులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు అధికారాలు ఇచ్చారు. అలాగ కాకుండా అనధికారులకే ఆ అధికారాలుండాలి ఒకసారి ఎవరైనా ఎన్నికైతే వారిని ఏ మాత్రమూ

తీసి వేయడానికి వీలు లేకుండా ఉండాలని కోరుతున్నాను. పంచాయతీ రాజ్ వ్యవస్థకు ఆర్థిక వనరులు ఎక్కువ కలుగజేస్తే దేశాన్ని ముందుకు తీసుకొని పోగలుగుతామని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ టి. చిట్టినాయుడు :—అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి పంచాయతీ రాజ్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మన ప్రభుత్వ పరిపాలన ప్రకారం రూరల్ ఏరియాలలో ఏ కార్యక్రమం అయినా జిల్లా పరిషత్, పంచాయతీ సమితి, పంచాయతీలద్వారా అమలు జరుగవలసిందే. ఈ విషయం మనకందరికీ తెలిసినదే. ఈ పరిస్థితులలో ఏజెన్సీ ఏరియాలకు కొన్ని ఇబ్బందులు జరుగుతూ వచ్చాయి. పంచాయతీ రాజ్ పరిపాలనా విధానంలో కొన్ని సందర్భాలనుబట్టి అలాగ జరిగి ఉంటుందను కొంటున్నాను. ఇప్పుడు గ్రామ పంచాయతీ, పంచాయతీ సమితులకు డైరెక్టు ఎలక్షన్సు పెట్టాలని అన్నారు. అది బాగానే ఉంది. కాని జిల్లా పరిషత్ లెవెల్‌లో మాత్రం పాత పద్ధతిలో పెట్టాలని అన్నారు. అది చాలా విచారకరమైన విషయం. పాత పద్ధతిలోనే ఎన్నికలు జరపాలి అంటే వెనుక బడిన ప్రాంతాలలోని, గిరిజన ఏరియాలలోని ప్రజలకు చాలా ఇబ్బందులు ఉంటాయి. దీనివల్ల ప్లెయిన్ ఏరియాలలో కూడా ప్రభుత్వం అనుకున్నంత న్యాయం జరగదని మనవి చేస్తున్నాను.

అందుకని జిల్లా పరిషత్తు ఎలక్షన్స్ కూడా డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టడం చాలా మంచిది. పంచాయితీ సర్‌పంచ్‌లు, పంచాయితీ బోర్డు మెంబర్స్‌తో కలిపి ఎలక్షన్స్ పెట్టడం మంచిదని నా అభిప్రాయం. పోతే యీ ఎలక్షన్స్ ఒకే రోజులో ఒకటి, రెండు గంటల తేడాతో చేయడం మంచిది. ఎందుచేతనంటే బాగా డబ్బు ఉన్నవారు, పలుకుబడి ఉన్నవారు యింకో విధంగా చేసుకోవడానికి అవకాశాలు లేకుండా ఉంటుంది. పంచాయితీ రాజ్ మంత్రిగారు యీ విషయాన్ని గుర్తించి పెద్దలు చెప్పినటువంటి జిల్లా పరిషత్తులకు డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టడం మంచిది. అంతే కాకుండా పంచాయితీల గ్రాంటులు విషయం చెప్పాలంటే నేను గిరిజన ప్రాంతంలో ఉన్నాను కాబట్టి మా గిరిజన పంచాయితీలకు 25 పైసలు గ్రాంటు మాత్రమే వస్తోంది. వీటికి యే విధమైన ఆదాయాలు లేవు. ఆ గ్రాంట్స్ గ్రామాలలో చిన్న చిన్న రోడ్లు, చిన్న చిన్న బావులు రిపేరు చేసుకోవడానికి సరిపోవడం లేదు. వీటికి యే విధమైన ఆదాయాలు వచ్చే అవకాశం లేదు. కాబట్టి యీ గిరిజన ప్రాంతం కాని, హరిజన యేరియాస్ కాని యిటువంటి బ్యాక్‌వర్డు యేరియాస్‌కు సంబంధించి ప్రత్యేకమైన నిబంధన లేకుండా ప్రత్యేకమైన గ్రాంటు పంచాయితీలకు యిచ్చినట్లయితే కొన్ని పనులు అక్కడ స్థానికంగా చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ పంచాయితీ సమితులకు డైరెక్ట్ ఎలక్షన్స్ పెట్టడం మంచిదే. 12-40 P.m. అంతేకాకుండా యీ పంచాయితీకి సంబంధించినంతవరకు యీ సంస్థలలో ఉన్నటువంటి అధికారులను, మా ప్రాంత పరిస్థితులను బట్టి చెప్పాలంటే కొన్ని సంవత్సరాలుగా 5, 12 సంవత్సరాలు కంటిన్యూ చేయడం జరుగుతోంది.

ఆ పంచాయితీ సంస్థలకు సంబంధించి యీ సిబ్బందిని గవర్నమెంటు రెండు లేక మూడు సంవత్సరాలు టైము దాటకుండా వారిని అక్కడ నుంచి మార్చేటట్లు కేస్తే బాగుంటుంది. లేకపోతే యీ పాత పద్ధతి ప్రకారంగా చాలా రాజకీయాలకు, కలహాలకు దారితీస్తాయి. కాబట్టి దీనిని కూడా మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఇ. బసప్ప (ఉరవకొండ) :— అధ్యక్షా, యీనాడు యీ పంచాయితీ రాజ్ బిల్లును మన లక్ష్మణదాసుగారు, మంత్రిగారు ప్రతిపాదించినందుకు చాలా సంతోషం. ఈ గ్రామ పంచాయితీకి సంబంధించినంతవరకు గ్రామాలలో ఎలక్షన్స్ అయిపోగానే పాత పద్ధతుల క్రింద ఎలక్షన్స్ జరిగితే సామాన్యంగా ప్రజలలో కక్షలు ఎన్నో అవాంతరాలు వచ్చి యెన్నో కష్టనష్టాలకు గురి అయి పేద ప్రజానీకానికి అవాంతరాలు ఏర్పడే యీ పరిస్థితులలో యీ ఎన్నిక పద్ధతి యీ గ్రామ పంచాయితీలకు యీ మార్పు చేసింది. కాబట్టి సామాన్య పేద వర్గ కర్త అధ్యక్షులుగా ఉండడానికి అర్హత ఉంది. ప్రజలకు అంతో యింతో సేవ చేసిన వారికి గెలవడానికి అవకాశం ఉంటుంది ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయితీలకు ఎడల్ట్ ఫ్రాంచైజ్ ఓటర్లు ప్రసిడెంటును డైరెక్టుగా ఎన్నుకొనే విధంగా ఒకసారి జరిగి హఠాత్తుగా ఆపివేసిన దానిని తిరిగి ప్రవేశపెట్టినందుకు మంత్రిగారు చాలా అభినందనీయులు గ్రామాలను సౌష్టవమైన పద్ధతిలో తీర్చి దిద్దడానికి వాటికి అవసరమైన ఆర్థిక విధానం, చైతన్యం ఉన్నప్పుడే పిలవుతుంది. కనీసం గ్రామాలలో త్రాగు నీటి వసతులు ఏర్పాటు చేసుకోవడం కాని స్త్రీలకు పాయిఖానాలు ఏర్పాటు చేయడం, రోడ్లు వగైరాలు చేసుకోవడం యిటువంటి పరిస్థితులు ఉన్నప్పుడే పంచాయితీ ప్రసిడెంట్లకు గౌరవం ఉంటుంది. లేకపోతే ప్రసిడెంట్లు నామ మాత్రంగా ఉండడమే అవుతుంది. ఆర్థిక విధానం గ్రామస్థాయిని బట్టి ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుంది. అదే విధంగా యీ యొక్క రిజర్వేషన్‌కు సంబంధించి యింతవరకు ప్రతి గ్రామములో ఒక హరిజనునికి ఒక రిజర్వేషన్ సీటు, ఒక స్త్రీకి ఒక రిజర్వేషన్ సీటు ఏర్పాటు చేశారు. ఆ విధంగా కాకుండా ఆ గ్రామాలలో ఉండే ప్రజల సంఖ్యాబలాన్ని బట్టి 1,2 సీట్లు పెంచితే బాగుంటుంది. 100కి 50 మంది ఉండే స్త్రీలకు అందులో 1 2 సీట్లు పెంచితే బాగుంటుంది. ఏదో విధంగా మూడవ వంతు వుండాలి. ఆ విధంగా మంత్రిగారు కేటాయిస్తే సంతోషిస్తాను. అదే విధంగా హరిజనులకు, గిరిజనులకు ఉండే సీట్లకంటే 1,2 సీట్లు పెంచితే బాగుంటుంది. అందువల్ల సామాన్య ప్రజానీకానికి అవసరమైన పనులు చేయడానికి అవకాశం కలుగుతుంది. అదే విధంగా జిల్లా పరిషత్తులకు సంబంధించి మాట్లాడినప్పుడు పంచాయితీ సమితులకు చాలా సక్రమంగా యోగ్యంగా ఎన్నికల విధానాన్ని రూపొందించారు. డైరెక్ట్ ఎలక్షన్ అంటే ఏ విధమైన కుంభకోణం లేకుండా ధనికులకే కాకుండా పేద వర్గానికి, సామాన్యులకు పోటీ చేసే విధానాన్ని రూపొందించటం గౌరవించదగిన విషయం. ఈ యొక్క పంచాయితీ సమితులలో చాలా భాగం యింతవరకూ జరిగే అన్యాయాలు జరగకుండా, ఉద్యోగస్తులకు సరియైన విధానాన్ని, అజమాయిషీని పరిశీలించే పద్ధతి మంచిది. ఇదివరకు చాలా

గ్రామాలలో పంచాయితి సమితులు పనులు చేయకుండా ఆ డబ్బును కాజేసినవి చాలా ఉన్నవి అవన్నీ ప్రభుత్వ నోటీసుకు వచ్చినవి. వాటిమీద చర్యలు తీసుకోవడం చాలా తక్కువ. ఆ విధంగా సామాన్య ప్రజలకు, ఉద్యోగులకు అన్యాయం జరుగకుండా చూడవలసిన అవసరం ఉంది. అటువంటివన్నీ సక్రమంగా పరిచే దీనికియీ ఉద్దేశ్యాన్ని మార్పు చేయటం చాలా అవసరం. అట్లాగే జిల్లాపరిషత్తులకు చాలా విచారకరమైన విషయం జిల్లాపరిషత్తు లెవెల్‌కు వచ్చిన మామూలు పాటకు వచ్చినాము. దీనివల్ల దౌర్జన్యపరులు, పెద్ద ధనాఢ్యులు, లక్షాధికారులు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. ఇది చాలా విచారకరమైన విషయం. కనీసం గ్రామానికి సంబంధించినటువంటి తర్వాత మెంబర్సు యావన్మంది వోటు చేస్తే లోపిడీ విధానానికి అవకాశం లేకుండా, డబ్బుకు లోనుకాకుండా దుర్మార్గానికి ఒడిగట్టకుండా పరిస్థితులు ఉండి ఉండేవి. దీన్ని విడిచిపెట్టి ఇంత హఠాత్తుగా మార్పు చేసినారంటే ఇది చాలా విచారించవలసిన విషయం. ఇది ప్రజాస్వామ్యానికి చాలా విరుద్ధం సరైనమార్గాన్ని అవలంభించి వుంటే చాలా బాగుండేది. సంపూర్ణంగా ఆనందం పొందేందుకు వీలు వుండేది. ఆ విధంగా కాకుండా ఈ జిల్లావరిషత్తు విచారకరమైన విధంగా చేసి వుండేది. ఎంతైనా మార్పుతుంటే బాగుంటుందేమోనని నేను మనవి చేస్తున్నాను. గ్రామ స్వరాజ్యం, గాంధీగారు చెప్పిన రామరాజ్యం రూపురేఖలు దిద్దాలనుకుంటే, గ్రామస్వరాజ్యం ఏర్పడాలనుకుంటే గ్రామాలలో సౌష్టవమైన విధానాన్ని అవలంభించి న్యాయం, ధర్మం కాపాడవలసిన అవసరం ప్రభుత్వంపైనఉంది. కాబట్టి ఆ విధంగా ప్రజోపయోగానికి ఉపయోగపడేట్లు ఈ చట్టాన్ని ఏర్పాటుచేసి జిల్లాపరిషత్తు ఎన్నికల విధానాన్ని కొంత మార్పు చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశపెడుతూ పంచాయితీరాజ్ మంత్రిగారు చాలా విప్లవాత్మకమైనటువంటి మార్పులతో కూడినటువంటి చట్టాన్ని తీసుకురాబడినదని చెప్పారు. అందులో కొన్ని విషయాలలో విప్లవాత్మకమైనదని చెప్పవచ్చు. కాని కొన్ని మాత్రము జాయింటు సెలక్టు కమిటీకి వెళ్ళేముందు వున్నటువంటి పరిస్థితులకు తిరిగి మళ్ళీ ఈనాడు వెనక్కు వెళ్ళడం జరిగింది. సాధారణంగా ఈ ఎన్నికల విధానం వచ్చినప్పుడు అనేక సందర్భాలలో ఈ శాసనసభలోనే స్పష్టంగా బయటికి వచ్చాయి. పంచాయితీ సమితుల ఎన్నికలుగాని, జిల్లాపరిషత్తు ఎన్నికలుగాని ఏ రకంగా వోటర్సును ఎత్తుకు వెళ్ళి ఎక్కడనో దేవస్థానాలలో ఉంచి ఆ విధంగా ఎన్నిక కావడం సమంజసంకాదని, దాని మార్పు తీసుకురావాలని ఉద్దేశంతోటి ఈ సవరణ బిల్లు తీసుకురావడం జరిగింది. అందులో గ్రామ పంచాయితి, సమితివరకు డైరక్టు ఎలక్షను అంగీకరించారు. కాని వెంగళరావు గారి కమిటీ రిపోర్టు ప్రకారంగాకూడా వారు కనీసం పంచాయితీ అధ్యక్షులు అయినా కావి జిల్లాపరిషత్తు చైర్మన్‌ను ఎన్నుకొనడం అనేటటువంటి ప్రతిపాదన వారియొక్క రిపోర్టులో వుంది. ఆ సవరణను కూడా అంగీకరించకుండా తిరిగి మళ్ళీ పాత పద్ధతుల ప్రకారం ఈ వోటర్సును ఎత్తుకుపోయే పద్ధతిలో ఈ ఎన్నిక విధానం జిల్లాపరిషత్తువరకు ఉంచడం సమంజసమైన పద్ధతి కాదు...

అందువల్ల దానిని యథాతథంగా ఎంతవరకు వెంగళరావు సవరణ ప్రదేశే వున్నదో ఆ ప్రకారంగా అయినా వుండాలి. అది పూర్తి ప్రజాస్వామ్యం కాకపోయినా ఆ పద్ధతిలో అయినా ఉండే ఒక మేరకైనా అవకాశం వుంటుంది. కాబట్టి జిల్లా పరిషత్తు ఎన్నికల విధానంలో మార్పు తీసుకురావలసిన అవసరం ఎంతయినా ఉంది గ్రామ పంచాయితీలు మన రాష్ట్రంలో 15 వేలకు పైగా వున్నాయి. ఇందులో వేయి, రెండు వేల రూపాయిలు ఆదాయం వున్నటువంటి పంచాయతీలు చాలా పెద్ద మొత్తంలో వున్నాయి. కాని వాళ్ల పంచాయతీలకు తగినంత ఆదాయాలు లేక అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామంలో కనీసం రోడ్డు సౌకర్యంగాని మురుగు కాల్వ సౌకర్యంగాని, మరుగు దొడ్లు నిర్మించే అవకాశం లేకుండా పంచాయితీలు అనేకం వున్నాయి. ఈ గ్రామ పంచాయితీల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచకుండా గ్రామాలు అభివృద్ధి కావడం అనే సమస్య లేదు. గ్రామాలకు, పట్టణాలకు చాలా తేడా వుంది పట్టణాలలో సిమెంటు రోడ్డు వేసుకుంటే కనీసం గ్రామాలలో మురం రోడ్డు కూడా లేని దుస్థితి అనేక గ్రామాలలో ఉన్నది. ఈ గ్రామ పచాం యితీల ఆదాయం పెంచాల్సిన అవసరం ఉంది. నాగిరెడ్డిగారు వారు ఇచ్చిన రిపోర్టులో పంచాయితీల ఆదాయాన్ని ఎలా పెంచాలో చూపెట్టారు ఇతర రాష్ట్రాలలో పంచాయితీల ఆదాయన్ని పెంచడానికి ఏ పద్ధతులలో, భూమిశిస్తులో వాటా యిస్తున్నారో చెప్పారు ఈనాడు ప్రతి మనిషికి 20,25 పైసల చొప్పున కాకుండా కనీసం అన్ని శిస్తులు కలుపుకొని మనిషికి రు. 5 చొప్పున అయినా ఇవ్వాలి. లేదా భూమి శిస్తులో సగభాగం, అలాగే ఎక్సయిజు ఇతర రకాలలో ఉండేటటువంటి ఆదాయాలలో పంచాయితీలకు వాటాలు ఇస్తే తప్ప ఎప్పుడు అయితే పంచాయితీల ఆదాయం పెంచలేవో పట్టణాలకు, గ్రామాలకు ఉన్న తేడా దూరం చేయలేము. గ్రామాలు అభివృద్ధి చెందకుండా పట్టణాలు అభివృద్ధి చేసుకుంటూ పోతే గ్రామ ప్రజానీకంలో తీవ్ర అసంతృప్తి, అశాంతి ఏర్పడే ప్రమాదం కూడా లేకపోలేదు. పంచాయితీ సర్పంచులను డైరెక్టు ఎలక్షన్ ద్వారా ఎన్నుకుంటున్నారు. ఎన్నుకున్నటువంటి సర్పంచిని తిరిగి అయిదేళ్ల వరకు ఏమీ చేయ లేని పరిస్థితులు ఈ చట్టంలో రూపొందించబడినది కాని ఒకసారి ఎన్నికయిన తర్వాత అయిదేళ్ళవరకు తనకు ఏమి పర్వాలేదనే పరిస్థితిలో తమకు ఇష్టం వచ్చిన పద్ధతులలో వెళ్ళుతుంటే అవకాశం ఉండడం మూలంగా అనేక అక్రమాలు జరిగే అవకాశం వుంది. మేము దీంట్లో సస్పెండ్ చేసే అవకాశం పెట్టుకున్నాము ఎక్కడన్నా ఏమన్నా అక్రమాలు, దుర్వినియోగాలు జరిగితే అతణ్ణి సస్పెండ్ చేస్తాము అని చెప్పవచ్చు. కాని ఈ సస్పెన్షను పద్ధతిలో కొందరు సక్రమంగా పనిచేసేవారి మీదకూడా ఉపయోగించే అవకాశం వున్నది. అందువల్ల ఏ ప్రజ లయితే ఎన్నుకున్నారో ఆ ఎన్నుకున్నటువంటి పంచాయితీ సభ్యులు మూడింట నాలుగు వంతులో రెండింట మూడు వంతులో మెంబర్సు అవిశ్వాస తీర్మానానికి సిద్ధపడితే అవిధమైనటువంటి అవిశ్వాస తీర్మానం క్లాజుకూడా పెట్టవలసిన అవసరం వుంది. నల్లగొండ జిల్లాలో 12 వందల గ్రామాలుంటే 5 వందల గ్రామాలకు కరెంట్ యిచ్చారు. 360 గ్రామాలలో బిల్లులు చెల్లించనందున వీధిదీపాలు డిస్కనెక్టు చేసారు. కరెంటు బిల్లులుకూడా చెల్లించలేని దశలో ఉన్నాయి పంచా

యితీలు అని చెప్పడానికి యిది ఒక ఉదాహరణ. ఈ మధ్యనే జిల్లాలో జరిగిన రెవ్యూ కమిటీ సమావేశంలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు ఈవిషయాన్ని స్పష్టంగా బయటకు తీసుకు వచ్చారు. అందువల్ల పంచాయితీల ఆదాయం పెంచడంద్వారానే గ్రామాలలో సౌకర్యాలు కలుగజేయగలము. గ్రామ పంచాయితీ చట్టంలో మంచినీటి వసతి కల్పించే కర్తవ్యం పంచాయితీలకే వున్నది ఈ మంచినీటి సమస్య వచ్చిన చాలా భాగం మెట్టప్రాంతాలలో రిగ్గులు వేస్తున్నారు. కాని వాటి మెయింటెనెన్సు స్టాపుకు వేతనాలు టి. ఎ. లు ఇవ్వడంలేదు. ఆ మెయింటెనెన్సు అంతా గ్రామ పంచాయితీలు భరించాలని ప్రభుత్వం చెబుతోంది. పంచాయితీను చిరు. 50 ఇచ్చినంత మాత్రాన ఈ మెయింటెనెన్సు అంతా అయ్యేదేనా వాటి సాధ్యం కాదు ఈ మధ్యనే జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశం ఈ మంచినీటి వసతి మెయింటెనెన్సు ప్రభుత్వం చేస్తే తప్ప సాధ్యంకాదని వారు స్పష్టంగా సిఫార్సు చేసారు. అనేక గ్రామాలలో రిగ్గులు మూలపడి వున్నాయి. పంచాయితీలకు డబ్బులేదు. డబ్బు ఇస్తేగాని మేము సామాను తెచ్చి వెయ్యమని వారు చెబుతారు. ప్రతి గ్రామంలో అయిదారువేలు పెట్టి రిగ్గులు వేసి అవి ప్రజలకు ఉపయోగపడకుండా ఉన్న సందర్భాలు అనేకం ఉన్నాయి. కాబట్టి మంచినీటి సౌకర్యం కల్పించే కర్తవ్యాన్ని పంచాయితీలు నిర్వహించడానికి అవసరమైన నిధులు మనం ఏర్పాటు చేయకపోతే ఆరు, ఏడు వేలు ఖర్చుపెట్టి వేసిన రిగ్గులు నిరుపయోగం అయ్యే ప్రమాదం వుంది. కాబట్టి మెయింటెనెన్సు ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలి. ఈ మెయింటెనెన్సు స్టాఫు పంపు మెకానిక్సు టి ఎ మూడు నాలుగు నెలలుగా యివ్వలేదని పెద్ద అల్లరి జరిగిన సందర్భంలో గత శాసన సభలో పంచాయితి రాజ్ మంత్రిగారు ఎంతవరకు బాకీ వున్నారో అంతవరకు వెంటనే చెల్లించమని ఆర్డర్సు వేశారు. ఆ విధంగా మార్చి వరకు చెల్లించడం జరిగింది. మళ్ళీ యిప్పుడు మూడు నాలుగు నెలలుగా వాళ్ళకు టి. ఎ., జీతాలుగాని యివ్వడం లేదు. కాబట్టి సమస్య పరిష్కారం చేయటానికి పూనుకోవలసిన అవసరం వుంది గ్రామాలలో కరెంటు దీపాలుగాని, మంచినీటి వసతిగాని, రోడ్లుగాని ఉండే అవకాశాలు కల్పించాలంటే పంచాయితీల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి ఈ తీసుకురాబోయే చట్టంలో దోహదపడే విధంలో ఉండాలి. 1-00 p.m.
ప్రతి మనిషికి ఒక రూపాయి ఇస్తామని అంటే సరిపోదు. ఈ ఒక్కరూపాయితో వారు చేయలేదు. కనీసం మనిషికి 5 రూపాయలు చొప్పున చెల్లిస్తేతప్ప గ్రామ పంచాయతీల ఆదాయం బాగుపడే పరిస్థితి లేదు. ఆ విధంగా చర్యలు తీసుకోవలసి యున్నది, జిల్లా పరిషత్‌లలోగాని. పంచాయతీ సమితులలో గాని ఈనాడు ప్రధానమైనటువంటిది విద్యా సమస్య. పంచాయతిరాజ్ సంస్థలలో ప్రాథమిక విద్య మాధ్యమిక విద్య ఈ రెండూ ఉన్నవి. కాని ప్రతిసందర్భంలో వస్తున్న పరిణామం ఏమిటి? వాటినిమనం అనేకసార్లు శాసన సభలో చూశాము. ఎన్నికల సందర్భంలో టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయవద్దని జి. ఓ. ఇష్యూ చేస్తున్నప్పటికి మన జి. ఓ. లు లెక్కచేయకుండా ట్రాన్స్‌ఫర్స్ చేసినట్లు వచ్చినది. విద్యా

శాఖ యున్నది. కనుక విద్యాశాఖక్రిందనే ఉన్నట్లయితే ఈనాడు ఆ రకమైన అక్రమాలు జరిగే అవకాశం ఉండదు. ఉపాధ్యాయులకు అవస్థలేకుండా విద్యా శాఖ క్రిందనే ఉన్నట్లయితే ఒకే సక్రమమైన తనిఖీ ఉంటుంది. వారిచే సక్రమంగా పనిచేయించుకొనే అవకాశం ఉంటుంది. ఈ రాజకీయాలలో వారు తలదూర్చ కుండా ఉండే పరిస్థితి ఉంటుంది. కాబట్టి విద్యను పంచాయతి రాజ్ నుంచి వేరు చేయాల్సిన అవసరం ఉన్నది. పోయిన శాసన సభలో రెవిన్యూ తాలూకాలను పంచాయతి సమితులను కలిపి ఒకే ఒక పరిపాలన విధానం రూపొందే విధంగా మార్చాల్సిన అవసరం ఉన్నదని యిది శాసనసభ ముందుకు వచ్చినది ఆ విషయం పరిశీలిస్తున్నామని రెవిన్యూ శాఖ మంత్రిగారు. పంచాయతిరాజ్ శాఖ మంత్రిగారుకూడ చెప్పారు. అనేక తాలూకాల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. కాని యింతవరకు వాటిమీద తుదినిర్ణయం తీసుకోలేదు రెవిన్యూ, పంచాయతీ తాలూకా ఒకేస్థాయిలో ఉన్నట్లయితే పరిపాలన సౌలభ్యంగా జరపడానికి అవ కాశం ఉంటుంది రెవిన్యూశాఖలో పని అంతా పేరుకు పోయి వారు పని భారంతో బాధపడుతున్నారు. ఏ రకమైన పనులులేకుండ పంచాయతీ సమితి అధికారులు ఉన్నారు. రెవిన్యూమధ్య పంచాయతి మధ్య పనులు విభజన చేసినట్ల యితే సక్రమంగా కార్యక్రమాలు నిర్వహించడానికి వీలుఉంటుంది మొత్తం డెవలప్ మెంటుకు సంబంధించిన కార్యక్రమాలు పంచాయతీకి, అప్పజెప్పి. భూమి శిస్తు, లాండ్ విషయాలు రెవిన్యూ వరకు పరిమితం చేస్తే పరిపాలన సక్రమంగా సాగడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆవిధమైన పద్ధతిలో తాలూకాలను సమితులను ఒకటిగా చేయడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంటుంది. ఈ యొక్క సవరణ చట్టం తీసుకువచ్చే సందర్భంలో అన్ని విషయాలు గమనంలోకి తీసుకోవాలి జిల్లాపరిషత్ చైర్మన్ ఎన్నికకూడ గతంలో వలె కాకుండా పంచాయతి రాజ్ చట్టంలో మార్పు చేయడానికి అధికారపక్షం నుంచి సవరణ తీసుకువస్తే బాగా ఉంటుంది. వీటన్నిటిని పరిశీలించి మనం తీసుకురాబోయే చట్టం విప్లవాత్మకంగా ఉండాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం II) :—అధ్యక్షా, పంచాయతీలు, సమితులు, జిల్లాపరిషత్‌ల బిల్లు లక్ష్మణదాస్‌గారు ప్రవేశపెట్టారు. వారు చాల బాగాఉన్నదని వారి ఉపన్యాసంలో చెప్పారు వారు బాగా ఉన్నదని అనుకుం టున్నారు. వారు చెప్పినదానిని జాగ్రత్తగా ఆలోచిస్తే—మా విశాఖ పట్టణం వచ్చినప్పుడు ఈ పంచాయతీ బిల్లు మీద మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలో ప్రజా స్వామ్యాన్ని కాపాడాలి. జిల్లా పరిషత్ చైర్మన్‌ల వరకు ప్రజలు ఎన్నుకోవాలి తప్ప ఇష్టం వచ్చినట్లు దొంగచాటుగా దాచే పరిస్థితి యిక మీదట కొనసాగనీయ మని చెప్పారు. అసెంబ్లీలో బిల్లుపెట్టిన తరువాత ప్రజలఎదుట ఏ మాటచెప్పారో అది మరచిపోయి వారు తిరిగి పాతపద్ధతిలో దొంగదారి పద్ధతిలో ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్యం అవుతుందా అంటే అదిమీకు ప్రజాస్వామ్యం అవుతుంది కాని. ప్రజలకుమాకు ప్రజాస్వామ్యం అనిపించదు గ్రామ పంచాయతి ప్రెసిడెంటును ప్రజలందరు ఎన్నుకోవాలని చెప్పారు. దానికి ప్రజలందరు హర్షించారు

పంచాయతీ బోర్డు ప్రెసిడెంటును ఎన్నుకునేటప్పుడు మెంబర్లకు 500 రూపాయలు, వెయ్యి రూపాయలు గ్రామాలలో ఉన్న పెద్ద పెద్ద భూస్వాములు పెత్తందారులు ఇచ్చి వారియాజమాన్యం లేకుండా ఉండడానికి, తమఇష్టంవచ్చిన అభ్యర్థిని ఎన్నుకోడానికి అవకాశం కల్పించారు. దానికి మీరు అభినందనీయులు. ప్రజలందరు ఎన్నుకోవాలని చెప్పిందిచాల మంచిగా చెప్పారు. అందుకు రెండవ సారి మీకు అభినందనలు తెలియచేస్తున్నాను. జిల్లా పరిషత్ చైర్మన్ భూస్వాముల విషయం వచ్చేటప్పటికి యింతకు ముందు వలె గాకుండా వత్తిడికి లొంగి ప్రజాస్వామ్యం అనే మాటకు తిలోదకాలు ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ల విషయంలో ప్రభుత్వం యొక్క మూక స్వరూపం కనబడింది. ఒక్కొక్కప్పుడు ప్రజలకు మంచి చేస్తున్నట్లు కనబడి, తమయొక్క దెబ్బతినకుండా ఉండడానికి ప్రధానంగా జిల్లాపరిషత్ల చైర్మన్లను ఎన్నుకోడానికి భూస్వామ్య వర్గాన్ని కాపాడడానికి ప్రాతిపదికగా ప్రజలకు యిచ్చిన వాగ్దానాలు మరచిపోయి చేశారని ప్రజలకు ఇవాళ కాకపోయినా రేపు అయినా సమాధానం చెప్పాలి. జిల్లా పరిషత్ చైర్మను ఎవరు ఎన్నుకోవాలి ? సమితి ప్రెసిడెంట్సు ఎన్నుకోవాలి. సమితి ప్రెసిడెంట్సు జిల్లాలో. ఆ జిల్లా వైశాల్యాన్ని బట్టి 15 మంది 25 మంది వుంటే వీరందరిని దాచేయడానికి, జూదం ఆడడం కొరకేనా. ఎందుకు యీ పద్ధతి ప్రవేశపెట్టారు ? అధికారాన్ని, డబ్బును వారు జిల్లాలలో చేసుకోడానికి చేసిన ప్రయత్నం గాని సామాన్యుడు జిల్లా పరిషత్ చైర్మన్ అవడానికి చేసిన కృషి ఏమి ? లక్ష్మన్దాస్ గారు భూస్వామి కాదు. సామాన్యమైన మనిషి అని చెపుతారు. ఎందుకు ఆ విధమైన ఆలోచనకు పోయి భూస్వామ్య వర్గానికి, డబ్బు వున్నవారికి యివ్వడానికి చేశారు ? ఇప్పటికైనా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి కంకణం కట్టుకొన్నామని అంటున్నప్పుడు, కాబినెట్ సమావేశం ద్వారా అయినా నిర్ణయం చేయాలని కోరుతున్నాను. లేనిచో చాలా అన్యాయం జరుగుతుంది. పంచాయితికి రిసోర్సెస్ గురించి చెప్పారు. దాళ్ళు రప్పలు ఉంటే వాటికి కొన్ని టాక్సెస్ వేయాలి అని అన్నారు. ఎన్ని చేసినా సమస్య ఎందుకు పరిష్కారం కాలేదు ? నాకంటె ముందు మాట్లాడిన మిత్రులు చాల విషయాలు చెప్పారు. పంచాయితీలు స్వయం సమృద్ధి కావాలి. ఇండిపెండెంట్ నేచర్తో వుండాలి. అవి ప్రభుత్వానికి సహాయపడే సాధనాలుగా వుండాలి అని అనుకొన్నప్పుడు ఏమి చేయాలి ? పంచాయితీ చట్టంలో ప్రధానంగా ఎన్నికలు, ఇండ్ల పన్నులు వగైరాలు చెప్పారు గాని గ్రామాల యొక్క సమస్యలను, గ్రామాలు ఎలా అభివృద్ధి చెందాలి అనేది రాష్ట్ర ప్రభుత్వానికి ప్లానులేదు. కేంద్ర ప్రభుత్వానికి ప్లాను లేదు. అభివృద్ధి అయిన గ్రామాలు అభివృద్ధి అయిన పట్టణాలే ఎప్పుడూ అభివృద్ధి అవుతున్నాయి. వెనుకబడిన గ్రామాలు వెనుకపాటుగానే వుంటున్నాయి. 20 పాయింట్ల ప్రోగ్రాం వచ్చినా మీ బిల్లులో ప్రధానంగా ఆలోచించకపోవడం చాలా విచారకరమైన విషయమని మనవి చేస్తున్నాను. 1-10 p. m. ఒక గ్రామంలో 1000 జనాభా ఉంటుంది. ఆ వెయ్యి జనాభాకు పన్ను వేసేటప్పుడు 1500 రూపాయలు వసూలు అవుతాయి. స్వీపర్ను పెట్టుకుంటే వెయ్యి రూపాయలు పోతాయి. అడ్మినిస్ట్రేషన్ ఎట్లా నడిపిస్తారు ? జిల్లా

పరిషత్ గ్రాంట్స్. సమితుల గ్రాంట్స్ రెవెన్యూ ద్వారా వచ్చేదానిలో కొంతడబ్బు ఎక్స్‌ట్రాగా యిస్తున్నామని చెప్పవచ్చు. నిజంగా స్వయం పోషకం కావాలి అనుకొన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సరిగా ఆలోచించి, జనాభాను బట్టి, గ్రామ అవసరాలను బట్టి రాష్ట్ర ప్లాన్ ఉండగలిగిన నాడే పంచాయితీలు అభివృద్ధి అవుతాయి తప్ప రాష్ట్ర బడ్జెట్ వేరు. గ్రామ పంచాయితిలు వేరు అని ఆలోచించినంతకాలం ఈ పరిస్థితి చక్కబడుతుందని నేను అనుకోను దానికి స్వయంగా ఆలోచించడం, కావలసిన వనరులు వచ్చేటట్లు చూడడం అవసరం అని. ప్రత్యేకమైన నిధులు కొంతకాలం ఈ గ్రామాలకు యిచ్చి వాటిని అభివృద్ధి చేయడానికి భౌతిక పరిస్థితులు కల్పించడం అవసరం అని మనవి చేస్తున్నాను. మంత్రిగారు విశాఖపట్నం వస్తూంటారు అక్కడ నుంచి శ్రీకాకుళం వెడుతూ వుంటారు. ఆయన ప్రయాణం చేస్తుండే తారు రోడ్డు మాదిరిగానే మిగతా రోడ్లు వున్నాయని వారు అనుకుంటున్నారేమో. ఆయన అప్పుడప్పుడు గ్రామాలు కూడా వెడుతూంటారు. ఆయన వెళ్ళేముందు సాఫు చేస్తూంటారు రోడ్లను. ఆయన కొంచెం దిగి ఈ రోడ్లు ఎప్పుడు సాఫు చేసారని కనుక్కుంటే మంచిది. గ్రామాల అభివృద్ధి అంటున్నాం, స్వయం పోషకత్వం అంటున్నాం, అవి ఏ రకంగా సాధ్యపడుతుందనేది శాసన సభకు ఒక నిర్ణయాన్ని ఇవ్వలేకపోయారు. గ్రామాలలో రైతులు పంటలు పండిస్తున్నారు. ఆ పంటను పట్టణాలకూ వ్యాపార కేంద్రాలకు తీసుకువెళ్ళాలి. పంటను గ్రామంలోనే అమ్మితె అక్కడ కొనుక్కునే వర్తకుడు రూపాయికి నాలుగు అణాలు తక్కువకు కొనుక్కుంటాడు. రవాణా సౌకర్యాలు ఉన్న నాడు తమ పంటను పట్టణానికి తీసుకువెళ్ళి అమ్ముకోడానికి అవకాశం వుంటుంది, రహదారి సౌకర్యాలు యెంతవరకు ఏర్పడవో అంతవరకు గ్రామాలు అభివృద్ధి అవుతాయని ఆశించడం పొరపాటు పట్టణాలకు పల్లెల నుండి కర్ర రావాలి. కాయగూరలు రావాలి, ధాన్యం రావాలి, ఇతర రకాలైన ముడి సరుకు రావాలి. విశాఖపట్టణం రావాలంటే, రహదారి సౌకర్యాలు లేనందున వడ్డీ వ్యాపారస్థుడు, పెద్ద వర్తకుడు గ్రామాలలోనికి చొరబడి తక్కువ రేట్లకు అన్నీ కొని ఎక్కువ రేట్లకు పట్టణంలో అమ్ముతున్నాడు సరైన రహదారి సౌకర్యాలు లేనందున ఈ రకంగా వుంటున్నది. రహదారి సౌకర్యాలు ఏర్పడాలంటే ఒక్కరోజులో కావు. కనీసం రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఇన్ని వందల మైళ్ళు రహదారి సౌకర్యం కల్పిస్తామని కార్యక్రమం వేసుకుని, ఆ రకంగా మొత్తం ఏ పది సంవత్సరాలలోనో మొత్తం రహదారి సౌకర్యాల కల్పనకు కార్యక్రమం వేసుకోవాలి. లక్ష్మణదాసు గారి వద్దకు వెళ్లి యీ రోడ్డు వేయండి అంటే కాదనరు కాని-ఆయనకు కోపం రావచ్చు-సన్యాసి రావు కమ్యూనిస్టు కనుక చేయకూడదని ఆపివేస్తున్నారు అది అవునో కాదో వారినే అడగవచ్చు. చేయి చూపుతున్నారు-ఒప్పుకున్నారు అనుకోవాలి. మాకు స్టీలు ప్లాంటు ఏరియా వుంది అది వస్తుందని చెబుతున్నారు. వస్తుందనే నేనూ నమ్ముతున్నాను. అక్కడ రహదారులు మూడు సంవత్సరాలుగా బాగు చేయకపోవడంవల్ల బస్సులే తిరగడం లేదు. వారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసాను. వారు అబద్ధం ఆడరు అనుకుంటాను. కాని ప్రతీది చేస్తాను, చేస్తాను అనడం వల్ల

ఏదీ చేయకపోవడం వల్ల వారు ఏది చెప్పినా అబద్ధమే అనుకోవలసి వస్తున్నది. ప్రొద్దున అడిగితే, తప్పకుండా ఎస్టిమేట్లు తయారు చేయాలి అన్నారు. స్వయంగా వారికి ఇవ్వడం జరిగింది. సిఇ ని పంపాలి, మరల ఎస్టిమేట్లు వ్రాయాలి అన్నారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—సన్యాసిరావు గారు ఇక్కడ అంత పెద్ద అబద్ధం ఆడడం మంచిది కాదు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—వాస్తవంగా లేదంటే అనవచ్చు కాని అబద్ధం అన డానికి లేదు. అది అన్‌పార్లమెంటరీ.

శ్రీ పి. సన్యాసిరావు:—వారు అబద్ధం ఆడరు. ఎప్పుడూ చేస్తామనే చెబుతారు. కాని చెప్పింది చేయరు. ఆ పద్ధతి వారు మార్చుకోవాలి. దేశం ప్రమాదకరమైన పరిస్థితినుంచి ముందుకుపోవాలన్నప్పుడు దేశంలోని పరిస్థితి మంత్రిగారు ఆలోచించి ఎక్కడ రహదార్లు లేవు. ఎక్కడ ఉన్నాయి, ఉన్న వాటిని ఏరకంగా మరమ్మతు చేయాలి, క్రొత్త వాటిని ఏ రకంగా నిర్మించాలి అనేది రాష్ట్రం మొత్తం మీద ఆలోచించడం మంచిది. పంచాయతీ రాజ్ మంత్రిగారు విదేశాలకు వెళ్ళి వస్తే మంచిది. అందరూ వెళుతున్నారు ఆయన ఎందుకు వెళ్లలేక పోతున్నారో తెలియదు. ముఖ్యంగా సోవియటు రష్యా కాని తూర్పు జర్మనీ కాని ఇతర తూర్పు యూరపియను రాజ్యాలు కాని వెడితే మంచిది. మేము తూర్పు జర్మనీకి వెళ్ళినప్పుడు చూసాం. అక్కడ గ్రామాలు ఉన్నాయి. మన ఆలోచనకు మించిన మనుష్యులు ఉన్నారు. నన్ను వ్యవసాయ భూములుండే ఒక గ్రామానికి తీసుకువెళ్లారు. అక్కడ రమారమి 64 ఇండ్లు ఉన్నాయి మొత్తం గ్రామం అంతా సిమెంటు, తారు రోడ్లు, ప్రతి ఇంటికి నీటి సప్లయి, అండర్ గ్రౌండ్ డ్రైనేజి. ఇక్కడ మన మంత్రిగారు బోర్లు వేయి స్తున్నారు. అక్కడ ఆ పరిస్థితి లేదు. అది చలి దేశం. చన్నీళ్లు తగిలితే చెయ్యి కొయ్యబారుతుంది. వేడి. చల్లన-రెండు రకాల నీరు సప్లయి చేస్తున్నారు. కారణం ఏమిటి? అక్కడ భూస్వాములు లేరు. భూస్వాముల వత్తిడికి లొంగే ప్రభుత్వం లేదు. మనది భూస్వాముల వత్తిడికి లొంగే ప్రభుత్వం కనుకనే జిల్లా పరిషత్తు చైర్మెనును సమితి అధ్యక్షులు చేరి ఎన్నుకునే పరిస్థితి ఉంది. ఇక పన్నుల విధానం తీసుకుంటే ఎన్నో ఎన్నో పన్నులున్నాయి. క్రొత్తగా పన్ను వేయాలంటే పీచ్చే గాలిపై వేయాలి తప్ప ఇక మిగిలినవి లేవు. అక్కడ పన్నులు మన పద్ధతిన కాదు. ఆదాయాన్ని బట్టి ఇన్‌కం టాక్స్ తప్ప ఇంటికి ఒక పన్ను, వంటికి ఒక పన్ను, ముక్కుకు ఒక పన్ను ఇట్లా లేదు. ఆ దేశంలో ఉండే పరిస్థితులు మనకు రావాలంటే మన ఆలోచనా విధానం మారాలి. దేశానికి ముప్పు తెచ్చేవారికి లోను కాకుండా అందుకు కావలసిన భౌతిక పరిస్థితులు కల్పించాలి. పంచాయతీకి సర్పంచ్‌ను ఎన్నుకుంటు న్నారు. ఆయనే పన్నుల వసూళ్ల క్లర్క్.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— అది తీసివేసాం.

శ్రీ పి. సన్యాసిరావు:— మంచి పని చేశారు. కాని ఎవరికి ఇచ్చారు— మునసబులకు, వారు చచ్చినా చేయరు. సర్‌ఛార్జి ఎవరిమీద? రామశర్మగారు

ఒక విషయం దృష్టికి తెచ్చారు. పంచాయతీ రాజ్, రెవెన్యూ డిపార్టుమెంటుల మధ్య సమన్వయం ఏర్పడితేనే కాని ఏమి జరగదు. పంచాయతీ రాజ్ వేరు, రివెన్యూ డిపార్టుంటు వేరు కావడం వల్ల చాలా సందర్భాలలో తబ్బిబ్బు పడవలసి వస్తున్నది. ఈ రెండు సమన్వయపడి పని చేసేట్లు చేయాలి. సమితులను పరిషత్తులను రద్దు చేశారు. పరిషత్తుకు స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టరును పంచాయతీ సమితికి స్పెషల్ ఆఫీసరుగా ఆర్ డి.వో.ను చేశారు. ఒక్కొక్క ఆర్ డివో ఐదారు సమితులు చూడవలసి వస్తున్నది. ఎన్ని పంచాయతీల
1-20 p.m. సమస్యలను పరిష్కరించగలరో ఆలోచించండి. ఇది అయిపోగానే ఎన్నికలు జరువుతాము అంటున్నారు. ఎప్పుడు జరుగుతాయో వారికి స్పష్టంగా తెలియదు. అప్పటివరకు కనీసం ప్రజా ప్రతినిధులను వేసి ఎన్నికలు అయిపోయే వరకు సక్రమంగా పని జరిగేటట్లు చూడాలి సరి అయిన పద్ధతులు ఆలోచించక పోవడం మూలంగా అసలు సమస్యలయొక్క అవగాహనే లేకుండా పోయింది. అసలు జిల్లా పరిషత్తు పరిపాలనా విధానం వుందా లేదా అని ప్రజలు అనుకుంటున్నారు. సమితి ఆఫీసులో అధికారులుగానే కుర్చీలలో అంటిపెట్టుకుంటున్నారు తప్ప అసలు గ్రామాలలో ఉన్న పరిస్థితులను తెలుసుకొని పరిష్కరించడానికి పూనుకోవడం లేదు అసలు మంత్రిగారు యిప్పటికైనా ఈ విధంగానే స్పెషల్ ఆఫీసర్స్ కలెక్టర్స్‌గా వుంచి పరిపాలన కొనసాగించాలని అనుకుంటున్నారా ? ఇది ప్రజాస్వామ్యమని మీరు అనుకుంటున్నారా ? తక్షణమే మీరు చేయవలసిన కర్తవ్యం ఏమిటి అంటే సమితులలోనూ జిల్లా పరిషత్తులలోనూ ప్రజా ప్రతినిధులను వేసి కనీసం కొన్ని సదుపాయాలు ప్రజలకు కలిగించేట్లు చూడడం. ఈ పరిపాలన విధానంలో కొంతమంది అధికారుల మీద ఆధారపడే పరిస్థితి కలిగించడంవల్ల ప్రజలలో యిప్పుడు వున్న విశ్వాసం కూడా పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అంతే కాకుండా గ్రామాలలో విద్యా విధానం గురించి జాగ్రత్తగా ఆలోచించాలి. మంత్రిగారు వచ్చినతరువాత చాల చక్కటి పని చేశారు. వారికున్న అనుభవం నా అనుభవానికన్నా చాల ఎక్కువ అనుకుంటాను మొత్తం మాస్టర్లను అందరనూ కూడా ట్రాన్స్‌ఫర్ చేశారు. వారి దృష్టిలో అది చాల మంచి పని. అది కొంతవరకు మంచిదే. కాని ప్రభుత్వం యిచ్చిన జి.ఓ లనే ప్రభుత్వ అధికారులు సరిగా అమలు జరపడంలేదు. రెండు సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారిని ట్రాన్స్‌ఫర్ చేయకూడదని ప్రత్యేకంగా వుంది మీరు విశాఖపట్టణంలో చూడండి. రెండు సంవత్సరాలకు 6 నెలలకు సర్వీస్ అయిపోయే వారిని గూడా ట్రాన్స్‌ఫర్ చేసేశారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :-- జి.ఓ. కి వ్యతిరేకంగా ఏమైనా చేసినట్లయితే వారిమీద వెంటనే చర్యలు తీసుకుంటున్నాము. ఏమైనా వుంటే గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకురావాలి.

శ్రీ పి.సన్యాసిరావు :—పూర్వం సీతమ్మవారికి రాముల వారికి ఎడబాటు కల్గింది. ఇప్పుడు మంత్రిగారు భార్య భర్తలకు ఎడబాటు కల్గిస్తున్నారు భార్య ఒక చోట భర్త యింకొక 15 మైళ్ళ దూరములో. ఇది అన్యాయం.

పది కేసులు చెబుతాను. ఆమె ఇంటికి రాగానే పిల్లలు నాన్న ఎక్కడఅని అడుగుతున్నారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—భార్య భర్తలను విడదీయకూడదని ఆర్డర్స్ ఉన్నాయి. గౌరవ సభ్యులు ఎక్కడైనా అటువంటివి జరిగితే మా దృష్టికి తీసుకురావచ్చు.

శ్రీ పి.సన్యాసిరావు:—ఇస్లాము పేటలో ఒక ఆమె ఉన్నది. భర్త మిలటరీలో ఉన్నాడు. ఆమె అన్నదమ్ములు 8 మైళ్ళ దూరములో ఉన్నారు అధికారులకు జి. ఓ. చూపించి అడిగితే భర్త వేరే డిపార్టుమెంటులో ఉన్నాడు ఆ డిపార్టుమెంటు నుంచి వస్తే చూస్తాము అన్నారు ఈ రకమైన ట్రాన్స్‌ఫర్స్ ఎవరూ కోరరు. అధికారులు వారి యిష్టము వచ్చినట్లు చేస్తున్నారని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. అందుచేత దయచేసి ఈ విధమైన ట్రాన్స్‌ఫర్‌లను తమరు మార్పించేటట్లు చూడాలి. ఒక ఉపాధ్యాయునికి 6 గురు పిల్లలు వారిని చదివించుకోవడం పోషించుకోవడానికే అతను ఎంతో బాధ పడుతుంటే అతనికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ వచ్చింది. 15 మైళ్లు దూరం వేశారు. అతనికి అక్కడ 3 వేలు దాకా అప్పులు ఉన్నాయి. అప్పుతీర్చితేనే గాని ఊరు వదలడానికి లేదు. మీ డ్యూటీ చేయాలి. అప్పుల వాడితో బాధ పడాలి. చివరికి అతను భార్య బిడ్డలను అక్కడే వదిలి వెళ్ళాడు. తప్పుడు రాజకీయాలలోపడి, మాస్టర్లు సరిగా చెప్పేప్పుడు, వారు రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఉండేప్పుడు వారితో ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయాలి. ఇప్పుడు మొత్తం ట్రాన్స్‌ఫర్‌లో ఉంది. ఎక్కడా ఉపాధ్యాయులు లేరు. పిల్లలు వస్తున్నారు. స్కూళ్లు మొదలు అయినవి. విద్యావిధానంలో మార్పుమ కొంచం ఆలోచనతో చేయడం మంచిది. 60 మంది పిల్లలకు ఒకే ఉపాధ్యాయుడు. పిల్లలు గోల చేయకుండా ఉంటే విద్య చెప్పగలడు. అంతమంది పిల్లలకు ఒకే ఉపాధ్యాయుడు ఎట్లా చెబుతాడు. 35, 40 మంది పిల్లలకు ఒక టీచరు ఉన్నట్లయితే బాగుంటుంది. 60 మంది పిల్లలను అతడు ఏ రకంగా కంట్రోలు చేయగలడు? అందుచేత దేశ అభివృద్ధికోసం రేపు వచ్చే యువతరం ఈ దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి తగిన విద్య నేర్చుకోవాలి అంటే పిల్లల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను నియమించాలి. మీరు ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను మన్నించి వాటిని సక్రమంగా అమలు చేయాలని కోరుతూ నేను శలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—The House now stands adjourned to meet again at 8-30 a.m. tomorrow.

(The House then adjourned to meet again at 8-30 a.m. on Tuesday the 20th July, 1976.)